# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము , మార్చి 31, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --7

శక సంవత్సరము - 1925, చైత్రం -10

**MONDAY, THE 31st MARCH, 2003**
**11 L.A. X S. VOL-- V No. - 7**
**10 - Chaitra , 1925 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| | | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| | | |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | | |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## సోమవారము, మార్చి 31, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. ప్రకటనలు
    1. 31.3.2003 వరకు లిస్టులో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభా సమక్షంలో ఉంచుట గురించి

మరియు

2. ఎజెండాలో చేర్చబడని రూల్ 74 మరియు 304 అంశములపై సవమాధానములు నేరుగా గౌరవ సభ్యులకు పంపించడం గురించి
3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు
4. సభా సమక్షంలో పెట్టిన పత్రం
5. కమిటీల నివేదికల సమర్పణ
    1. అనుసూచిత వర్ణాల సంక్షేమ కమిటీ నివేదిక
    2. మహిళా, శిశు సంక్షేమ కమిటీ నివేదిక
6. ఫైనాన్షియల్ కమిటీలకు ఎన్నికైన సభ్యుల గురించి
    1. ప్రభుత్వ లెక్కల కమిటీకి (2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి
    2. అంచనాల కమిటీకి (2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి
    3. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీకి (2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి

5. ప్రభుత్వ బిల్లు

2000, క్రిమినల్ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ)బిల్లు
(బిల్ నెం.8/2000) ( ఆమోదించబడినది)

6. సభా కార్యక్రమము
7. స్పెషల్ మెన్షన్స్
8. గౌరవ సభాపతి ప్రకటనలు
    1. ఏడవ సమావేశపు గణాంక వివరముల గురించి
    2. 31.3.2003 నాటికి శాసనసభలో పార్టీల సంఖ్యా వివరాల గురించి

--------------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
## గిరిజన ప్రాంతాలలో కాఫీ తోటల అభివృద్ధి

ప్రశ్న నెం.85(7278)

శ్రీమతి శోభా హైమవతిదేవి(శృంగవరపుకోట), సర్వశ్రీ జె.బాబాజీరావు(గోపాలపురం), కంభంపాటి హరిబాబు(విశాఖపట్నం), అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)కె.సత్యనారాయణ (సంగారెడ్డి)- గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో వున్న కాఫీతోటల అభివృద్ధికి ప్రభుత్వం రూ.50.00 కోట్ల నిధులను మంజూరు చేసిన మాట నిజమేనా?
ఆ) అయితే, జిల్లాల వారిగా ప్రయోజనం పొందే గిరిజన రైతుల సంఖ్య ఎంత?
ఇ) 2002-03 సంవత్సరంలో కాఫీ తోటల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళిక ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. మణికుమారి ):**

అ) కేంద్ర ప్రభుత్వం విశాఖ పట్టణం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో వున్న 60,000 ఎకరాలకు పైబడిన ప్రాంతాల్లో కాఫీ మొక్కల ఏకీకరణ విస్తరణ ప్రాజెక్టును ఆరు సంవత్సరాలుగా అంత కంటే ఎక్కువ కాలానికి రూ. 7200 లక్షల అంచనా వ్యయంతో ఆమోదించింది.

ఆ) విశాఖ పట్టణం జిల్లా గిరిజన ప్రాంతాలలో సుమారు 60,000 లబ్దిదారులు ఉన్నారు.

ఇ) 2002-2003 సంత్సరంలో 6336 ఎకరాలలో కాఫీ మొక్కలు నాటడాన్ని, 17,908 ఎకరాలలో సిల్వర్ ఓక్ షేడే మొక్కలు నాటడాన్ని చేపట్టడమయింది. దీని అంచనావ్యయం రూ. 432.00 లక్షలు.

శ్రీమతి హైమవతి దేవి, శోభ :- అధ్యక్షా, 60వేల మంది గిరిజన కుటుంబాలకు లబ్ది చేకూరే విధంగా చక్కని కార్యక్రమాలు చేపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆ ప్రాంతంలో దిగుబడి తక్కువగా వస్తున్న మాట వాస్తవమేనా? ఎకరానికి దిగుబడి ఎంత వస్తోంది. దిగుబడి పెంచడానికి మీరు ట్రెయినింగ్ ఇస్తున్నారా? ఈ కార్యక్రమాన్ని విశాఖపట్టణంలోనే కాకుండా, ఈస్ట్ గోదావరిలో కూడా పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందా? గత రెండు సంవత్సరాలతో పోలిస్తే కాఫీ రేట్లు బాగా తగ్గాయి. రూ.25, 30ల కంటే ఎక్కువ రేటు రావడం లేదు. ఈ రేటు పెంచడానికి ఆలోచిస్తున్నారా? ప్రాసెసింగ్ చేసే ఆలోచన ప్రభుత్వంకి ఉందా? జి.సి.సి. కాఫీని కొనడం లేదు. రేట్ల విషయంలో గిరిజనులు చాలా సఫర్ అవుతున్నారని తెలియజేస్తున్నాను. నాణ్యమైన కాఫీ దిగుబడి చేయడానికి ట్రెయినింగ్ ఇవ్వడంతోబాటు కాఫీ మార్కెటింగ్ సౌకర్యాలు చేయడానికి ఆలోచిస్తున్నారా?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- అధ్యక్షా, గిరిజన ప్రాంతంలో ఉన్న విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలో 60వేల కుటుంబాలు లబ్ది పొందే విధంగా కాఫీ పంటని పండించడానికి అవకాశం కల్పించారు. ఈ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 144 కోట్లతో కాఫీ ప్రాజెక్టు ఈ గిరిజన ప్రాంతాలలో ప్రారభిస్తారా? ఈకాఫీ ప్రాజెక్టుని ఐ.టి.డి.ఏ. పరిధి నుండి మినహాయించి స్వతంత్రంగా గిరిజనులకు ఇచ్చి, వారికి శిక్షణను ఇచ్చే కార్యక్రమం ద్వారా, గిరిజనులు లబ్ది పొందే విధంగా ట్రైబల్ శాఖ ద్వారా నిర్వహిస్తారా? అంటే స్వయం ప్రతిపత్తితో పనిచేసే విధంగా చర్యలు తీసుకొంటారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) :- అధ్యక్షా, విశాఖ పట్టణం కాఫీ తోటల పెంపకం గిరిజనులకు ఉపయోగపడుతుంది. అందులో మినిమిం వేజస్‌కి పనిచేస్తున్నా గిరిజనులకు అవి సరిగా అందడం లేదని కార్మికులు చెపుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా సరిహద్దులో ఉన్న రంపచోడవరం, మారేడుమిల్లిలలో కాఫీ తోటలు ఎక్కువగా ఉన్నాయి. లోతైన, తేము ఉన్న ప్రదేశాలైన మా కొండ ప్రాంతంలో కూడా వీటిని పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా? దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా? లేదా? చెప్పాలి.

శ్రీమతి ఎం. మణికుమారి:- అధ్యక్షా, రూ.72 కోట్లవ్యయంతో దీనిని మొదలు పెట్టాము. పాడేరు ప్రాంతాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు పర్యటించడానికి వచ్చినప్పుడు, అక్కడి వాతావరణం కాఫీ తోటలకు అనుకూలంగా ఉందని, కేంద్ర ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేసి 60వేల ఎకరాలకు, 60వేల మంది గిరిజనులకు లబ్ది చేకూరేట్లు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. దీనిని పాడేరు ప్రాంతంలోనే కాకుండా రంపచోడవరం మిగిలిన ప్రాంతాలలో కూడా చేయాలనే ఆలోచన ఉంది. ప్రస్తుతానికి పాడేరు లో మాత్రమే చేయడం జరుగుతోంది. లబ్దిదారులు కూడా కొంత వరకు శ్రమదానం చేయాల్సి ఉంది. ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. లోన్ మనం ఇస్తున్నాము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో చేస్తే 60 లక్షల ఎకరాలు సాగు చేయడం జరిగింది. రేటు విషయంలో సేరీ కాఫీకీ రూ.30లు, ఫాస్మెంట్ కాఫీ రూ.50లు రేటు ఉంది. గతంలో కాఫీ బోర్డు వారు కొనేవారు.

ఇప్పుడు తీసుకోవడం లేదు. లబ్దిదారులు నేడు ప్రయివేటు వారికి అమ్మడం జరుగుతోంది. ఈ ఫాస్మెంట్ కాఫీకి పూర్తి స్థాయిలో చేయడానికి ట్రెయినింగ్ నిమిత్తం బెంగుళూరుకి పంపించడం జరిగింది. వారికి ట్రెయినింగ్ ఇవ్వడం కూడా జరిగింది. దీనివల్ల గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సవ్యంగా జరగడానికి ఏర్పాటు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## భాగస్వామ్య సదస్సు ఫలితాలు

ప్రశ్న నెం.62(7320)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్), సున్నం రాజయ్య, శ్రీమతి జి. ఉమ (తెనాలి)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రంలో ఇంతవరకు జరిగిన భాగస్వామ్య సమావేశం ఫలితాల వివరాలు ఏమిటి?
ఆ) ఎం.ఓ.యు. ల ప్రకారం పెట్టుబడి పెట్టడానికి అశక్తతగా గుర్తించిన ఏ వేని అవరోధాల వివరాలు ఏమిటి?
ఇ) ఈ అవరోధాలను అధిగమించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.విద్యాధరరావు):**

అ) ఆంధ్ర ప్రదేశ్‌లో మొదటి భాగస్వామ్య సమావేశం, 2001 లోనూ, రెండవ సమావేశం 2003లోనూ జరిగాయి. 2001 భాగస్వామ్య సమావేశంలో మొత్తం రూ.38.704 కోట్లు పెట్టుబడి ప్రతిపాదనతోపాటు 65 ప్రాజెక్టులను ఖాయపరుస్తూ, జారీ అయిన ఇంటెంటు లేఖలతోబాటు 23 ప్రాజెక్టులకు అవగాహనా పత్రాలపై సంతకాలు చేయడం జరిగింది.

2003, జనవరిలో జరిగిన భాగస్వామ్య సమావేశంలో రూ.17,204కోట్ల విలువగల 41 అవగాహన పత్రాలు/ఇంటెంట్ లేఖలపై సంతకాలు చేయడం జరిగింది.
ఆ) మరియు ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య :–అధ్యక్షా, 65 ప్రాజెక్టులు ఖాయపరుస్తున్నట్లు, ఒప్పదాలు కుదిరాయని అన్నారు. 2001–2002వ సం వత్సరానికి సంబంధించి ఎకనామిక్ సర్వే సంబంధించిన స్టాటిస్టిక్స్‌ని పరిశీలిస్తే, 513 వస్తున్నట్లుగా ఖాయపరిచి, మొత్తం 149 మించి రాలేదని అన్నారు. ఇది ఎకనామిక్ సర్వేకి సంబంధించిన స్టాటిస్టిక్స్ వాస్తవమా? అవాస్తవమా? లేకు మీరు చెప్పింది వాస్తవమా? లేక అవాస్తవమా? తెలియజేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వీరు చెప్పినట్లు 25 కోట్ల నుండి వంద కోట్లపై బడిన కంపెనీలు మొత్తం 156 వస్తాయన్నా దాంట్లో 81 అసలు రాకుండానే పోయాయి. ఇప్పుడున్న మన అవగాహన పత్రాల్లో మలేషియాకి సంబంధించి ప్రోటాన్ కార్లు అసెంబ్లింగ్ కంపెనీ, జపాన్‌కి సంబంధించి టయోట అసెంబ్లింగ్ కంపెనీ, ఇవి మౌలిక సదుపాయాలు తక్కువగా ఉన్నాయి. రాజకీయంగా, అధికారుల అవినీతి వల్ల ఇవి పొరుగు రాష్ట్రాలకు తరలించబడిన మాట వాస్తవమా? కాదా? మౌలిక సౌకర్యాలు అనేక విషయాల్లో పెంచాలని అంటున్నారు. సి.ఎమ్.ఐ.ఇ. మౌలిక సదుపాయాల గురించి తెలియజేసింది. మహారాష్ట్రలో 107, కర్నాటకలో 969, గుజరాత్‌లో 122.4 తమిళనాడులో 144, ఆంధ్ర ప్రదేశ్‌లో 96 ఈ రకమైన రేషియోలో మౌలిక సౌకర్యాలు అనేక విషయాలు ఉండడం వల్ల ఇవి పోయాయి. మీ కృషి వల్ల పెరిగింది ఏమిలేదని తగ్గిందని చెప్పింది. ఇది వాస్తవమా? కాదా?
ఉ. 8.40

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిజ్ఞ పూనిందని అన్నారు. 2001వ సంవత్సరంలో 65 ప్రాజెక్టులకు మెమోరండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ అయిందని అన్నారు. తరువాత 2003లో 41 పరిశ్రమలకు ఎమ్.ఓ.యు చేసుకొన్నామని అన్నారు. లెటరాఫ్ ఇంటెంట్ ఇస్తున్నామని అన్నారు. అందులో ఎస్టాబ్లిష్ అయినవి ఎన్ని? సంతకాలు చాలా పెడుతున్నారు. ఎస్టాబ్లిష్ అయినవి ఎన్ని మీరు ఈ లక్ష కోట్ల రూపాయలతో పరిశ్రమలను నెలకొల్పడానికి ఏఏ చర్యలు తీసుకొంటున్నారు. వీరు వీటన్నిటిలో వైఫల్యం చెందారు. దానికి కారణమేమిటి? ఈ రాష్ట్రంలో 40వేల పైబడి చిన్న తరహా పరిశ్రమలు మూత పడ్డ మాట వాస్తవమా కాదా. పెద్ద పరిశ్రమలు కూడా ఎన్ని మూతపడ్డాయి. వీటి రివైవల్ గురించి ఏమి ఆలోచిస్తున్నారు. మంత్రి గారు పరిశ్రమ అభివృద్ధి మంత్రి అనే కంటే పరిశ్రమల మూత పడేసే మంత్రి అంటే సబబుగా ఉంటుంది. ఆ విధంగా రీ నేమ్ చేస్తే బాగుంటుందని అనుకొంటాను. లక్షలాది మంది నిరుద్యోగులు బజారునపడేశారు. మంత్రి గారంటే నాకు గౌరవం ఉంది. ఈ అప్రతిష్ట ని ఆయన తెచ్చుకొంటున్నారు. ఈ మూత పడిన వాటిని రివైవ్ చేయడానికి లక్షల కోట్ల రూపాయాలు తీసుకురావడం లేదు. ఈ వైఫల్యాయాలకు కారణం ఏమిటి?

డా. జి. ఉమ :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఈ పార్ట్‌నర్‌షిప్ సమిట్‌లో సంతకాలు చేసిన ఎమ్.ఓ.యు.ల విషయమై వారు చెప్పిన విషయాలు కాకుండా, ఎమ్.ఓ.యు సైన్ చేసిన పరిశ్రమలు కాకుండా, గత మూడు సంవత్సరాలుగా ఎన్ని పరిశ్రమలు వచ్చాయి. ఈ పైప్‌లైన్ కాన్సెప్ట్ ద్వారా ముందుకు వచ్చినకొత్త పరిశ్రమలు ఏమిటి? Investment project మన రాష్ట్రం ఏ స్థానంలో ఉంది. Major portion of investment proposals ఏ సెక్టారుకి సంబంధించి వచ్చాయి. వంద ఎక్స్‌పోర్టు ఓరియంటెడ్ పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో మన రాష్ట్రం ఎటువంటి ప్రగతి సాధించిందో మంత్రిగారు తెలపాలి.

శ్రీ కె.విద్యాధరరావు :- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక మనం వెనకబడ్డామన్నారు. లక్షలకోట్ల రూపాయల పరిశ్రమలను సాధిస్తున్నామా ? లేక సాధించలేకపోయామా అన్నారు. కారణాలేమిటని అన్నారు. ఇవి ఈ ప్రశ్నకు సంధించినవి కావు. ఎందుకంటే, అది టార్గెట్ 2000ది. Infrastructure is again డా. ఉమ గారు పార్ట్‌నర్‌షిప్ కాకుండా ఇతర ఇండస్ట్రీస్ ఎన్ని వచ్చాయో చెప్పమన్నారు. దీనికి సమాధానం చెప్పాలంటే గంటకు పైగా సమయం పడుతుంది.

మేడమ్ స్పీకర్ :- క్లుప్తంగా చెప్పండి. పర్టెనింట్ క్వశ్చన్ అడిగితే ఆ ప్రాబ్లం ఉండదు.

Sri N.Raghuveera Reddy : Who is responsible? I am not responsible.

శ్రీ కె.విద్యాధరరావు :- రఘువీరారెడ్డి గారు కుండ బద్దల కొట్టినట్లు మాట్లాడతారని ఆయన గురించి ఒక పత్రికలో వార్త వచ్చింది. ఆ ఉత్సాహంతోనే నేడు ప్రశ్న అడిగినట్లు ఉందే తప్ప మరొకటి కాదు. అధ్యక్షా, HAVING AMBITIOUS అది వారికి లేదు కాబట్టి, ఈనాడు ఈ రాష్ట్రం పరిశ్రమల్లో వెనుకబడి ఉంది. మౌలిక సదుపాయాలు లేక వెనుకబడిన విషయం వాస్తవం? మీరు మౌలిక సౌకర్యాలు కలుగజేస్తారా అని నర్సింహయ్య గారు అడిగారు. 1995వ సంవత్సరానికి పూర్వం WE DO NOT HAVE లేదు, హ్యూమన్ రీసోర్సెస్ లేదు. నార్మల్ యూనిట్స్ లేవు. మేజర్ ఇండస్ట్రీస్ రాలేదు. ఆన్‌సిలరీ ఇండస్ట్రీస్ రాలేదు. ఈ ........ POLICY తో ఈ రాష్ట్రం వెనుకబడిన మాట వాస్తవం. ఈనాడు ఈ పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కాన్‌సన్‌ట్రేషన్ చేయడం జరిగింది. దీనివల్లే ఇంటర్నేషనల్ కన్‌క్టివిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో WHOLE WORLD GLOBAL VILLAGE. ఆ రకంగా, ఆంధ్ర ప్రదేశ్ తిరిగి RE **చేయడానికి లెక్క పెడుతున్నాము.** BECAUSE OF కాకుండా పోర్టులు, ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు, ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ విషయం చూస్తే TOURISM ASPECTలో HUMAN RESOURCES అభివృద్ధి విషయంలో కానీయండి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి ఒక పాజిటీవ్ ఇండస్ట్రియల్ పాలసీ ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రవేశపెట్టాము. ఈనాడు పారిశ్రామిక విధానం, ఇవన్నీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే,

ఆంధ్ర రాష్ట్రం అన్ని రకాలా ముందంజలో ఉంది. బయట ప్రపంచానికి చెప్పడానికి అనేక సెమినార్స్ కండక్ట్ చేయడం జరిగింది. ఈనాడు కేంద్ర ప్రభుత్వం కూడా పరిశ్రమలను ఆకట్టుకోడానికి , చైనా ఆకట్టుకొన్నట్లు భారత దేశం ఆకట్టుకోలేకపోతోందని, ఏ విధంగా పరిశ్రమలను ఆకట్టుకోవచ్చా అని కేల్కర్, ఎన్.కె.సింగ్, గోవిందరాజన్ కమిటీలను వేసిందన్న విషయం రఘువీరారెడ్డికి తెలుసు. ఎకనామిక్ సర్వే ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కాకుండా, ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా స్పష్టంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్.కె.సింగ్ రిపోర్టులో చెప్పడం జరిగింది. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకోడానికి, ఒక అయిడియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కి యాక్ట్ ప్రవేశపెట్టారు. ఏ విధంగా ఎస్కోర్టు ఆఫీసర్స్‌ని ప్రవేశ పెట్టారు. ఈనాడు SIMPLIFICATION OF PROCEDURE కానీ, ఈ రకమైన ఆంధ్ర ప్రదేశ్ మెడల్‌గా తీసుకోమని ఎన్.కె.సింగ్ రిపోర్టు చెపుతున్నాయని తెలియజేస్తున్నాను.

ఈనాడు ఈ ఎమ్.ఓ.యు. 38వేల కోట్లకి ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, ఎన్ని యింప్లిమెంట్ అయ్యాయి OUT OF 88 MOUs OR LETTER OF INTENTS ఈనాడు 17 ప్రాజెక్టులు రూ.3155 కోట్లతో పూర్తి అయ్యాయి. 20 ప్రాజెక్టులు రూ. 5043 కోట్లతో ADVANCED STAGEలో ఉన్నాయి. 27 ప్రాజెక్టులు 7405 కోట్ల రూపాయలతోUNDERA IMPLEMENTATION , INITIAL STAGE లో ఉన్నాయి. THE MAIN ఏదేమైనా ఇక్కడ స్థాపిస్తాము. ఎమ్.ఓ.యు. సైన్ చేశారు. ఇప్పటి వరకు రెన్యూ చేయడం జరిగింది. జూలై వరకు ఎక్స్‌టెండ చేశారు. WE ARE VERY MUCH INTERESTED అని చెప్పారు. RELIANCE వచ్చిన సందర్భంలో అనుమానం అని పత్రికల ద్వారా EXHIBIT చేస్తే iMMEDIDATE గా ఢిల్లీ నుండి వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. NO WE ARE VERY MUCH గెయిల్‌తో తీసుకొని డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ల్లో ఉపయోగించడం జిగింది. wE ARE VERY MUCH అని చెప్పారు.

ఎం.ఓ.యు. కి వచ్చినవి కాక వేరే ఇండిస్ట్రీస్ వచ్చాయా అని డా.ఉమగారు అడిగారు. ఇప్పటివరకు large & Medium Industries 223 units worth 3818 large and medium Industries not covered by IEM క్రింద కవర్‌కాని 34 యూనిట్స్ 293.41 లక్షలతో ప్రొడక్షన్‌కి వెళ్లాము. tiny and samll pipe line ద్వారా ఇన్‌సెన్టీవ్ ఎక్స్‌టెండ్ చేయడం వల్ల 400 కోట్లు ఒకటి. మరొకటి 2342 కోట్లతో మరొక ఐటమ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ మొత్తం 9909 కోట్ల రూపాయలతో ఈ నాలుగు సంవత్సరాలలో 2000 సంవత్సరం నుండి THEY HAVE

**ఉ.8.50**

క్రియేటింగ్ ఎంప్లాయ్‌మెంటు ఫర్ 5,58,618 నుంచి గౌరవ సభ్యులకు ఎవరు కావాలన్నా. I can give the individual names and their places of establishments. తర్వాత వారు ఒకటి చెప్పారు. లక్ష యూనిట్స్ టార్చ్ 2005 కింద పెట్టుకున్నారు. మీరు లక్ష కోట్ల రూపాయలతో రాలేదు కదాని వారన్నారు. వాస్తవమే. ఆ నాడు 1996లో టార్చ్ 2005 ఇన్సెంటివ్ స్కీములు అనౌన్సు చేసినపుడు ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉంది. పారిశ్రామికంగా దీనిని ముందుకు తీర్చే ఉద్దేశ్యంతో తప్ప ఎకానమీ మొబిలైజ్ చేసుకోలేము. డెవలప్‌మెంట్సు, వెల్ఫేరు స్కీమ్స్ మనం చేపట్టలేవని రీసోర్స్ మొబిలైజేషన్ కోసం కొన్ని ఇన్సెన్టివ్‌లను ఇచ్చి యట్రాక్ట్ చేయాలని పాలసీ ప్రవేశపెట్టిన మాట వాస్తవం . But, దానికి కావలసిన ఇన్ఫ్రాస్టక్చర్‌ను క్రియేట్ చేయాలని, కావలసిన హ్యూమెన్ రీసోర్సెస్ క్రియేట్ చేయాలని, కావలసిన సిస్టెం క్రియేట్ చేయాలనీ, యాన్సులరీ యూనిట్స్ వద్ద నుంచి ఆ విధంగా కృషి చేసిన కారణంగా మా మిత్రులు రఘు వీరా రెడ్డిగారు వారికి చెప్పారు. ఈ మంత్రి గారు వచ్చిన తర్వాత యూనిట్స్ క్లోజ్ అయ్యాయని , ఇండస్ట్రియలైజేషన్ బదులు ఆ విధంగా జరిగిందని వారికి గుర్తు చేస్తున్నాను. 1995 వ సంవత్సరంలో ఈ ఇన్వెస్టర్స్ పర్సిస్టెన్స్ ఆంధ్ర రాష్ట్రంలో 22 వ స్థానంలో ఉండేది. దానిని ఇప్పుడు మూడవ స్థానానికి తీసుకు రావడం జరిగింది. ఒకప్పుడు మూతపడే స్టేజ్‌లో ఉంటే పారిశ్రామికంగా దేశంలో 22 వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 3 వ స్థానంలోకి తీసుకు రావడం జరిగేది కాదు. We have created an atmosphere where every one would believe that Andhra Pradesh is the right place and right destination for investment.

దానిని మీరు మర్చిపోతన్నారు.ఈ విషయం రఘు వీరారెడ్డిగారికి బాగా తెలుసు. ఆయనకు కర్ణాటకలో రాష్ట్రంలోని బెంగుళూరులో ఒక హోటల్ ఉంది. ఈ రోజు అక్కడ ఉన్న ఆక్యుపెన్సీ రేటుతోబాటు ఆయనకు బాగా తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాడు ఎయిర్ ట్రావెల్ పాసెంజర్స్ ట్రాఫిక్ చూసినా అది స్పష్టంగా తెలుస్తుంది. Right now, Andhra Pradesh is having a very good investment climate. He may not agree. ఆయన ఒప్పుకోక పోవచ్చుగానీ ఫ్యాక్ట్ మాత్రం ఇది. ఈ నాడు గత 2 లేక 3 సంవతరాలు చూసినట్లైతే కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ కాలేజీలు గతంలో 32 ఉంటే వాటిని 220 కి పెంచడం జరిగింది. సైన్సు అండ్ మెడికల్ కాలేజీలు పెంచడంతో, ఐటి సెక్టార్స్‌ను పెంచడంతో the investment climate is more encouraging. ఈ నాడు సీ ఫుడ్ ఎక్స్‌పోర్టు ఆక్వాకల్చరులో ... we are one of the top States in the country. అదే విధంగా మానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ కూడా రిసెషన్ జరిగినవి కూడా we are attracting investments. సిమెంట్ గానీ, గార్మెంట్స్ ఇండస్ట్రీ గానీ వేరియస్ సెక్టార్స్‌లో .. we are doing well... తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- మంత్రి గారు ఇంత సేపూ చెప్పారు. ఈ రోజు కంట్రోల్ అండ్ ఆడిటింగ్ జనరల్ రిపోర్టు ప్రకారం బడ్జెటు రూ. 170 కోట్లు అధికంగా అసమంజసంగా జరిగిన నిధుల పునర్వినియోగం. నిధులు అధికంగా ఉండటం అసమంజసం . కారణం రూ. 50 లక్షలు మించి ఇది స్పష్టంగా ఉంది. మంత్రి గారు ఏమి సమాధానం చెబుతున్నారంటే , అధ్యక్షా, ఇది 2002 మార్చిదే. కాంగ్రెసు ప్రభుత్వం నాటిది కాదు. పరిశ్రమలకు రూ. 4,875 లక్షలు ఉప పద్దు కింద మేము ఖర్చు పెడతామన్నది . రూ. 8,200 లక్షలు మైనస్ ఖర్చు పెట్టింది. రూ. 3,673.78 మీరు అదనంగా ఖర్చు పెడతామని అన్నది అసలు ఖర్చు పెట్టలేదు. రూ. 4,706 లక్షలు ఖర్చు పెట్టాం . ప్లస్ 180 అదనంగా ఖర్చు పెట్టినది వృధాగా ఖర్చు పెట్టారు అంటున్నారు. దీని మీద మీ సమాధానం ఏమిటి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మేడమ్ స్పీకర్, మంత్రి గారి సమాధానం విన్న తర్వాత ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డైడ్ అన్నట్లుగా ఉంది. ఉత్త ఆర్భాటాలే గానీ నిజంగా ఆచరణలో ఏమీలేదు. ఆ విధంగా వారు ఒప్పుకోకనే ఒప్పుకున్నారు. 10 శాతం వాళ్ల ఎచ్చీవ్‌మెంటు కూడా లేదు. వారిచ్చిన ఫిగర్సు ప్రకారం 10 శాతం కూడా ఎచ్చీవ్ లేదు. అందువల్ల మీరు ల్యాప్స్ లాసెస్ అంటే మీరు ఎందుకు ఒప్పుకోరు? ఊరికే ప్రకటనలు చేయడం తప్ప మరొకటి లేదు. రూ. లక్ష కోట్లు తెస్తామని అనడం నేరమా? మేము ప్రకటించింది it is true. It is a Government policy, which is a continuing one. But, when you came, వచ్చినపుడు మీరు ఎందుకు ఎచీవ్ చేయలేక పోయారు అంటే కారణాలు చెప్పండి? దానికి సమాధానం లేదు. ఈ వెస్టు గోదావరి మంత్రి గారు సమాధానం చెప్పరు.

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి):- అధ్యక్షా, చైనాలో అడాప్ట్ చేస్తున్న పాలసీ ప్రకారం మన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్టు చేయడానికి మీరు ఏమైనా ఆలోచిస్తున్నారా? ఆ ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఇందాక నర్సింహయ్య గారు అడిగారు. పోటాన్, టయోటా కారు ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం మూలంగా ఇక్కడకు రాకుండా వెనుకకు పోయాయని అన్నారు. Due to recession in business, ఆనాడు ప్రోటాన్ కారు ఇక్కడకు రాలేదు. ఇండియాలోనే ఎక్కడా ఎస్టాబ్లిష్ చేయలేదు. టయోటా కారు, it is under consideration. 1995-96 లో మనం ఏ దశలో ఉన్నామో ఇప్పుడు నేను వేరే చెప్పనక్కర లేదు. ఇప్పుడు ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్ అని రఘు వీరారెడ్డిగారు అంటున్నారు కారణం ఏమిటి? ఎవరు అయితే కారకులో వారే ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- మీరు ఏమిచేయడానికి మేము ఏమి అడ్డం వచ్చాం?

శ్రీ కె. విద్యాధర రావు :- మీరు దేశానికి అడ్డం వచ్చారని కాదు. మీరు అడ్డం వచ్చినా ఈ ప్రభుత్వం ఏమీ ఆగే ప్రభుత్వం కాదు. ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు అడ్డం వచ్చారు, ఐఎస్పికి అడ్డం వచ్చారు, ట్రిపుల్ ఐటికి అడ్డం వచ్చారు, ప్రైయివెటైజేషన్‌కు అడ్డం వచ్చారు ఆ సంగతులన్నీవ అందరికీ తెలుసు. ఇండస్ట్రీస్‌కి వాటర్ , పవర్ సరఫరా చేయాలంటే అడ్డం వచ్చారు. ఆ సెక్టారులో ముఖ్యంగా పవర్ ఇవ్వాలంటే దానికి అడ్డం వచ్చారు. అది అందరికీ తెలుసు. మీ ప్రభుత్వంలో Whoever, provided kickbacks were provided permissions and whoever not provided, their cases have been rejected. Sri Chandrababu Naidu was the first Chief Minister in the country, who has thought of not keeping industrial infrastructure under different departments. It was kept under a separate department. యూనిఫాం పాలసీ దానికి కారణం, ఈ నాడు ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ కూడా ఇతర రాష్ట్రాలకు తీసుకు పోయిన పరిస్థితిని మీరు మరచిపోతున్నారు. ఇప్పుడు ఇండస్ట్రీస్ మూత పడటానికి కారకులు ఎవరు అని అడుగుతున్నారు .

నర్సింహయ్య గారు చెప్పారు. మీరు ఏమి చేశారు, ఇన్ఫ్రాస్టక్చర్ లేక ఇతర రాష్ట్రాలకు పోయాయని చెప్పారు. ఈ రోజు మొట్టమొదటగా రూ. 100 కోట్లు కేటాయించాలని అనుకున్నప్పటికీ, ఇనిషియల్‌గా రూ. 80 కోట్లు గత రెండు సంవత్సరాలలో కేటాయించడం జరిగింది. అది చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వమే నని మీకు మనవి చేస్తున్నాను. ఈ నాడు ఇన్ఫ్రాస్టక్చర్ ఫండు ఉండటం వల్ల ఈ ఇండస్ట్రీస్‌కు క్రియేట్ చేసి ఈ నాడు పవర్ సరఫరా చేయడం జరుగుతుందని, అదీ క్వాలిటీ పవర్ సరఫరా చేయడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. ఒక ప్రక్కన ఇండస్ట్రీస్‌కు పవర్ సరఫరా చేస్తే మీరు పవర్ ఎందుకు సరఫరా చేశారని , పెద్దలు ఈ సెషన్‌లోనే అడిగిన సందర్భాలు ఉన్నాయి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తూ ఉంటే దానికి అడ్డుపడే సంగతి నిన్న హౌస్‌లో జరిగింది. ఆ సంగతి అందరికీ తెలుసు. గతంలో గానీ ఈ నాడు ఆ ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడంలో we are second to none. తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. సభ్యురాలు శోభ గారు చైనా విధానం గురించి అడిగారు. ఆ పాలసీని పాటిస్తారా అని అడిగారు. ఆ పాలసీని ఇండియాలో కూడా కొన్ని స్పెసిఫిక్‌గా శాంక్షన్ చేయడం జరిగింది . దానిలో భాగంగా విశాఖపట్నంలో శాంక్షన్ చేయడం జరిగింది. అది అడ్వాన్స్ స్టేజ్ డెవెలప్‌మెంటును గుర్తించడానికి టెండర్స్ కాల్ ఫర్ చేసే స్టేజ్‌లో ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఉ.9.00**

శ్రీనోముల నర్సింహయ్య: అధ్యక్షా, పరిశ్రమల విషయంలో 156 ఒప్పందలు చేసుకున్నాము అన్నారు, 81 ఉపసంహరించుకున్నాము అన్నారు, వివరాలు లేనేలేవు. ఊహగానాల్లో తేలిపోతున్నారు, ఊహలు ఊళ్లేలుతుంటే వీరి కర్మ వీధులు ఊపుతున్నట్టు పరిస్థితి వుంది. వీటి మీద మూతవేసినవి తెరిపించేదానికి చెప్పమంటే చెప్పరాని పరిస్థితి వుంటే ప్రొటస్టు చేయకుండా ఇంకా ఏమి చేస్తాము అమ్మా? I strongly protest against the answer given by Industries Minister.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు స్విజర్లాండుపోయి వోక్స్ వ్యాగన్ ఇక్కడ వస్తుందని చెప్పారు . దాని గురించి అడిగితే సమాధానం చెప్పరు. 40 వేల స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ మూతపడ్డాయి, 100కి పైన పెద్ద పరిశ్రమలు

మూతపడ్డాయి కారణాలు చెప్పరు. ఈ రోజున సబ్సిడీని ఎత్తి వేశారు ఇది తప్పు కదా, ఇది ప్రధాన కారణం కాదా రాకపోవడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవాళ ప్రొవైడ్ చేయడం లేదు తప్పు, ఇవాళ ఆర్భాటాలు తప్పితే , అందుకోసం ఇవాళ ఈ పరిశ్రమలను లక్ష్యం అయితే పెట్టుకున్నారు, దాని విషయంలో ఘోరంగా వైఫల్యం చెందిన దానికి నిరసనగా మేము ప్రొటెస్టు చేస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, నేను క్లియర్‌కట్‌గా చెప్పాను.88 ఒప్పందాలను 2001లో కుదుర్చుకున్నామని స్పష్టంగా చెప్పాను. ప్రాజెక్ట్సు కంప్లీటెడ్ 17, ప్రాజెక్ట్సు అడ్వాన్సుస్టేజీ 20, ఇనిషియల్ స్టేజి 27, 23 ప్రాజెక్ట్సు మెటీరియల్లీ అవ్వలేదని నేను స్పష్టంగా చెప్పను. చెప్పిన దానికి చెప్పలేదని చెబుతున్నారు. సిక్ ఇండిస్ట్రీస్‌ని రివైవల్‌కి సక్సెస్‌ఫుల్ అవ్వకపోయినా అందులో లోపాలు తెలుసుకొని జి.ఒ. 359 రిలీజ్ చేసి రివైవ్ చేయడానికి మేము పాలసీ శాంక్షన్ చేసి we are trying on that. స్విజర్లాండు పోయి వోక్స్ వ్యాగన్ వస్తుందని స్టేట్‌మెంటు ఇచ్చామని మా మిత్రుడు రఘువీరారెడ్డి చెప్పారు. నేను ఎప్పుడు వస్తుందని చెప్పలేదు. I told it is under active under consideration. Hopefully, we may hear a good news in the coming days.

## బాల జ్యోతి కార్యక్రమ నిధుల స్వాహా

**ప్రశ్న నెం .63(7115)**

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉన్నత స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల క్రింది స్థాయి సిబ్బంది " బాలజ్యోతి కార్యక్రమం '' నిధుల స్వాహాకు పాల్పడుతుండటం వల్ల ఆ కార్యక్రమం స్తంభించిపోయిన విషయం వాస్తమేనా:
ఆ) విద్యా వాలంటీర్లకు, ఇతర సిబ్బందికి జీతాల చెల్లింపుకు నిధులు లేని విషయం వాస్తవమేనా:
ఇ) అయినచో, ఆ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వరరావు):**

అ) కార్యక్రమానికి సంబంధించి అందిన ఫిర్యాదులపై విచారణను చేయడమవుతున్నది. విచారణ నివేదిక అందిన తర్వాత, తగు చర్యను ప్రారంభించడమవుతుంది.
ఆ) ప్రాజెక్టులో పనిచేస్తున్న వాలంటీర్లు, సిబ్బంది అందరికి 2003, జనవరి వరకు జీతబత్యాలను చెల్లించడం జరిగింది.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## నగరంలో ''వీరా'' బస్సు సర్వీసులను ప్రారంభించుట

ప్రశ్న నెం .64(6892)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(వమధిర), పల్లే రఘునధరెడ్డి(నల్లమడ), కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), రమేష్ రాథోడ్(ఖానాపశార్) – గౌరవనీయులైన రవాణా శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయమును తెలిపెదరాః

అ)ఎపిఎస్ఆర్‌టిసి వారు హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో ''వీరా'' అనే క్రొత్త లగ్జరీ బస్సు సర్వీసులను ప్రారంభించిన విషయం వాస్తవమేనా:
ఆ) సదరు బస్సులన్నీ యూరో-1 కాలుష్య ఉద్గమన ప్రమాణాల మేరకు ఉన్నాయనే విషయం కూడా వాస్తవమేనా.,
ఇ) అయితే, రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలో కూడా సదరు క్రొత్త బస్సు సర్వీసులను ప్రారంభిస్తారా.,

**రవాణా శాఖ మంత్రి (ఎం .దామోదర్‌రెడ్డి):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలో ఆలాంటి బస్సులను వెంటనే ప్రవేశపెట్టే ప్రతిపాదనలు ఏమిలేవు.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు:అధ్యక్షా, హైద్రాబాదు సిటిలో రోజురోజుకు రద్దీ బాగా పెరుగుతుంది. కాలుష్యాన్ని నియంత్రించే విధంగా ఈ బస్సు ప్రవేశపెట్టారు చాలా సంతోషం . సాధ్యమైనంతమేరకు అన్ని రూట్సు ఎక్సెడెంటు చేయవలసిన అవసరం వుంది. హైద్రాబాదు సిటీలో 50 బస్సులు ప్రవేశపెట్టినట్లు తెలుస్తుంది. వీటి సంఖ్యను పెంచవలసిన అవలసిన అవసరం వుంది. ఏ మేరకు పెంచుతారు.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో మోటారు వాహనాలు నుంచి వెలువడే పొల్యూషన్ హార్టు, లంగ్స్ మీద తీవ్ర ప్రమాదం చూపిస్తాయి కాబట్టి పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేకమైన చర్యలు ఏమిటి?

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, ఇంకా ఏ ప్రాంతంలో కూడా ప్రవేశపెట్టే ప్రతిపాదనలు లేదని చెబుతున్నారు. హైద్రాబాదులో లాంఛనంగా చేసినప్పుడు ఈ బస్సులయొక్క ప్రయోజనాలు ఏలాగు ఉపయోగపడతాయో చెప్పడం జరిగింది. విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు నగరాలలో ప్రవేశ పెట్టేందుకు ఆలోచన చేస్తే బాగుంటుంది తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి): అధ్యక్షా, ఆర్‌టిసిలో మొత్తం బస్సుల సంఖ్య ఎంత? యూరో 1 బస్సుల అనుగుణంగా ఉన్న బస్సుల సంఖ్య ఎంత? కొత్తగా తీసుకొనే వాహనాలు యూరో 1 అనుగుణంగా తీసుకుంటున్నారా? అద్దె బస్సుల విషయంలో యూరో –1 అనుగుణంగా తీసుకొనే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా?

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి): అధ్యక్షా, ఎపిఎస్ఆర్‌టిసిలో వెనుక ఇంజన్ ఉన్న కొన్నిటిని ప్రవేశపెట్టడం జరిగింది. వెనుక ఇంజన్ ఉన్నందున పొల్యూషన్ ఎక్కువగా వచ్చేఅవకాశం వుంది. దీని పైన ఏమి చర్య తీసుకుంటున్నారు. కొత్త లగ్జరీ బస్సులకు 'వీరా' పేరు పెట్టారు. ' వీరా' అనే పేరు సూచించిన అతనికి కూడా అవార్డు ఇచ్చారు, క్యాష్ రూపంలో ఇచ్చారు, తెలుప వలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .దామోదర్‌రెడ్డి(కకమలాపూర్): అధ్యక్షా, హైద్రాబాదు సిటిలో 1994 సంవత్సరంలో మెట్రోలైనర్ బస్సులను ఇంటర్‌డ్యూస్ చేయడం జరిగింది. 1994 నుంచి 1999 వరకు 117 మెట్రోలైనర్ బస్సులు ఉన్నాయి. 1999 తరువాత మెట్రోలైనర్ బస్సులకు ప్రజల నుంచి సరైన ఆదరణ లేకపోవడంవల్ల లగ్జరీ బస్సులకు మరింత ఫెసిలిటీస్ కల్పించాలని కుషన్

సీట్సు ఉండాలని పారదర్శకత ఉండాలని, గ్లాసెస్ కూడా ఉండాలనే ఉద్దేశ్యంతో లగ్జరీ బస్సులను ఇంటర్‌డ్యూస్ చేశాము. మొన్న జరిగిన 32 నేషనల్ గేమ్సులో వీరా బస్సులు మొదటిసారిగా క్రీడాకారులకు ఉపయోగించడం జరిగింది. 40 బస్సులను ఉపయోగించాము. జనవరి 12, తరువాత ముఖ్యమంత్రిగారి చేత లగ్జరీ బస్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇప్పుడు 50 బస్సులు ఉన్నాయి, తరువాత 5 బస్సులు రావడం జరిగింది. ఏప్రియల్ లోపల ఇంకొక 25 బస్సులు వస్తాయి, దాదాపు 80 బస్సులను సిటిలో ఇంట్రడ్యూస్ చేయబోతున్నాము.

ఉ.9.10

## సామాజిక అటవీ పథకం క్రింద గిరిజనుల కోసం భూమి సేకరణ

ప్రశ్న నెం .65(7019)

సర్వశ్రీ రమేష్ రాథోడ్, శ్రీ కాగిత వెంకట్రావు, శ్రీమతి శోభా హైమావతీ దేవి, శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) –గౌరవనీయులైన అటవీ మరియు పర్యావరణ శా ఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ. సామాజిక అటవీ పథకం క్రింద గిరిజనుల కోసం ప్రభుత్వం భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా? అయినచో, ఎన్ని ఎకరాల భూమిని సేకరించారు?

ఆ. ఆ పథకం ద్వారా ఎంతమంది గిరిజనులు లబ్ధి పొందారు?

**అటవీ శాఖా మంత్రి ( శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు):**

అ. లేదండీ

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రమేష్ రాథోడ్: అధ్యక్షా, వన సంరక్షణ సమితుల ద్వారా అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులకు ఉపాధి కలుగుతున్నది. సామాజిక అటవీ పథకం క్రింద భూమిని సేకరించి, గిరిజనులకు ఉపాధి కల్పిస్తూ, వారిని ఆదుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు: అధ్యక్షా, సామాజిక అటవీ పథకం క్రింద గిరిజనులకు భూమి ఇచ్చే అవకాశం లేదని మంత్రిగారు చెబుతున్నారు. గిరిజన ప్రాంతంలో వెనుకబడిన ఎస్‌టిలకు ఈ పథకాన్ని అమలు పరిచి వారికి ప్రయోజనం కలిగే విధంగా చేస్తారా? గిరిజనులు వెనుకబడిన ప్రాంతంలో ఎంతమంది వెనుకబడిన ఉన్నారని గుర్తించడం జరిగిందా?

శ్రీమతి హైమావతి దేవి, శోభ: అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో చెట్టు – పట్టా అనే స్కీమ్ ఉందా? దాని ద్వారా ఎంతమంది గిరిజనులు లబ్ధి పొందారు? దానికోసం ఎంత డబ్బు ఖర్చు పెట్టారు?

శ్రీ డి.నరేంద్ర కుమార్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ పథకం క్రింద భూమిని సేకరించిన మాట వాస్తవమేనా? అంటే లేదని అన్నారు. పూర్తిగా భూమిని సేకరించకపోయినా ప్రభుత్వానికి సంబంధించిన భూమిలో ఈ కార్యక్రమం క్రింద గిరిజనులకు ఎంత విస్తీర్ణం మేరకు భూమి కేటాయించారో తెలియ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, మంత్రిగారు  సమాధానంలో ప్రభుత్వ భూమి ఎంత సేకరించారు?  అంటే లేదని అన్నారు. తాతల, తండ్రుల కాలం నుండి గిరిజన  ప్రాంతాలలో  సాగుచేస్తున్న గిరిజనులను వెళ్ల గొట్టాలని  సామాజిక అటవిక యాజమాన్యం క్రింద చేపట్టాలని ఆలోచన చేస్తున్నారు.  అక్కడ నివసించే లక్షలాది మంది గిరిజనుల జీవనం ఏమిటని ఆలోచిస్తుంటే ప్రభుత్వం లేదని అంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీ బాక్ పాలసీ పేరుతో ఒక జిఓను విడుదల చేశారు.  దాని వల్ల జూన్ నెల నుండి వారిని వెళ్లగొడతారని, వారు  భయపడుతున్నారు.  వారు  చెట్టు, పుట్టా చదును చేశారు.  ఐటిడిఎ వారు ఇచ్చిన చెరువులను , కుంటలను సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారు.  వారిని ఖాళీ చేయించాలని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుఃఅది సోష ల్ ఫారెస్ట్రీకి సంబంధించిన ప్రశ్న.  ఈ సోషల్ ఫారెస్ట్రీ విషయంలో  గిరిజనుల భూములను తీసుకోలేదు.  రెవిన్యూ, ప్రభుత్వ స్థలాల్లో నర్సరీలు స్టార్ట్ చేసి వాటి ద్వారా  ప్రతి సంవత్సరం పది కోట్ల మొక్కలను పెంచే కార్యక్రమం చేస్తున్నారు.  హైమావతిగారి ప్రశ్నకు సమాధానంగా చెట్టు – పట్టా స్కీమ్  1983లో మొదలై 1993లో క్లోజ్ అయింది.  ఈ స్కీమ్ క్రింద 22 జిల్లాలలో 4112 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది.  వారికి 4800 హెక్టార్ల భూమిని అలాట్ చేయడం జరిగింది.  చెట్లు  సక్రమంగా పెంచిన వారందరికీ  మూడు జిల్లాలలో రు.9లక్షలను చెల్లించడం జరిగింది.  గిరిజనుల కోసం ప్రత్యేకంగా జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో పదహారు లక్షల హెక్టార్ల భూమిని అలాట్ చేసి, పదమూడు లక్షల మందిని దానిలో ఇనవాల్వ్ చేయడం జరిగింది.  శ్రీ సున్నం రాజయ్యగారు గిరిజనుల భూమిని తొలగించడం గురించి అడిగారు.  అది వాస్తవం కాదు.  రాష్ట్రంలో కాని, భారతే దేశంలో కాని అన్యాక్రాంతంగా ఉన్న అటవీ భూములను ఎంతవరకు ఆక్రమించుకున్నారని కేంద్ర ప్రభుత్వం అడిగింది.  దాని గురించి సర్వే చేయడం జరుగుతుంది.  తరువాత అది సభకు తెలియచేయడం జరుగుతుంది.

## ''బెలుం గుహల'' అభివృద్ధి

ప్రశ్న నెం .66(6222)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)–   గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)కర్నూలు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన బేలం గుహలు పర్యాటక శాఖ స్వాధీనంలోకి వచ్చిన తరువాత, ఆ గుహలు పెద్దఎత్తున జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఆకర్షిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆసియా ఖండంలోనే అరుదైన అతి పెద్ద గుహలుగా వున్న బేలం గుహలను ఆ పరిసర ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగాను తీర్చి దిద్దడానికి, అత్యంత ప్రజాదరణ గల  పర్యాటక కేంద్రంగా రూపొందించడానికి ఏవేని పథకాలను చేపట్టనున్నారా?

ఇ) అయితే ఆ వివరాలేమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి (శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్)**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ఆ గుహల మొత్తం పొడవు సుమారు 3.2 కి.మీ.. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, ఆ గుహలను అందంగా తీర్చి దిద్ది, నిర్వహించేందుకు చర్యను చేపట్టింది. రెండు కి.మీ. పొడ వున ఆ గుహలను త్రవ్వి, లోపల వున్న బురదను తొలగించడమైంది. కాలిబాటలను వ్యూహాత్మక ప్రదేశాలలో విద్యుత్ దీపాలను, ఎయిర్ ఫ్లోయర్స్‌ను ఏర్పాటు చేయడమైంది. ప్రజల సందర్శన కోసం 2002 మార్చిలో ఈ గుహలను ప్రారంభించడమైంది. అప్పటి నుండి ఈ గుహలు ఒక పర్యాటక కేంద్రంగా రూపొందాయి. పర్యాటకులు క్రమం తప్పకుండా ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. తదుపరి త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఇటీవల సప్తస్వరాలు, ఊడల మర్రి అనే మరో రెండు చాంబర్లను కనుగొనడమైంది. భారీ ఎత్తున చెట్లను నాటడమైంది. ఒక డార్మిటరీ, ఒక స్నాక్ బార్ నిర్మాణంలలో ఉన్నాయి. అక్కడ ఒక ఎస్‌టిడి బూత్‌ను, ఒక పెట్రోలు స్టేషన్‌ను కూడా నెలకొల్పాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిఃఅధ్యక్షా, ఇప్పటి వరకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. బేలం గుహలో ఆసియా ఖండంలోనే పెద్దవి, ప్రపంచంలో రెండవ స్థానంలోఉన్నాయి. అవి నా నియోజక వర్గంలో ఉన్నందుకు గర్వ పడుతున్నాను. వాటి కోసం టూరిజమ్ శాఖ వారు రు.74 లక్షలు ఖర్చు పెట్టారు. సంవత్సరం లోపలనే సందర్శకుల వల్ల రు.50 లక్షలు వచ్చాయి. బొర్రా గుహల కంటే ఇవి ఫెమిలియర్ అయ్యాయి. ప్రస్తుతం సందర్శకులను రెండు కి.మీ.ల వరకే అనుమతిస్తున్నారు. ఇంకా 1.2 కి.మీ.ల వరకు అనుమతించమంటే మంత్రిగారు ఒప్పుకున్నారు. మిగిలిన 1.2 కి.మీ.ల దూరాన్ని ఎప్పటి వరకు ఎక్స్‌పాన్షన్ చేస్తారు? దానికి అదనంగా ఎంత ఖర్చు అవుతుంది? ఎయిర్ ఫ్లోయర్స్ తగినంతగా లేకపోవడం వల్ల గుహలను సందర్శించే వారికి లోపలకు వెళితే సఫకేషన్ వస్తుంది. అందువల్ల సందర్శకులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి ఎయిర్ ఫ్లోయర్స్ అదనంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. బేలం గుహలు రాకీ ఏరియాలో ఉండడం వల్ల ఉష్ణోగ్రత చాలా ఎక్కువ. అందువల్ల గ్రీనరీ డెవలప్‌మెంట్ కోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా? ఇప్పటి వరకు ప్రయత్నం చేసిన గ్రీనరీలో ఎంతవరకు సఫలీకృతులు అయ్యారు. దానికి సంబంధించిన చర్యలు ఏమిటి? గ్రూప్‌గా వచ్చే సందర్శకుల కోసం, బాయెస్ కోసం డార్‌మెట్రీస్ డెవలప్ చేశారు. అందువల్ల ఫ్యామిలీస్‌కు విఐపిలకు మూడు లేక నాలుగు కాటేజెస్ కడతారా? దేశం నుండి పెద్ద పెద్ద ఆఫీసర్సు, పొలిటికల్ లీడర్స్ అంతా వస్తున్నారు. వారి కోసం గెస్ట్ హౌస్‌ను అయినా ఏర్పాటు చేస్తారా? గుహల ప్రాంతంలో చాలా ఆరుబయలు ఉన్నది . అక్కడ ఆకర్షణీయంగా తీర్చి దిద్దడానికి ఫౌంటెన్సు, గార్డెన్సు డెవలప్ చేస్తారా?
ఉ.9.20

శ్రీ జె.సిదివాకర్ రెడ్డి(తాడిపత్రి)ః మేడమ్ స్పీకర్, ఈ బేలం గుహలు మాకు కూడా చాలా దగ్గరగా వున్నాయి. మా తాడిపత్రికి పది, పన్నెండు కిలోమీటర్ల దూరంలో వున్నాయి. కాబట్టి ఆ గుహలకు మా తాడిపత్రి నియరెస్ట్ రెల్వేస్టేషన్ కాబట్టి బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదు మొదలైన ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రయాణీకులు ఈ గుహలను చూడడానికి వస్తుంటారు. ఈ ప్రయాణీకులను దృష్టిలో పెట్టుకుని మా తాడిపత్రిలో ఒక మోటెల్ తదితర సౌకర్యాలను కల్పించడానికిగాను టూరిజమ్ కార్పోరేషన్‌కు ఐదెకరాల స్థలాన్ని ఇస్తామని మా జిల్లా కలెక్టర్‌గారు ఒక లెటర్ కూడా రాయడం జరిగింది. దానిపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి శ్రీనివాస యాదవ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు చెప్పినట్లు ఈ బేలం గుహలుఆసియా ఖండంలోనే అతి పెద్దవి. మేఘాలయ తర్వాత అతి పెద్ద ఎత్తున మన రాష్ట్రంలోనేఅటువంటి గుహలు వున్నాయి. అందువల్లనే దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు కూడా ప్రకటించడం జరిగింది. ఆయన చెప్పినట్లు మిగిలిన 1.2 కిలోమీటర్ల గుహలను డెవలప్ చేయడానికి రూ. 50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. దాన్ని త్వరలోనే చేపట్టాలని ప్రయత్నం చేస్తున్నాం . అదేవిధంగా అక్కడ ఎయిర్ బ్లోయర్స్ లేకపోవడంవల్ల టూరిస్టులు సఫోకేషన్‌తో ఇబ్బంది పడుతున్నారని చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని అక్కడికి వచ్చే సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంతకు ముందున్న

నాలుగు ఎయిర్ బ్లోయర్స్‌కు అదనంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా వున్నాం . అదే విధంగా అక్కడ ప్రస్తుతం వున్న డార్మిటరీకి తోడుగా కాటేజెస్ వంటి మిగిలిన సౌకర్యాలు కల్పించడానికి ప్లాన్ చేస్తున్నాం . అందుకు గాను ఐబిపి వారికి ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. వారు సుమారు రూ. 70 లక్షలతో హైవే ప్లాజా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా అక్కడ రాక్ పార్కు, చిల్డ్రన్ పార్క్ మరియు ఫౌంటెయిన్ కూడా ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నాం . తప్పకుండా వీటన్నిటినీ భవిష్యత్తులో ఏర్పాటు చేయడానికి మేము ప్లాన్ చేస్తున్నాము. ఇక పెద్దలు దివాకర్ రెడ్డిగారు చెప్పినట్లు కలెక్టర్‌గారు ఇస్తామన్న ఐదెకరాల స్థలం గురించి తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మన రాష్ట్రాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం పర్యాటక రంగంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ గుహలను కలుపుతూ కర్నూలు జిల్లాలోని మహానంది, మంత్రాలయం, శ్రీశైలం మరియు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి వీటితో ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసే విషయం పరిశీలించడం జరుగుతుంది. ఈ గుహలను గత సంవత్సరంలో 2,48,255 మంది స్వదేశీ సందర్శకులు, 55వేల మంది విదేశీయులు సందర్శించడం జరిగింది. ఆ గుహల అభివృద్ధికోసం తీసుకోవలసిన చర్యల గురించి గత సంవత్సరం ఆ జిల్లా మంత్రులైన మోహన్‌రెడ్డిగారు, ప్రభాకర్‌గారు, స్థానిక శాసనసభ్యులు రామకృష్ణారెడ్డిగారు అందరమూ కలసి వెళ్లి చూడడం జరిగింది. అప్పుడు స్థానిక శాసనసభ్యులు రామకృష్ణా రెడ్డి గారు మాతో పాటు ఆ గుహలలోకి రెండు కిలోమీటర్ల దూరం వరకు మాత్రం వెళ్లి వెనక్కితిరిగి వచ్చేయడం జరిగింది. కాని మేము మాత్రం ముందుకెళ్లి చూడడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మేడమ్ స్పీకర్, కూర్చుంటూ కూర్చుంటూ మంత్రిగారు ఒక రాయి విసిరారు. మంత్రిగారు జంట నగరాలలో పుట్టి పెరిగిన వారు. నేను పల్లెటూరులోని కొండలు, కోనల్లో పుట్టి పెరిగిన వాణ్ణి. ఆరోజు రెండు కిలోమీటర్లు దాటి ముందుకెళ్లకపోవడానికి కారణం అర్జెంటుగా వచ్చిన ఒక మెస్సేజ్ వల్ల వెళ్లలేకపోయాను, అంతే తప్ప దాని లోపలికి వెళ్లలేక కాదు. ఏదియేమైనా ఆ బెలూం గుహలకు సంబంధించిన అభివృద్ధి విషయంలో మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవడం సంతోషంగా వుంది. అట్లాగే నేను అడిగిన విధంగా అక్కడ ఫార్మల్‌గార్డెన్స్ గురించి మంత్రిగారు చెప్పలేదు. ఆ గార్డెన్స్ పెట్టిన ట్లయితే ఖర్చు తక్కువ, ఆకర్షణ ఎక్కువగా వుంటుందని చెప్పాను. అదే విధంగా టూరిజం కార్పోరేషన్ ఎండి గారితో నేను అక్కడ ఇండోర్ స్క్వేర్ మూజియం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అది ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది, ఎప్పటిలోగా దాన్ని ఏర్పాటు చేస్తారోకూడా చెప్పాలని కూడా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, తప్పకుండా ఇవన్నీ ప్లాన్ చేయడానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయడం చేయడం జరిగింది. దాన్ని డెవలప్ చేయాలని, ఈ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో మరింత ముందుకు తీసుకుపోవాలన్న ఉద్దేశంతో మరియు అక్కడకు వచ్చే టూరిస్టుల సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని ప్లాన్ చేస్తున్నాము. మాకున్న ఐడియాస్‌ను దృష్టిలోపెట్టుకొనిఅనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి ఆల్‌రెడీ మేము ప్లాన్ చేయడం జరిగింది. అదేవిధంగా వాటి అభివృద్ధి విషయంలో గౌరవసభ్యులు ఇచ్చే సలహాలను, సూచనలను కూడా తీసుకొని ఈ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్న కృతనిశ్చయంతో వుంది.అక్కడ గార్డెన్ గురించి చెప్పారు. వాటర్ సప్లై విషయంలో అక్కడ ఫీసిబులిటీ లేనందున దాన్ని చేపట్టడానికి అవసరమైన ఇతర చర్యల గురించి ఆలోచించి వాటికి సంబంధించిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం . ఈ గుహలు భారతదేశంలోనే గాకుండా ప్రపంచలోనే ఎక్కడ లేని విధంగా సహజసిద్ధంగా ఏర్పడినవి కాబట్టి వాటిని అభివృద్ధి చేయడానికి తద్వారా సందర్శకులను విపరీతంగా ఆకర్షించడానికి అనేక ప్రాజెక్టులను చేపట్టడానికి ప్లాన్ చేస్తున్నాం .

## కడప జిల్లాలో వరదలవల్ల సారవంతమైన భూములు కోసుకు పోవుట

ప్రశ్న నెం .67(5904-డి)

సర్వశ్రీ ఎస్. ఖలీల్ బాషా(కడప), పి. బ్రహ్మయ్య(రాజంపేట), శ్రీమతి కె. విజయమ్మ (బద్వేల్) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) పెన్నా నదికి వచ్చిన వరదల వల్ల కడప జిల్లా చెన్నూరు, సిద్దవటం మండలాల లోని విలువైన సారవంతమైన భూములు హరించిపోతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే ఆభూములను కాపాడడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి( శ్రీ కడియం శ్రీహరి)ః**

అ) అవునండీ.
ఆ) తగిన సంరక్షణ ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎస్.ఎ. ఖలీల్ బాషాః అధ్యక్షా, ఈ పెన్నానదికి వచ్చిన వరదల వల్ల చెన్నూరు, సిద్దవటం తదితర మండలాలలో సారవంతమైన భూములు కొట్టుకపోయి ఎంతో పంట నష్టం జరిగింది. ఆ చుట్టు ప్రక్కల వున్న ఇళ్లు కూడా కొట్టుకపోవడం జరిగింది. అయితే భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు తిరిగి జరగకుండా ఆయా ప్రాంతాలలో రివిట్‌మెంట్ మరియు ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటు చేసి ఎలాంటి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఆవిధంగా చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు కాబట్టి అటువంటి చర్యలను రేపు రాబోయే వర్షా కాలం లోపల చేపట్టినట్లయితే మళ్లీ నష్ట ం జరగకుండా నివారించడానికి అవకాశం వుంటుంది. కాబట్టి వర్షా కాలంలోపల ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ. 9.30

శ్రీ పి. బ్రహ్మయ్య ః మేడమ్ స్పీకర్, 2001, అక్టోబర్ 15, 16, 17 తేదీలలో 800 మిల్లీమీటర్ల వర్షం రావడంతోబాటు శ్రీహరికోట వద్ద బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడం వల్ల కడప జిల్లాలోని పెన్నానదితోబాటు చెయ్యేరు, తుమ్మలవంక మొదలైన నదులకు గండ్లు పడడం వల్ల మరియు సోమశిల బ్యాక్‌వాటర్ వల్ల అక్కడున్న ప్రాజెక్టులు ఎఫ్ఆర్ఎల్ ను దాటి 38 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించడం వల్ల 58వేల మంది నిరాశ్రయులయ్యారు. ఆ సందర్భంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, మరియు గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి పునరావాస కార్యక్రమాల కోసం అనేక చర్యలు తీసుకుని దాదాపు 18 రోజుల పాటు నిరాశ్రయులకు హెలికాప్టర్ల ద్వారా మరియు ఇతర అనేక మార్గాల ద్వారా ఆహారాన్ని అందించిన విషయం అనేక వార్తా పత్రికలలో వచ్చింది. ఆ సందర్భంలో ఎప్పుడో బ్రిటిష్ కాలంలో కట్టిన ఏటి గట్లు తెగిపోయి ఆనీరు పొలాల్లోకి ప్రవహించి రైతులకు ఎంతో నష్టం కలిగించింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా 3.11.2001 న సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఆ సందర్భంలోనే ఒంటిమిట్ట దగ్గర ఓ బ్రిడ్జీని మరమ్మత్తులు చేయడానికి గౌరవ ఆర్ అండ్ బి మంత్రిగారు శంఖుస్థాపన కూడా చేయడం జరిగింది. అయితే ఆ పనులన్నీ ఇంకా పూర్తి కాలేదు. వాటిని వెంటనే పూర్తి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. విజయమ్మః అధ్యక్షా, పెన్నానదికి వచ్చిన వరదల వల్ల సగిలేరు ముంపుకు గురికావడం వల్ల అక్కడి అట్లూరు, బి.కోడూరు, కాశినాయని మండలాలలోని అనేక ప్రాంతాలలో పొలాలు ఇసుక మేటలు వేసి రాళ్లు తేలాయి. కాబట్టి

భవిష్యత్తులో అటువంటివి జరగకుండా వాటికి అడ్డుకట్టలు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వాటిని త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. రమేష్ కుమార్ రెడ్డి(లక్కిరెడ్డిపల్లి): అధ్యక్షా, గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల పెన్నా నదితో పాటు నా నియోజకవర్గంలోని మాండవ, పాపాఘ్ని నదులు కూడా పొంగిపొర్లి ప్రవహించడం వల్ల అక్కడి పొలాలు, ఇళ్లు కొట్టుకపోయి ఎంతో నష్టం జరిగింది. ఈ మాండవ నది దగ్గర వున్న గండికోట తదితర గ్రామాలలోని ప్రజలు వారం రోజులపాటు బయటకు రాలేకపోయారు. అక్కడ ఒక్కొక్క ఎకరం రూ. 2 లక్షల విలువ చేస్తుంది అటువంటి సారవంతమైన భూములు ఈ వరదల వల్ల రాళ్లు తేలి నిస్సారంగా తయారయ్యాయి. భవిష్యత్తులో ఈవిధంగా వరదలు రాకుండా తక్షణమే వాటికి ప్రొటెక్షన్ వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దానిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, అక్టోబర్ 2001లో వచ్చిన వర్షాలు, వరదల వల్ల కడప జిల్లాలోని నదులు, కుంటలు, చెరువులు పొంగిపొర్లి ప్రవహించడం వల్ల అవన్నీ తెచాలా ప్రాంతాలలోని చెరువుల, కుంటలు తెగిపోయాయి. మొత్తం జిల్లాలోని చాలా ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. అక్కడ వున్న నదులకు కరకట్టలు, ప్రొటెక్షన్ వాల్స్అన్నీ తెగిపోవడం వల్ల వాటికి మరమ్మతులు చేపట్టడానికి అంచనాలు సిద్ధం చేయడం జరిగింది. చెయ్యేరు నదికి సంబంధించి 12 చోట్ల మరమ్మత్తులు చేపట్టడానికిగాను రు.67 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. అదేవిధంగా పెన్నా నదికి సంబంధించి 13 చోట్ల మరమ్మతులు చేపట్టడానికి అంచనాలు వేయడం జరిగింది. అయితే వాటికి సంబంధించి ఇంకా చర్యలు తీసుకోవలసి వుంది. టోటల్‌గా ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాం, త్వరలోనే పనులు చేపట్టాలని ఆలోచిస్తున్నాం .

## పారిశ్రామికీకరణ కోసం సహజవాయువును వినియోగించుట

ప్రశ్న నెం .68( 6133)

సర్వశ్రీ కె. హరిబాబు,కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కృష్ణా, గోదావరి బేసిన్‌లో సహజవాయు నిక్షేపాలను పెద్దమొత్తంలో కనుగొన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?
ఇ) రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు , సహజ వాయువు వినియోగానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ కె. విద్యాధర్‌రావు:**

అ) అవునండీ

ఆ) రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సమకూర్చిన తాత్కాలిక అంచనాల ప్రకారం కృష్ణా గోదావరి తీర ప్రాంతంలో ఏడు ట్రిలియన్ క్యూబిక్ అడుగుల గ్యాస్‌ను కనుగొనడం అయింది. రోజు ఒక్కంటికి 40 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల గ్యాసును సరఫరా చేస్తుంది.

ఇ) రాష్ట్రంలో గ్యాసును గరిష్ట స్థాయిలో వినియోగించడాన్ని సిఫారసు చేయడానికిఇంధన నిపుణుడు శ్రీ టి.ఎల్. శంకర్ అధ్యక్షతన ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ తన నివేదికను 31.3.2003 తేదీ లోపల సమర్పిస్తుంది. After this question was originally posted and postponed, now we have come up with latest development. Sri Avinash Chandra, Director General of Hydro Carbons, Government of India gave statistics and approved the production plan recently. D14 బ్లాకును అదనంగా కనుగొనడం వల్ల రిలయన్స్ వారు 9.46 ట్రిలియన్ క్యుబిక్ మీటర్ల గ్యాస్‌ను అదనంగా కనుగొనడం జరిగిందని చెప్పడం జరిగింది.

డా. కె.హరిబాబు: అధ్యక్షా, కృష్ణా, గోదావరి బేసిన్‌లో అత్యధిక స్థాయిలో సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నట్లు అవినాష్ చంద్ర, హైడ్రో కార్బన్స్ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన నివేదిక ప్రకారం దాదాపు 15 ట్రిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు అదనంగా లభించే అవకాశాలున్నట్లు వారిచ్చిన తాజా నివేదిక ప్రకారం తెలుస్తున్నదని మంత్రి గారు చెప్పారు. ఈ నిక్షేపాలు ప్రకృతి మానవాళికి ప్రసాదించిన వరం లాంటిది. దీని మానవాళి ప్రయోజనాల కోసం,ముఖ్యంగా మన రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం సాధ్యమైనంత మేరకు వుపయోగించుకోవలసిన అవసరముంది. ఆవిధంగా లభించిన సహజ వాయువును ఆధారం చేసుకొని మన రాష్ట్రంలో దాని వినియోగాన్ని ఎక్కువగా చేసుకోడానికి వీలుగా మన రాష్ట్రంలో పలురకాలైన పరిశ్రమలను స్థాపించుకున్నట్లయితే అది మన రాష్ట్రం యొక్క అభివృద్ధికి దోహదం చేస్తుంది. దాని ఆధారంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సరియైన అవగాహన కల్పించే దిశలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందా? ఆ విధంగా మన రాష్ట్రంలో లభించిన ఈ నిక్షేపాల వినియోగంలో మనం తగు చర్య తీసుకోకపోతే వారు ఇతర రాష్ట్రాలకు అమ్ముకునే పరిస్థితి వస్తుంది కాబట్టి దాన్ని నివారించడానికి మన రాష్ట్రం ఎటువంటి ప్రణాళికలను అమలు చేస్తున్నది? ఆ విధంగా రిలయన్స్ వారు ఆ నిక్షేపాలను ఇతర రాష్ట్రాల్లో అమ్మే సందర్భంలో వారికి సేల్స్‌ట్యాక్స్ విషయంలో ఏమైనా ఎగ్జెంప్షన్ ఇచ్చే అవకాశముందా?

శ్రీ కె.విద్యాధర రావు: అధ్యక్షా, కృష్ణా-గోదావరి బేసిన్‌లో దాదాపు రెండు మిలియన్ డాలర్లు ఖర్చు పెడితే అదనంగా 15 ట్రిలియన్ క్యూబిక్ మీటర్లు, ఇంకా అంతకంటే ఎక్కువ గ్యాస్ లభించే అవకాశాలున్నట్లు అవినాష్ చంద్ర గారి నివేదిక వెల్లడించినట్లు తెలిసింది. అయితే అఫీషియల్‌గా రిలయన్స్ వారు ఇప్పటికే 9.46 ట్రిలియన్ క్యూబిల్ మీటర్ల గ్యాస్‌ను strike చేశారని అనౌన్స్ చేయడం జరిగింది. గౌ.సభ్యులు హరిబాబు గారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఈ గ్యాస్ నిక్షేపాలను ఆధారం చేసుకొని పెద్దయెత్తున పరిశ్రమల స్థాపనకు వినియోగించుకోవాలని లేకపోతే వాటిని ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రమాదముందన్నారు. అందుకోసం మన రాష్ట్రంలోని నలుమూలలా ఆ గ్యాస్‌ను పైప్‌లైన్ల ద్వారా సప్లయ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము.అంతేకాకుండా అందుకోసం రిలయన్స్ కాని, మరేయితర పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ కాని ముందుకు వస్తే ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం. విశాఖపట్నం నుండి సికిద్రాబాదు వరకు రు.490 కోట్ల ఖర్చుతో ఆగస్టు,2003 నాటికి LPG సప్లయ్ కోసం పైప్‌లైన్స్ వేయడం పూర్తవుతుంది. అదేవిధంగా విశాఖపట్నం నుండి హైదరాబాదులోని చెర్లపల్లి వరకు HPCL వారు రు.490 కోట్లఖర్చుతో పైప్‌లైన్లు వేస్తున్నారు. అదేవిధంగా రిలయన్స్ వారు కాకినాడ నుండి గోవా వరకు 1370 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్స్ ద్వారా గ్యాస్ సప్లయ్ చేయాలనుకుంటున్నారు.అందులో భాగంగా మన రాష్ట్రంలో కూడా 650 కిలోమీటర్లు పైప్‌లైన్స్ వేయడానికి సంప్రదింపులు జరుపుతున్నాము. దాని వల్ల హైదరాబాదు నుండి మినరల్ బేస్‌డ్ రాయలసీమ డిస్ట్రిక్ట్స్‌కు కూడా సరఫరా చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఈ గ్యాస్‌ను ఉపయోగించుకోవడం ద్వారా ఎటువంటి

పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చుననే అంశాలను పరిశీలించడానికి శ్రీ టి.ఎల్.శంకర్ అధ్యక్షతన ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీలో Dr.S.Varadarajan, Former Chairman & M.D., IPCL and presently working in National Science Academy, New Delhi ఒక సభ్యునిగావున్నారు. అదేవిధంగా శ్రీ గోపాలకృష్ణ ఐఎస్, రిటైర్డ్, ఎస్. ఎఫ్‌సి చైర్మన్ ఒక సభ్యునిగా మరియు శ్రీ కె.వి.రాఘవన్, డైరెక్టర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ఒక సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ కమిటీ అన్ని విషయాలను పరిశీలించి తన నివేదికను ఇస్తుంది. ఆ నివేదికలో పేర్కొన్న అంశాలను బట్టి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇక గౌ.సభ్యులు సేల్స్‌ట్యాక్స్ ఎగ్జెంప్షన్ గురించి అడిగారు. అయితే అటువంటి ఆలోచన లేదని వారికి తెలియజేస్తున్నాను.

ఉ.9.40

## గ్రామీణ రోడ్ల స్థాయిని పెంచుటకు ప్రత్యేక ప్యాకేజి

ప్రశ్న సంఖ్య.69(7062)

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ) – గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) గ్రామీణ రోడ్లను భారీ ఎత్తున అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ను ఖరారుచేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ ప్రత్యేక ప్యాకేజ్ వివరాలు ఏమిటి?
ఇ) ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా అభివృద్ధి పరచవలసిన గ్రామీణ రోడ్ల సంఖ్య ఎంత?

**రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ) అవునండీ.
ఆ) మార్కెట్ కమిటీలు, నాబార్డ్, ఇతర వనరులనుండి నిధులను సమీకరించి పంచాయితీరాజ్‌శాఖనుండి తీసుకున్న గ్రామీణ రోడ్లను అభివృద్ధిపరచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.
ఇ) 21,393 కిలోమీటర్ల పొడవుగల 2,237 రోడ్లను అభివృద్ధిపరచాలని ప్రతిపాదించడమయినది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, 1999వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో జిల్లాపరిషత్ రోడ్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తిచేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఆర్ అండ్ బి శాఖకు బదలాయించటం జరిగింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద మండలాలో, చిన్నచిన్న గ్రామాల్లో కూడా అత్యున్నత ప్రమాణాలతో మనం రోడ్లు వేస్తున్నాము. ఆర్ అండ్ బి వారికి

బదలాయించిన రోడ్లు చాలా ముఖ్యమైనవి. బస్సులు ఎక్కువగా తిరిగే, ప్రజలు ఎక్కువగా ఉపయోగించే ఈ రోడ్ల నిధుల కొరతవల్ల పెండింగ్‌లో పడే ప్రమాదం ఉంది. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రిందకు ఈ రోడ్లను కూడా తీసుకురావటానికి మంత్రివర్యులు తమ తెలివితేటలు, శక్తియుక్తులు ఉపయోగిస్తారా అని అడుగుతున్నాను. నాబార్డ్, పనికి ఆహారం పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద గత రెండు, మూడు సంవత్సరాలనుండి ఎన్ని కిలోమీటర్ల రోడ్డును ఎంతపెట్టి అభివృద్ధిచేశారు? టేకెన్ ఓవర్ రోడ్లను అభివృద్ధిచేయటానికి ఏ కార్యక్రమం తీసుకుంటున్నారు? ఏ ప్యాకేజ్ క్రింద ఎంత ఖర్చుపెట్టి ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పమని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మేడమ్, 19,565 కిలోమీటర్ల పొడవుండే రోడ్లను టేకెన్ ఓవర్ చేయటం జరిగింది. 2001-02లో రూ.221 కోట్లు ఖర్చుపెట్టి 580 కిలోమీటర్లు , 2002-03లో 587 కిలోమీటర్లు అప్‌గ్రేడ్ చేయటం జరిగింది. 2003-04లో 1300 కిలోమీటర్లు అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదించటమైనది. అదేవిధంగా రూ.128 కోట్లతో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద సుమారు 5,000 కిలోమీటర్లు పూర్తిచేయటం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద రూ.664 కోట్లతో సుమారు 7,000 కిలోమీటర్లు పూర్తిచేయటం జరిగింది. గౌరవసభ్యులు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద ఈ టేకెన్ ఓవర్ రోడ్లు తీసుకుంటారా అని అడిగారు. ఈ విషయమై కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించటం జరిగింది. వారు ఒకే డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూట్ చేయాలనే నిబంధన విధించారు. టేకెన్ ఓవర్ అయినా సరే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద వస్తే మీరు ప్రపోజల్స్ పంపించండి. ఆర్ అండి బి రోడ్డు అయినప్పటికీ పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌తో ఎగ్జిక్యూట్ చేయించి మెయింటెనెన్స్ మేము చేసుకుంటామంటే వారు ఒప్పుకోవటం జరిగింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నార్మ్స్ క్రింద ఆర్ అండ్ బి టేకెన్ ఓవర్ రోడ్లు ఏవైనా వస్తే గౌరవసభ్యులు ప్రపోజల్స్ పంపిస్తే తప్పకుండా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద వాటిని టేకప్ చేస్తాము. అదేవిధంగా నాబార్డ్ లోన్ కాంపొనెంట్ పెంచమని అడిగారు. సంవత్సరానికి రూ.300 కోట్లు ఇవ్వటానికి వారు ఒప్పుకున్నారు. ఈ సంవత్సరం ఇచ్చారు. రాబోయే సంవత్సరాలలో రూ.1000 కోట్లు నాబార్డ్‌నుండి, రూ.500 కోట్లు మార్కెటింగ్ ఫండ్‌నుండి తీసుకుంటాము. వరల్డ్‌బ్యాంక్‌కు కూడా ఒక ప్రాజెక్ట్ తయారుచేసి పంపించాము. అది కూడా వస్తే రాబోయే మూడు సంవత్సరాల్లో 20,000 కిలోమీటర్లు పూర్తిచేయటం జరుగుతుంది.

## శంషాబాద్, జహంగీర్ పీర్ దర్గావద్ద భక్తులకు సదుపాయాలు

ప్రశ్న సంఖ్య.70 (6988)

డా. పి. శంకరరావు(షాద్‌నగర్) - గౌరవనీయులైన ఉన్నతవిద్య, మైనారిటీ సంక్షేమశాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) షాద్‌నగర్ నియోజకవర్గంలోని శంషాబాద్‌వద్దగల జహంగీర్ పీర్ దర్గాను అన్ని వర్గాలకు చెందిన వేలాదిమంది భక్తులు దర్శించి పూజిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) కనీస సదుపాయాలైన త్రాగునీరు, షెల్టర్లు, మరుగుదొడ్లు, బస్సు షెల్టర్లు, రోడ్డు మొదలైనవి లభ్యంగా లేవన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటున్నదా?

**ఉన్నతవిద్య, మైనారిటీ సంక్షేమశాఖామంత్రి (శ్రీ ఎస్.ఎమ్‌డి. ఫరూఖ్):**

అ) అవునండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. పి. శంకరరావు: అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెప్పేప్పుడు మొదటి ప్రశ్నకు "Yes" అన్నారు. రెండవదానికి సమాధానమిస్తూ "No" అని చెప్పారు. ఇది చాలా బాధాకరమైన విషయం. భగవంతున్ని సేవించుకునే భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం అడిగినప్పుడు "No" అనే పదం ఈ సభలో చెప్పటం మంచిది కాదు. వారెప్పుడైనా జహంగీర్ పీర్ దర్గాను విజిట్ చేశారా? వారు గతంలో కూడా మంత్రిగా ఉన్నారు. ఈ దర్గా నంద్యాల వెళ్లే దారిలోనే హైదరాబాద్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ దర్గా సుమారు 500 సంవత్సరాల పురాతనమైనది. సౌత్ ఇండియాలోనే చాలా ప్రముఖమైన దర్గా ఇది. దేవేందర్‌గౌడ్‌గారు, జనార్దనరెడ్డిగారు, రాములుగారు, న్యాయశాఖామంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు. వారినైనా అడగండి. అతి పురాతనమైన, ప్రాముఖ్యత కలిగిన దర్గా ఇది. మంగళవారం, గురువారం, శుక్రవారం, ఆదివారం రోజులలో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలనుండి, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంనుండి వేలాదిమంది యాత్రికులు ఇక్కడకు వస్తారు. ఇక్కడకు మహిళలుకూడా వేల సంఖ్యలో వస్తూ ఉంటారు. అక్కడ సరైన సివిక్ ఎమినిటీస్ లేవు. మహిళలు స్నానం చేసేందుకు ప్రత్యేకంగా బాత్రూమ్‌లు లేవు. అక్కడ గతంలో త్రాగునీటి కోసం వందల సంవత్సరాల పురాతనమైన ఒక చెరువు ఉండేది. 10 సంవత్సరాల క్రితం అది పూర్తిగా ఎండిపోవటంవల్ల అక్కడ త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నది. స్ట్రీట్‌లైట్స్ లేవు. మినిమమ్ సౌకర్యాలు లేవు. ఆ ప్రాంతానికి సుమారు రూ.50 లక్షల ఆదాయం వస్తోంది. మంత్రిగారిని ప్రత్యేకంగా కోరేదేమంటే వక్ఫ్‌బోర్డ్ యాక్ట్ ప్రకారం అక్కడ వచ్చిన ఇన్‌కం ఖర్చుపెట్టాలి. అక్కడ ఐ.టి.ఐ. కావాలని ఎప్పటినుండో అడుగుతున్నాము. మహబూబ్‌నగర్‌లోని ఐ.టి.ఐ.లో పాత సబ్జెక్ట్‌లే కొనసాగుతున్నాయి. ఇది హైటెక్ యుగము. షాద్‌నగర్ హెడ్‌క్వార్టర్స్‌లో జహంగీర్‌పేటవద్ద ఐ.టి.ఐ. స్థాపించాలి. అక్కడ ముతవల్లీ షేర్ ఇవ్వకుండా కాంట్రాక్టర్ మొత్తం తీసుకువెళ్లిపోతున్నాడు. దర్శనానికి వెళ్లే యాత్రికులు హుండీలో పైసలు వేస్తే తప్ప దర్శనం చేసుకోనీయటంలేదు. బోర్డు అధికారులు కొల్యూడ్ అయి ఇది చేస్తున్నారు. అందువల్ల వచ్చే పిలిగ్రిమ్స్ సంఖ్య చాలావరకు తగ్గిపోయింది. గతంలో వేలాదిమంది వచ్చేవారు. ఇది వాస్తవమా, కాదా చెప్పమనండి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: మేడమ్ స్పీకర్, కనీస సదుపాయాలగురించి గౌరవసభ్యులు మొదటి ప్రశ్న అడిగారు. అన్ని కులాలకు, మతాలకు అతీతంగా భక్తాగ్రేసరులు అందరూ అక్కడకు రావటం జరుగుతోంది. కనీస అవసరాలైన త్రాగునీరు, షెల్టర్, మరుగుదొడ్లు, బస్సు షెల్టర్, రోడ్లు లేవని వారు చెప్పటం జరిగింది. నేను దానికి ''లేదండీ'' అని సమాధానం చెప్పటం జరిగింది. నేను ఫోటోగ్రాఫ్స్‌తో సహా తీసుకువచ్చాను. అన్ని ఫోటోగ్రాఫ్స్ నావద్ద ఉన్నాయి, కావాలంటే పంపిస్తాను. త్రాగునీటి ట్యాంకర్స్, ఓవర్‌హెడ్ ట్యాంకర్స్, సంప్, మరుగుదొడ్లు, బస్ షెల్టర్, రోడ్లువంటి సకల సౌకర్యాలు అక్కడ ఉన్నాయి. అక్కడ లేనివి ఏవైనా ఉంటే అడగండి. మీరు చెప్పినట్లుగా ప్రొవైడ్‌చేయటానికి ప్రయత్నిస్తాను. నావద్ద ఫోటోగ్రాఫ్స్ కూడా ఉన్నాయి, కావాలంటే చూసుకోండి.

## ఎన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయ హెడ్‌క్వార్టర్‌ను విజయవాడనుండి తరలించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.70–ఎ (7630–వై)

సర్వశ్రీ డి. ఉమామహేశ్వరరావు, కె. వెంకటరావు, డి. శివరాం(కందుకూరు), కె. రేవతీపతి (టెక్కలి)– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఎన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయ ప్రధాన కార్యస్థానాన్ని విజయవాడనుండి మార్చే ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దానికిగల కారణాలు ఏమిటి?
ఇ) ప్రభుత్వం సంబంధిత ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తీసుకుందా?

**వైద్య, ఆరోగ్యశాఖామంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, 1986వ సంవత్సరంలో స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు దేశంలో ఎక్కడాలేనివిధంగా వైద్య విశ్వవిద్యాలయాన్ని విజయవాడలో ప్రారంభించటం జరిగింది. దీనిని ఆదర్శంగా తీసుకుని కర్ణాటక, తమిళనాడులు కూడా ఆవిధంగా వెళ్లటం జరిగింది. యూనివర్సిటీని మంచి ఉద్దేశ్యంతో నెలకొల్పినప్పటికీ నెలకు 25 రోజులు వి.సి.గారు హైదరాబాద్‌లోని క్యాంప్ ఆఫీస్‌లో ఉండి ఎంతో ముఖ్యమైన ఎమ్.బి.బి.ఎస్. కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా గత 5 సంవత్సరాలుగా యూనివర్సిటీలో జరపకుండా హైదరాబాద్‌లోనే జరుపుతున్నారు. యూనివర్సిటీని హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అటు ప్రజల్లోను, నాయకుల్లోను అనుమానాలు ఉన్నాయి. రామారావుగారి మరణానంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతిలోని స్విమ్స్‌ల మాదిరిగా ఎన్.టి.ఆర్. యూనివర్సిటీకి అనుబంధంగా ఒక సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌ను ఏర్పాటుచేయాలనే ఆలోచన వచ్చింది. 1989, 1994 సంవత్సరాల్లో ఆ ఆలోచనను మానుకొని దానిని వేరే ప్రాంతానికి మార్చటం జరిగింది. విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో ఈనాడు సామాన్య ప్రజానీకం చాలా ఇబ్బందులుపడుతున్నారు. స్పెషలైజ్డ్ డాక్టర్స్ లేనందున, బెడ్ స్ట్రెంత్ లేనందున ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. అటువంటి అనుమానాలు ప్రజలకు తొలగించేవిధంగా మీవద్దనుండి స్పష్టమైన సమాధానం కోరుతున్నాను.

ఉ. 9.50

అదే విధంగా స్వర్గీయ ఎన్.టి. రామారావు గారిని అన్ని పార్టీల వారు అభిమానిస్తుంటారు. విజయవాడలో, కోస్తా ఆంధ్రలో మా అందరి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను యూనివర్సిటీకి అనుబంధంగా యు.జి.సి. గ్రాంట్స్ నుంచి గాని, ఐ.ఎం .ఏ. నుంచి గాని ఇంటర్నేషనల్ ఫండ్స్ వచ్చే అవకాశం వుంది కనుక ఆ రకంగా యిస్తారా?

యన్.టి. రామారావు గారి పేరున సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను వెంటనే ప్రారంభించాలనే ఆలోచన మీకు వుందా అని సంబంధిత మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

డా.డి. శివరాం : మేడమ్ స్పీకర్, మంత్రిగారు లేదండి, ఉత్పన్నం కాదండి, ఉత్పన్నం కాదండి అని చెప్పారు. మాకు వున్న సమాచారం ప్రకారం ఇవన్నీ కూడా ఒకప్పుడు యూనివర్సిటీలో డిస్కషన్‌కు రావడం జరిగింది. ఇప్పుడే సోదర ఎం .ఎల్.ఏ. గారు ప్రస్తావించినట్లుగా పేరుకైతే యూనివర్సిటీ అక్కడ వుందిగాని అడ్మినిస్ట్రేషన్ మాత్రం ఇక్కడే జరుగుతుంది. కారణాలు మాత్రం తెలియదు. ఇక్కడ క్యాంపస్ ఆఫీసు పెట్టుకొని అక్కడి స్టాఫ్ అంతా నెలల తరబడి ఇక్కడవుంటూ వాళ్లకు టి.ఏ, డి.ఏ.లు ఇవ్వడానికే డబ్బంతా సరిపోతుంది. ఈ విధంగా స్లోపాయిజన్ యిచ్చి స్లోగా చంపే విధంగా ఆ యూనివర్సిటీని కిల్ చేయడం కోసం ప్రయత్నాలు చేయడం వాస్తవమేనా? రెండవది. ఇప్పుడు యూనివర్సిటీకి అనుబంధంగా వుండేది ఆ కాలేజి . మెడికల్ కాలేజి మరియు మెడికల్ హాస్పిటల్‌లో, అక్కడి గవర్నమెంటు హాస్పిటల్‌లో గవర్నమెంటు సూపర్‌విజన్ చేస్తుంది. ప్రైవేటు కాలేజీలకు ఐ.ఎం .సి. రూల్స్‌కు అనుగుణంగా మినిమమ్ 750 బెడ్స్ కావాలనేటటువంటి మాట వాస్తవం కాదా? యూనివర్సిటీకి అనుబంధంగా వున్న విజయవాడ మెడికల్ కాలేజీకి ప్రస్తుతం 530 బెడ్స్ మాత్రమే వున్న మాట వాస్తవమా, కాదా? ఈ పద్ధతిలో చేస్తే ఐ.ఎం .సి. దానిని ఎందువల్ల డీగ్రేడ్ చేయకుండా వుంటుంది. యూనివర్సిటీకి అనుబంధంగా వున్న హాస్పిటలే అలా వుంటే దయయుంచి దానిని ఏమి చేయాలని ఆ యూనివర్సిటీ భావిస్తుంది. మేడం దయచేసి one more question మీద్వారా అడుగుతున్నాను. యూనివర్సిటీకి అనుబంధంగా ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టాలని కూడా ఆనాడు అన్నారు. దానిని కూడా క్యాన్సిల్ చేశారు. ఈ పద్ధతిలో యూనివర్సిటీకి నిర్ద్వంద్వంగా మంత్రిగారి నుంచి స్పెసిఫిక్‌గా స్టేట్‌మెంటు కావాలి. వాళ్లు ఎవరెన్ని మాట్లాడినా యూనివర్సిటీని అక్కడి నుంచి జరపటం కాదని యూనివర్సిటీ బాడీస్‌లో డిస్కషన్ వచ్చింది. తరువాత ఎం .బి.బి.యస్. సెలక్షన్స్‌కు కూడా యూనివర్సిటీ అక్కడ వుంటే ఇక్కడ హైదరాబాదులో కూర్చొని చేయవలసిన అవసరం ఏమిటి? అక్కడ వున్న స్టాఫ్ అందరినీ తీసుకువచ్చి ఇక్కడ నెలల తరబడి పెట్టి, వాళ్లందరికి ఖర్చు పెట్టవలసిన అవసరం ఏమిటి? దీని గురించి మంత్రిగారు క్లియర్‌కట్‌గా చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు : అధ్యక్షా, యన్.టి.ఆర్ . యూనివర్సిటీ 1986లో విజయవాడలో పెట్టడం జరిగింది. దీని గురించి ఇటీవల దక్కన్ క్రానికల్‌లో likely to be shifted అని ఒక ఆర్టికల్ రాశారు. విజయవాడ తీరప్రాంతంలోని జిల్లాలకు అన్నిటికీ కూడా ఒక కూడలి. అందుకని ఆ రోజున కూడా ఆలోచించి 1986లో విజయవాడలో యన్.టి.ఆర్. యూనివర్సిటీ పెట్టడం జరిగింది. దానిని యింకా మనం కావలసినవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అన్నీ యిచ్చి అభివృద్ధి పరచవలసిన పరిస్థితి వుంది. దీనిని షిఫ్ట్ చేస్తున్నారనే అభిప్రాయం ఆ ప్రాంత ప్రజలలో వుంది. అటువంటిది రాకుండా తొలగిపోవాలి. ఆ విధంగా మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా నిర్ణయం తీసుకోవాలి. అదే విధంగా ఇక్కడి యూనివర్సిటీతోబాటుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేసి, ఆప్రాంత ప్రయోజనాల కోసం, కోస్తా ప్రాంత జిల్లాల కోసం విజయవాడలో దీనిని అభివృద్ధి పరిచేందుకు ఆలోచన చేయాలని మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కూడా తమద్వారా కోరుతున్నాను.

డా.కె. రేవతిపతి : రెస్పెక్టెడ్ మేడం స్పీకర్, యన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ నుంచి షిఫ్ట్ చేయడంలేదని గౌరవ మంత్రివర్యులుగారు చెప్పారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. 1985లో మేము విజయవాడలో హౌస్‌సర్జన్ చేసినప్పటినుంచి కూడా అక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్టార్ట్ చేస్తారని మేము వింటున్నాము. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగారు అయిన తరువాత It is a new era and a revolution in medical field. మెడికల్ హాస్పిటల్స్‌ని ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. అదే విధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను కూడా విజయవాడ, వరంగల్ మరియు విశాఖపట్టణంలలో ఎస్టాబ్లిష్ చేయాలని ఒక ఆలోచన వుంది. అది వీలైనంత త్వరలో కార్యరూపం దాల్చేటట్లు చర్యలు తీసుకోమని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారిని, వైద్య శాఖామాత్యులను నేను కోరుతున్నాను. ఈ రోజు నాన్-మెడికల్

యూనివర్సిటీలు ఏవైతే వున్నాయో, యూనివర్సిటీ గ్రాంట్స్ అనేవి శాలరీస్ రియమ్‌బర్స్‌మెంట్ కాని, ఎస్టాబ్లిష్‌మెంట్ ఫర్ ది లాబొరేటరీస్ అండ్ లైబ్రరీస్‌కి వస్తున్నాయి. మెడికల్ కాలేజీలకు లాబొరేటరీస్, లైబ్రరీస్ చాలా ఎక్కువ అవసరం . కాబట్టి ఏదైనా మెడికల్ గ్రాంట్స్ కమీషన్ ఏర్పాటుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిందా, కేంద్ర ప్రభుత్వానికి ఇంతవరకు వాటిని పంపించిందా? పంపించే ఆలోచన ఏమైనా వుందా? తగు చర్యలు తీసుకుంటున్నారా అని మంత్రివర్యులను మీద్వారా అడుగుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, యన్.టి.ఆర్ . యూనివర్సిటీ దేశంలో మొట్టమొదటిసారిగా 1986వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రిగారు, గౌరవనీయులు, స్వర్గీయ యన్.టి.ఆర్.గారి పట్టుదలతో, ప్రయత్నంతో విజయవాడలో ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు దేశంలో ప్రత్యేకంగా హెల్త్ యూనివర్సిటీ చేయాలని కర్నాటక రాష్ట్రంలో ప్రయత్నం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడంతో సాధ్యం కాలేదు. అలాంటి సమయంలో యన్.టి.ఆర్.గారు చేసిన కృషి ఫలితంగా దేశంలో మొట్టమొదటి హెల్త్ యూనివర్సిటీ వైజాగ్‌లో ప్రారంభించడం జరిగింది. తరువాతనే కర్నాటక, తమిళనాడు, హర్యానా, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాలలో కూడా హెల్త్ యూనివర్సిటీలు వచ్చినవి. దీని తరువాత అంతవరకు అనేక యూనివర్సిటీలలో అనుబంధంగా వున్న మెడికల్‌కాలేజీలు అన్నీ ఇండియన్ మెడిసిన్‌తో సహా, డెంటల్ కాలేజీలతో సహా అన్నీ ఒక ఛత్రం క్రిందకు రావడం జరిగింది. వాటికి అడ్మిషన్స్ కాని, ఎగ్జామినేషన్స్ గాని లేదా కర్రికులమ్ గాని, సిలబస్‌కాని అన్నీకూడా పర్యవేక్షణ ఈ హెల్త్ యూనివర్సిటీ క్రింద జరుగుతుంది. గౌరవసభ్యులు ఉమామహేశ్వరరావు గారు చెప్పారు. వైస్-ఛాన్స్‌లర్ గారు 25 రోజులు అక్కడ వుండడం లేదు. వారు వారంలో రెండు రోజులు అక్కడ తప్పకుండా వుంటున్నారు. అయితే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు కన్వేయన్స్ కోసం క్యాంపు ఆఫీసు ఇక్కడ O/o. Director of Medical Educationలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు వుండడం వల్ల, కొంతకాలం ఇక్కడ వుంటున్నారు. అవసరం వచ్చినపుడు యూనివర్సిటీ క్యాంపస్‌లోనే వుండి విధి నిర్వహణ చేస్తున్నారు. అవసరం వస్తే యింకా ఎక్కువ రోజులు యూనివర్సిటీ క్యాంపస్‌లో వుండడానికి కూడా మేము సూచన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా అడ్మిషన్స్ కౌన్సిలింగ్‌కు సంబంధించి యమ్.బి.బి.యస్., బి.డి.యస్., ఇంటర్వ్యూలన్నీ హైదరాబాదులో జరుగుతున్నాయనే మాట వాస్తవం . ఇది నేషనల్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్ వారి సూచన మేరకు ఇక్కడ జరుగుతున్నాయి. ఎందుకంటే ఈ కౌన్సిలింగ్‌లో కంప్యూటరైజేషన్‌లో ఫర్‌ఫెక్షన్ కోసం ఇక్కడ లోటుపాట్లుగాని, పొరపాట్లుగాని జరగకుండా వుండేందు కోసం ఇక్కడ జరుగుతున్నాయి. ఇండియన్ మెడిసిన్‌కి సంబంధించి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి అడ్మిషన్స్ కాని, ఫిజియోథెరపీకి సంబంధించి కాని అన్నీ కూడా విజయవాడ హెల్త్ యూనివర్సిటీ క్యాంపు ఆఫీసులో జరుగుతున్నాయని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గురించి చెప్పారు. ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడలో అంతకు ముందు వున్నటువంటి హాస్పిటల్ యిరుగ్గా వుండడం వల్ల, ఎక్స్‌పాన్షన్‌కు అవకాశం లేకపోవడం వల్ల రూ.6 కోట్లతో సిద్దార్థ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో ఈ కొత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అక్కడ వుండి అన్ని ఫెసిలిటీస్‌తో, ఎక్విప్‌మెంటుతో అక్కడ నూతనంగా నిర్మాణం చేయడం జరుగుతుంది. కేవలం అపోహ మాత్రమే ఇది. యన్.టి.ఆర్ . యూనివర్సిటీ పెట్టేటప్పుడు తాత్కాలికంగా అప్పుడు సిద్దార్థ మెడికల్ కాలేజీకి సంబంధించిన బిల్డింగ్స్‌లో పెట్టారు. తరువాత సిద్దార్థ హాస్పిటల్స్‌కు సంబంధించినటువంటి బిల్డింగ్స్ కట్టడం వలన దానిలో రెండు రోజుల క్రితం ఈ కార్యాలయాన్ని సిద్దార్థ హాస్పిటల్ ప్రెమిసెస్‌లో పెట్టడం జరిగింది. అయితే మీరు అనుకున్నదేమిటంటే హాస్పిటల్ బిల్డింగ్స్‌లో యూనివర్సిటీ క్యాంపస్‌గాని, కార్యాలయంగాని వుండడం బాగుండదు. కాబట్టి అన్ని వసతులతో మోడ్రన్ ఆఫీసుగా యూనివర్సిటీలో ఒక కార్యాలయాన్ని అదే క్యాంపస్‌లో కొత్త భవనాన్ని నిర్మాణం చేసుకొని పెట్టమంటే దానిని ఆలోచిస్తామన్నారు.
ఉ. 10.00

డా. కోడెల శివప్రసాద రావు : అధ్యక్షా, ఇది యూనివర్సిటీ స్టాఫ్ పనిచేయడం కోసం సౌకర్యాలు కలిగిన బిల్డింగ్స్ కోసం మాత్రమే ఆఫీసు పక్కకు జరిపి అదే క్యాంపస్‌లో కొత్త భవనాన్ని నిర్మాణం చేయాలని ఆలోచన కాని, అక్కడ నుండి షిఫ్ట్

చేయాలనే ఆలోచన కాని మాకు లేదు. ఈ విషయంలో పేపర్లలో వచ్చిన వార్తలు కాని గౌరవసభ్యులు శివరాం గారికి అందినటువంటి సమాచారం కేవలం అపోహలని తెలియజేస్తున్నాను. అదే విధంగా రేవతిపతి గారు మెడికల్ కాలేజీలకు సంబంధించి కాని కొత్త కోర్సెస్ గాని ల్యాబరేటరీలకు, లైబ్రరీలకు సంబంధించి వి.జి.సి ఏ విధంగా ఉందో ఆ విధంగా కొత్తగా హెల్త్ గ్రాంట్స్ కమీషన్, పెట్టాలనే ప్రతిపాదన ఇంతకు ముందు ఉన్నప్పటికీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కార్యరూపం దాల్చలేదు. అయితే, పెడితే మంచిదని నా అభిప్రాయం . ఈ విధంగా ఈ హెల్త్ యూనివర్సిటీ కార్యాలయాన్ని విజయవాడ నుండి తరలించే ఆలోచన మాత్రం ఏమి లేదని స్పష్టంగా మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## మార్కెట్ యార్డులలోని చెత్తను తొలగించు కాంట్రాక్టును ఇచ్చుటలో అవకతవకలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 70- బి (7630 - ఒ )

సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట), కె. సత్యనారాయణ, కె.లక్ష్మణ్, కె. శ్రీనివాస రావు(విజయవాడ), ఎం . ధర్మారావు(హనుమకొండ), కె. హరిబాబు, ఎం.ఏ.వేము, ఎం .ఎస్.పార్థ సారథి(కదిరి) – గౌరవనీయులైన మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) గడ్డి అన్నారం, గుడి మల్కాపూర్, మహబూబ్ మాన్షన్, ఎల్.బి. నగర్ మార్కెట్ యార్డులలో గడ్డి అన్నారం మార్కెట్ యార్డుకు తూర్పు దిక్కున గల ఖాళీ భూమికి సంబంధించి గార్బేజీ క్లీనింగ్ కాంట్రాక్టును, ప్రభుత్వ నిబంధనలను, సక్రమ టెండరు ప్రక్రియలను పాటించకుండా అప్పగించిన విషయం వాస్తవమేనా?

ఆ ) హైదరాబాదులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్సన్ - ఇన్‌చార్జి పై అంశాలలో అనేక అవకతవకలకు పాల్పడిన విషయం వాస్తవమేనా?

ఇ ) మార్కెట్ రుసుంలను సక్రమంగా వసూలు చేయకపోవడం మూలంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోయిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి ( డి. ఆంజనేయులు ):**

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ ) లేదండీ

ఈ )    ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, " అ " ప్రశ్నకు సమాధానం జవాబు లేదని చెప్పారు. మంత్రి గారిని నేను అడుగుతున్నదేమిటంటే, ఇక్కడ గడ్డి అన్నారం, మహబూబ్ మాన్షన్, ఎల్.బి. నగర్, గుడి మల్కాపూర్ మార్కెట్లలో క్లీనింగ్ కోసం మనము అత్యధిక కాంట్రాక్ట్ అమౌంట్ పే చేస్తున్నాము. అదే రకంగా విజయవాడలో మార్కెట్ కమిటీకే డబ్బులు ఇచ్చి వాళ్లు తెసుకెళ్తున్నారు. ఇది వాస్తవం కాదా? ఒక దగ్గర డబ్బులు ఇచ్చి తీసుకెళ్తుంటే మనమేమో ఇక్కడ ఉల్టా డబ్బులు ఇచ్చి క్లీన్ చేయించుకుంటున్నాము. దాని వల్ల మార్కెట్ కమిటీకి నష్టం రాదా? అదే రకంగా ఇంతకు ముందు సిమెంట్ రోడ్లు లేనప్పుడు కాంట్రాక్ట్ అమౌంట్ నిర్ణయం చేశాము. అది నెల రోజులకు నిర్ణయం చేసి తరువాత కంటిన్యూగా ఇస్తూ వెళ్తున్నాము. ఇప్పుడు సి.సి రోడ్లు వచ్చినతరువాత ఈ కాంట్రాక్ట్ అమౌంట్ తగ్గాలన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, వస్తే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నారు? రైతులకు నష్టం చేసేటువంటి కార్యక్రమాలు అనేకం, చేస్తున్నారు. ఉదాహరణకు మహబూబ్ మాన్షన్ లో రైతులు తీసుకొచ్చినటువంటి అమౌంట్ చిట్టీలలో రాయడం లేదు. ఒక వైపు కమర్షియల్ టాక్స్ ఎగ్గొడుతున్నారు, మార్కెట్ కమిటీ ఫీజ్ ఎగ్గొడుతున్నారు. దీనికి సంబంధించిన విజిలెన్స్ కమిటీ ఏమైనా రిపోర్ట్ ఇచ్చిందా, దాని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది, ఆ విజిలెన్స్ కమిటీ రిపోర్ట్ను ఇక్కడ సభ ముందు ఉంచుతారా? అదే రకంగా క్లీనింగ్ కాంట్రాక్ట్స్ కాని మెయిన్‌టనెన్స్ కాని ఒక సంవత్సరానికే ఉండాలనే విషయాన్ని అత్యధిక కాలం పొడిగిస్తూ వస్తున్నారు. దీనిని క్యాన్సిల్ చేయమని డైరెక్టరు గారు ఇన్‌స్ట్రక్షన్స్ ఏమైనా ఇచ్చారా, దానిని ఎందుకు ఫాలో కాలేదు? అదే రకంగా మిగతా మార్కెట్స్ ఏవైతే దేశంలో ఉన్నాయో, వాటిలో ఏ రకమైన పద్ధతి అవలంబిస్తున్నారో, మన దగ్గర ఇంతకు ముందు గడ్డి అన్నారం ఇంతకు ముందు క్లీనింగ్ సక్రమంగా లేకపోవడం వల్ల రెండు సార్లు ఫైరింగ్ జరిగిన విషయం ప్రభుత్వ దృష్టిలోకి వచ్చిందా, వస్తే దాని నుండి ఏ రకమైన చర్య తీసుకున్నారు? ఒపెన్ ప్లేసెస్ ఏవైతే ఉన్నాయో, అక్కడ టెంపరరీ షెడ్స్ వేయడానికి మీరు పర్మిషన్ ఇస్తున్నారు. ఈ పర్మిషన్ వలన షెడ్స్ వేసుకోవడం వల్ల ఇతర రైతులను అక్కడికి రానివ్వడం లేదని, దీనిని అరకట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా, లేదా ప్రభుత్వమే షెడ్స్ వేసి రైతులకు సరైన అవకాశాలు కల్పించడానికి ఏమి చేస్తున్నారు.

శ్రీ డి. ఆంజనేయులు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన దానికి సమాధానం ఏమిటంటే, హైదరాబాదు మార్కెట్ పరధిలో నాలుగు మార్కెలు నడుస్తున్నాయి. అవి మహబూబ్ మాన్షన్ మార్కెట్, గడ్డి అన్నారం పళ్ల మార్కెట్, గుడి మల్కాపూర్ కూరగాయల మార్కెట్ మరియు ఎల్.బి. నగర్ కూరగాయల మార్కెట్. ఈ నాలుగు మార్కెట్లు హైదరాబాద్ కమిటీకి సంబంధించి నడుస్తున్నాయి. ఈ మార్కెట్ యార్డ్‌లో ప్రతిరోజు వేల సంఖ్యలో రైతులు, కొనుగోలుదారులు, వినియోగదారులు రావడం జరుగుతుంది. ఇవి పరిశుభ్రంగా ఉండడానికి క్లీనింగ్ చేయడానికి టెండర్లు పెట్టడం జరుగుతుంది. ఆ టెండర్లను పత్రికలకిచ్చి దాని మీద ఎవరైతే తక్కువ వేస్తారో వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది. ఈ టెండర్లలో గడ్డి అన్నారం మార్కెటును శ్రీ కె. రవీందర్ రెడ్డి గారికి 1,68,489 రూపాయలతో ఇవ్వడం జరిగింది. ఈ కాంట్రాక్ట్ 2.5.03 నాటికి ముగుస్తుంది. అదే విధంగా మహబూబ్ మాన్షన్‌లో సాయిరాం కన్స్‌ట్రక్షన్ కంపెనీ వారికి 39,816 రూపాయలకు ఇవ్వడం జరిగింది అది కూడా ఈ నెలతో పూర్తవుతుంది. గుడి మల్కాపూర్‌లో సాయిరాం కన్‌స్ట్రక్షన్స్ వారికి 7,200 చొప్పున ఇవ్వడం జరిగింది, అది కూడా ఈ నెలతో పూర్తవుతుంది. అదే మాదిరిగా ఎల్.బి. నగర్ మార్కెట్ శ్రీ యం . ప్రశాంత్ రెడ్డి గారికి 13,440 రూపాయలకు ఇవ్వడం ఇరిగింది, అది కూడా ఈ నెలకు పూర్తవుతుంది.

అధ్యక్షా, ఇప్పుడు ప్రత్యేకంగా మేము ఈ మధ్యన ఒక నిర్ణయం తీసుకోవాలని అనుకున్నాము. రోజుకు ఎంత అవుతుంది, దీనిని తక్కువ ఖర్చుతో కావడానికి ఫ్యూచర్‌లో టెండర్ల మీద కాకుండా టన్నుల మీదుగా, టన్నుకు ఇంతని మామూలుగా అంచనా వేసి ఆ ప్రకారంగా ఇవ్వాలని, ఫైనల్‌గా ఇప్పుడు టెండర్లు కూడా పిలవ లేదు. విజయవాడలో ఊరికే తీసుకెళ్తున్నారని, ఇక్కడ ఎందుకని అలా చేయడం లేదని గౌరవసభ్యులు అడుగుతున్నారు, కొంతమంది రైతులు కూడా అడుగుతున్నారు. వాళ్ల

ట్రాన్స్‌పోర్ట్ ఖర్చుతో తీసుకెళ్లే పని  అయితే మేము కూడా ఉచితంగా వాళ్లకు ఇవ్వడానికి రెడీగా ఉన్నాము. అటువంటి రైతులు ఇక్కడికి ఎక్కువగా రానందువల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. విజయవాడలో పక్కన ఉన్న రైతులు కొందరు వచ్చి తీసుకుంటున్నారు కాబట్టి అక్కడ ఖర్చు లేకుండా పోతుంది. మేము కూడా, రైతులకు ఇస్తే మంచిదని, రైతులు తీసుకెళ్లగలిగితే వాళ్లకు ఇవ్వడానికి రెడిగా వున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు మేము అడగనిని చాలా చెప్పారు. అక్కడ ఒపెన్ ప్లేస్ ఉంది. ఆ ప్లేస్‌లో చాలా మంది వాళ్ల ఇష్టం వచ్చినట్లు షెడ్స్ వేసుకొని, రైతులు బయటకు వెళ్లి వచ్చేలోపు, వాళ్లు first come first serve అని ఎక్కడ ప్లేస్ దొరికితే అక్కడ వేసుకుంటారు. ఆ రకంగా వీరు షెడ్స్ వేసుకొని అంతా ప్రయివేట్ ప్రాపరిటీ లాగ చేస్తున్నారు. పోని, ప్రయివేట్ ప్రాపరిటీ క్రింద లీజ్‌కి ఇచ్చారనుకుంటే ఆ రకంగా ఇవ్వలేదు. ఒపెన్ ప్లేసెస్‌లో చాలా లారీలు ఉన్నాయి కాబట్టి అలవ్ చేస్తున్నామంటున్నారు. మీకు ఏమైనా పద్ధతి ఉందా?
ఉ.10.10

మీకు ఏమైనా పద్ధతి వుందా? కన్‌స్ట్రక్షన్ చేసుకున్నవారు లారీలు పెట్టుకున్నారు . రైతులు పెట్టుకోవడానికి ఎలా చేయడం లేదు . కొంతమందికి మాత్రమే షెడ్లు వేసుకున్నవారికే ఇచ్చే సిస్టిమ్ సరైంది కాదు . మార్కెట్ కమిటి అక్రమ మార్గాలు అవలంభిస్తున్నారు.. మహబుబ్‌మాన్‌షన్‌లో ఎవరు అయితే పాట పాడతారో సరిగా వ్రాయడం లేదు . రైతులను మోసం చేస్తున్నారు . పాటపాడిన చీటీలు వ్రాయడం లేదు . కమ్మర్షియల్ టాక్సెస్, మార్కెటింగు కమిటిలను మోసం చేస్తున్నారు . వారిపై ఏమి చర్య తీసుకున్నారు . రు . 76 కోట్లు ఎగగొడుతున్నారు . పేపరులో వచ్చింది . విజిలెన్సు కమిటి రిపోర్టు ఇచ్చింది . దాని గురించి సమాధానం లేదు .

శ్రీ డి . ఆంజనేయులు :- ఓపెన్ ప్లేసులో రైతులకు ఇబ్బంధి కలుగకుండా, వారె స్వంత షెడ్డులను తీసుకుని ఫ్రూట్స్ పెట్టుకునే సంప్రదాయం రాష్ట్రం అంతటా కూడా వుంది . ఇక్కడ కూడా టెంపరరిగా షెడ్లు వేసుకోవడం లేకపోతే, ఆ ఫ్రూట్స్ ఎండకు దెబ్బతిని, చెడిపోతాయి . కాబట్టి, ఉచితంగా ఆయార్డులో సౌకర్యం కల్పిస్తున్నాము . ఇప్పుడు కూడా పర్మనెంటుగా సౌకర్యము ఏర్పాటు చేస్తున్నాము . అందుకు కొన్ని షెడ్లు మార్కెట్ కమిటి కట్టడం కూడా జరుగుతున్నది . ఆ ఓపెన్ ప్లేసు అందుకు ఇవ్వకతప్పదు . ఓపెన్‌గా షెడ్లు వేసుకుని చెడిపోకుండా పెట్టుకుంటారు . జనరల్‌గా రాష్ట్రం అంతటా అదే పద్ధతిలో నడుస్తున్నది . గౌరవసభ్యులు ఏదో చెప్పారు . స్పెసిఫిక్‌గా ఎక్కడ ఏమి జరిగిందో చెప్పితే రిప్లయి ఇస్తాను . హైదరాబాదులో ఒక మంచి సెక్రటరిని వేయాలని ప్రయత్నిస్తున్నాము . ఇప్పటివరకు ఆదాయం 10 కోట్లు వచ్చింది . మూడు సంవత్సరాల క్రితం రు . 5 కోట్లు చిల్లర వుంది . 2001 సంవత్సరంలో 5 కోట్ల 80 లక్షలు, 2002లో 6 కోట్ల 7 లక్షలు, 2003 నాటికి ఖచ్చితంగా ........ మీరు ఆదాయంతగ్గుతున్నది అంటున్నారు కాబట్టి చెప్పుతున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- విజిలెన్సు రిపోర్టు గురించి చెప్పండి? .....

శ్రీ డి . ఆంజనేయులు :- విజిలెన్సు రిపోర్టును తమకు సెపరేట్‌గా పంపిస్తాను .

SRI N.INDRASENA REDDY: Is it relevant? మంత్రిగారు దీనికి సంబంధించిన విషయాలు మాట్లాడినప్పుడు వారు చెప్పారు . ఎగ్రికల్చరు మార్కెటింగు కమిటి ఫీజు ఎగగొడుతున్నారు . విజిలెన్సు రిపోర్టు ఏమైనా వచ్చిందా అంటె, చెప్పడం లేదు . దాని గురించి తెలియకపోతే ఎట్లా? ఓపెన్ ప్లేసు వుందా లేదా, రైతులకు ఫ్రీడమ్ వుండాలి

. మీరు షెడ్డులు వెసుకొండి అంటె, నా స్వంతం అనేపద్ధతిలో వారు ఎవ్వరిని రానీయని పస్థితి వుంది . ఎవరు అయినా ఎక్కడైనా పెట్టుకునే అవకాశం వుంది . రైతులు షెడ్లు వేసుకున్నారు . మార్కెట్ కమిటి వేయలేదు . వేరే వారు వేసుకుంటె, రైతులు కూడా పెట్టుకోవడాకి అవకాశం ఇవ్వాలి . షెడ్డులు వేసుకుంటె, వారి స్వంతం అవుతుందా?

శ్రీ డి . ఆంజనేయులు :- విజిలెన్సు రిపోర్టును అడుగలేదు . ఆ రిపోర్టు కావాలంటె, తప్పకుండా సభ్యులకు పంపిస్తాను . రైతులు ఖాళీ స్థలంలో సరైన షెడ్లు గొడౌన్లు లేనప్పుడు టెంపరరిగా వేసుకుని, వారందరు కూడా సీజన్‌లో వాడుకునే అలవాటు, సాంప్రదాయం వుంది . వారిస్వంత ఖర్చులతో షెడ్లు వేసుకున్నారు కాబట్టి రెంటు లేదు అని మనవి చేస్తున్నాను .

MADAM SPEAKER: Question Hour is over.

## ప్రకటనలు

### 1. నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభా సమక్షంలో ఉంచుట

### మరియు

### 2. రూల్ 74 మరియు రూల్ 304 అంశములపై సమాధానములు నేరుగా గౌరవ సభ్యులకు పంపించడం గురించి

MADAM SPEAKER:

1. I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 244 Starred Questions, 9 Un-starred Questions not included in the lists till 31-3-2003 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

2. I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

All the Papers are deemed to have been laid and placed on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Report of the Second State Finance Commission, as required under Section 241(2) of A.P.Panchayat Raj Act, 1994.

2. A copy in each of the following Reports as required under clause (2) of article 151 of the Constitution of India:

   i) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2002 (Civil).

   ii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2002 (Revenue Receipts).

   iii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March,

2002 (Commercial).

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

1) A Copy of Earthquake Contingency Plan, Andhra Pradesh.

All the Reports are deemed to have been presented.

## కమిటీల నివేదికల సమర్పణ

## 1. అనుసూచిత వర్ణాల సంక్షేమ కమిటీ నివేదిక

## 2. మహిళా, శిశు సంక్షేమ కమిటీ నివేదిక

1. Third Report of the Committee on Welfare of Scheduled Castes (2002-2003).
2. Third Report of the Committee on Welfare of Women and Children (2002-2003)

## ఫైనాన్షియల్ కమిటీలకు ఎన్నికైన సభ్యుల గురించి

## 1. ప్రభుత్వ లెక్కల కమిటీకి ( 2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER:I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Public Accounts for the year 2003-2004.

1. Sri P.Kista Reddy
2. Sri G.Butchaiah Chowdary
3. Sri A.Rajendra Prasad
4. Dr.A.Chandrasekhar
5. Dr.K.Ganapathi Rao
6. Sri J.Babaji Rao
7. Sri Chadalavada Krishna Murthy
8. Sri R.Rajasekhar Reddy
9. Sri R.Sainath Gowd
10. Sri Rathod Ramesh
11. Sri Ponnala Lakshmaiah
12. Dr.M.V.Mysura Reddy
13. Sri Anam Vivekananda Reddy
14. Dr.M.Thippeswamy
15. Sri K.Hari Babu

Under Rule 178(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri P.Kista Reddy to be the Chairman of the Committee on Public Accounts .

## 2. అంచనాల కమిటీకి ( 2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER:I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Estimates for the year 2003-2004.

1. Sri S.Raghurami Reddy
2. Sri Bandaru Satyanarayana Murthy
3. Sri Seethamsetti Venkateswara Rao
4. Sri Kondabala Koteswara Rao
5. Sri G.Sayanna
6. Sri N.Swamydas
7. Smt.P.Saikalpana
8. Smt.R.Shobha
9. Sri Sree Rambhadraiah
10. Dr.S.Pitchi Reddy
11. Sri K.Satyanarayana Goud
12. Sri T.Sanyasi Appala Naidu
13. Sri B.Narayana Reddy
14. Sri D.Nagender
15. Sri M.A.Vema

Under Rule 178(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri S.Raghurami Reddy to be the Chairman of the Committee on Estimates.

### 3. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీకి ( 2003-2004) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER:I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Public Undertakings for the year 2003-2004.

1. Sri D.Narendra Kumar
2. Sri Reddy Satyanarayana
3. Sri Suddala Devaiah
4. Dr.Divi Sivaram
5. Sri Thota Trimurthulu
6. Smt.A.Saradamba
7. Sri V.Venugopal Reddy
8. Sri G.Jaipal Yadav
9. Dr.K.Revathipathi
10. Sri J.Rathnakar Rao
11. Sri Pinnamaneni Venkateswara Rao
12. Sri M.Hanumantha Rao
13. Sri Challa Ramakrishna Reddy
14. Sri Dosapati Gopal
15. Sri T.Venkata Ramana Reddy

Under Rule 178(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri D.Narendra Kumar to be the Chairman of the Committee on Public Undertakings.

Now tea break for ten minutes.

(Then the House adjourned at 10.18 a.m. for a tea break.)

(సభ తిరిగి ఉ. గం. 11.48 ని.లకు సమావేశమైంది)
(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రభుత్వ బిల్లు

## 2000, క్రిమినల్ ప్రక్రియా స్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ)బిల్లు

(బిల్ నెం.8/2000)(శాసనసభ ఆమోదించిన రూపంలో)

MADAM SPEAKER: Sri P. Chandrasekhar will move motion to take the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 into consideration.
ఉ.10.50

SRI P. CHANDRASEKHAR: Madam Speaker, I beg to move:

" That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (L.A. Bill No.8 of 2000) be taken into consideration. "

MADAM SPEAKER: Motion moved.

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, గతంలో ఈ బిల్లులో ఉండే ప్రొవిజన్స్ మనం పాస్ చేసుకున్నాము. అయినప్పుడు దీనిని ప్రెసిడెంట్ ఎసెంట్‌కు పంపించాము. దీనిలో మూడు సెక్షన్స్ ఉన్నాయి. 1) సెక్షన్ 125 ఆఫ్ సిఆర్.పి.సి. 2) సెక్షన్ 127 ఆఫ్ సిఆర్.పి.సి. 3) 320 ఆఫ్ సిఆర్.పి.సి. అయితే 125 క్రింద మెయిన్‌టెనెన్స్ టు వైఫ్ లేకపోతే మైనర్ చిల్డ్రన్ కాని, ఓల్డ్ పేరెంట్స్ కాని ఉంది. మెయిన్‌టెనెన్స్ గతంలో రు.500 లు ఉంది. రు.3000 ల వరకు అని ఎమెండ్ చేసుకుని ఈ అసెంబ్లీ నుంచి పంపించాము. కాకపోతే మీన్‌వైల్ సెంట్రల్ గవర్నమెంట్ దానిని మూడు వేల రూపాయలు అని కాకుండా అన్‌లిమిట్ చేశారు. అన్‌లిమిటెడ్ ఉంది కనుక మనం రు.3000 లు చేయవలసిన అవసరం లేదు కనుక ఈరోజు స్పష్టంగా సెక్షన్ 125 ప్లస్ 127 రెండిటినీ ఈ బిల్లులో ఒమిట్ చేయమని అడుగుతున్నాము. సెక్షన్ 320 ఆఫ్ సిఆర్.పి.సి లో కాంపౌండబుల్ ఉంది. ఏ అఫెన్స్ అయినా కాంపౌండబుల్ చేసుకోవడానికి దీనిలో ప్రొవిజన్ ఉంది. దానికి 494, 498 రెండిటికీ కొద్దిగా ఎమెండ్‌మెంట్ చేసుకున్నాము. ఎమెండ్‌మెంట్ చేసుకుంటూ ప్రెసిడెంట్ గారికి పంపించినప్పుడు ఈ కేసును ఇమీడియట్‌గా విత్‌డ్రా చేసుకునే కన్నా, ఇమిడియట్‌గా కాంప్రమైజ్ అయ్యేదాని కన్నా కొంత పిరియడ్ ఇచ్చి చేసుకుంటే బెటర్ అని సెక్షన్ 498 Cruelty towards married woman from the husband or from his relatives. దానిని Minimum period of three months చేశాము. కోర్టులో కేసు వేసిన తరువాతనే విత్‌డ్రా చేసుకోవాలని చెప్పడం జరిగింది. దానిని మూడు నెలల పిరియడ్ అని మనం ఎమెండ్‌మెంట్ ప్రపోజ్ చేశాము. మూడు నెలల పిరియడ్ అంటే కొంత గ్యాప్ ఉంటుందని అది బెటర్ అని కేసు వేయగానే విత్‌డ్రా అనకుండా మినిమమ్ త్రీ మంత్స్ అంటే Without force she can withdraw. దీనిలో కంపల్సరీ ఉండదు. Both parties willing అయితేనే – కాంపౌండబుల్ సెక్షన్ అన్నప్పుడు రెండు పార్టీలు అగ్రీ అయితేనే విత్‌డ్రా అవుతాయి. లేకపోతే ఒక పార్టీ ఇంకో పార్టీ కాంప్రమైజ్ కాకుండా, పోస్ట్ చేయడానికి వేలు లేకుండా త్రీ మంత్స్ మినిమమ్ పిరియడ్ కోర్టులో ఉండాలి. రు. 3000 లు భరణం అన్నది సెంట్రల్ గవర్నమెంట్ టోటల్‌గా అన్‌లిమిట్ చేశారు. మనం మూడు వేలు అని పెట్టుకున్నాము. According to the paying capacity of the respondent హజ్బెండ్ కాని, మిగతా వారు కాని పేయింగ్ కెపాసిటీని బట్టి ఎంతైనా చేసుకోవచ్చు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి(కమలాపురం):- స్పీకర్ మేడమ్ – ఈ బిల్ 1.4.2000 లో గత బడ్జెట్ సెషన్‌లో మనం పాస్ చేశాము. తరువాత ప్రెసిడెంట్ అసెంట్‌కి వెళ్లినప్పుడు ఈ మధ్యలో కొన్ని సవరణలు తీసుకురావడం జరిగింది. మంత్రి గారు తెచ్చిన సవరణలు మంచివే. వ్యతిరేకించవలసింది లేదు. భరణం ఇచ్చే విషయంలో అన్‌లిమిటెడ్ చేశారు కాబట్టి, కెపాసిటీని బట్టి ఎంతైనా చేయవచ్చు అన్నారు కాబట్టి దానిని మా పార్టీ వ్యతిరేకించడం లేదు. సంతోషంగా యాక్సెప్ట్ చేస్తాము. ఎందుకంటే భర్త నుంచి విడిపోతున్నప్పుడు భార్య అష్టకష్టాలు పడుతుంది కాబట్టి ఆమెకు తాహతును బట్టి భరణం ఇవ్వడం కూడా మంచి సదుద్దేశ్యమే. అందువల్ల ఈ రెండు సెక్షన్లను వ్యతిరేకించడం లేదు. అలాగే 320 సెక్షన్ క్రింది ప్రెసిడెంట్ గారి సలహా మేరకు

మంత్రి గారు త్రీ మంత్స్ టైమ్ తరువాత కాంప్రమైజ్ పిటిషన్ ఫైల్ చేసుకోవచ్చు అంటున్నారు. చాలా చోట్ల డౌరీ డెత్స్ కుటుంబాలలో హెరాస్‌మెంట్ కేసులు నమోదు చేస్తున్నారు.

శ్రీ పి. చంద్రశేఖర్:– From the date of withdrawal of application. ఇవ్వాళ అప్లికేషన్ ఇస్తే ఇవ్వాళే కాదు. డేట్ ఆఫ్ అప్లికేషన్. కాంపౌండబుల్ పిటిషన్ ఇచ్చిన తరువాత మూడు నెలల తరువాతే ఆ ఇద్దరూ కోర్టుకు వస్తారు. జడ్జిగారు మళ్లీ ఫైనల్‌గా అడుగుతారు. మూడు నెలల క్రితం ఇచ్చిన పిటిషన్‌కు స్టాండ్ అవుతున్నారా అంటే అప్పుడు అవుతుంది. లేకపోతే కాదు.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:– అంటే ఛార్జ్ ఫ్రేమ్ చేసి ట్రయల్‌కు వచ్చినప్పుడు.

శ్రీ పి. చంద్రశేఖర్:– కోర్టులో ఛార్జ్ చేసిన తరువాత కోర్టుకు వెళ్లినప్పుడు కాంపౌండబుల్ కొరకు అదే రోజు విత్‌డ్రా పెడతారు. ఇద్దరూ కలసి పెట్టినా కోర్టు చేయనివ్వరు. పిటిషన్ వేసిన తరువాత మూడు నెలల మినిమమ్ పిరియడ్ ఉంటుంది. కోర్టులో పిటిషన్ అలాగే ఉంటుంది. మూడు నెలల తరువాత వచ్చి విత్‌డ్రా చేసుకోవచ్చు. పాజిబిలిటీ ఉంటుంది.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:– మహిళా సోదరీమణులు కూడా అన్నారు. వెంటనే విత్‌డ్రా అంటే వత్తిడి చేసి చేయవచ్చు అని అన్నారు. త్రీ మంత్స్ మారిటోరియం సెక్షన్‌ను వ్యతిరేకించడం లేదు. ఇంకొకటి కూడా ఉంది. పాత సెక్షన్ అనుకుంటాను. ఎమెండ్‌మెంట్ చేయలేదనుకుంటా. Marrying during the lifetime. అది ఏమీ ఎమెండ్‌మెంట్ కాలేదా?

శ్రీ పి. చంద్రశేఖర్:– అది కూడా పెట్టాము. బైగామి క్రింద వైఫ్ కంప్లయింట్ చేసినప్పుడు దానిలో కూడా కాంప్రమైజ్ అయితే, జనరల్‌గా కాంప్రమైజ్ అయిన తరువాత from the date of application for compounding three months period in both cases. ---

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– ఇది ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. 1.4.2000 లో ఈ బిల్ పాస్ చేశాము. భర్త రెండవ మ్యారేజ్ చేసుకోదలచుకున్నప్పుడు మొదటి భార్య ఒప్పుకుంటే రెండవ మ్యారేజ్ కాంపౌండబుల్ అని. అలాగే ఒక భార్య మరొక భర్తను చేసుకున్నప్పుడు భర్త ఒప్పుకుంటే కూడా అది కూడా కాంపౌండబుల్ అనే కదా? పురుషాధిక్య సామ్రాజ్యంలో పురుషుడు ఒప్పుకుంటాడా? ఒక భర్త రెండవ భార్యను చేసుకునేప్పుడు మొదటి భార్య సంసారం కోసం, జీవనం కోసం, పిల్లలను దృష్టిలో పెట్టుకుని ఒప్పుకుంటారు కాని పురుషాధిక్య ప్రపంచంలో ఇది జరుగుతుందా? మహాభారత కాలంలో ఎప్పుడో విన్నాం. ఒక భార్యకు ఐదుగురు భర్తలు ఉండేవారని విన్నాము. ఈ పురుషాధిక్య ప్రపంచంలో దానికి శిక్ష పెట్టరా? ఒక భార్యకి భర్త ఉన్నప్పుడు రెండవ భర్తను చేసుకున్నప్పుడు కాంపౌండబుల్ అన్నప్పుడు భర్త ఒప్పుకుంటాడా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– మైసూరా రెడ్డి గారు ఒక స్త్రీకి ఇద్దరు భర్తలు యాక్సెప్ట్ చేస్తారా అన్నారు. మన దేశంలో లేదు కాని కొన్ని దేశాలలో ఆ కల్చర్ ఉంది. యు.పి లో నార్త్ ఈస్టరన్ ప్రావిన్స్‌లో ఉంది. కనుక ఆ క్లాజ్‌ను అలా ఉంచడం కరక్టే అవుతుంది.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:– క్లాజ్‌ను నేను వ్యతిరేకించడం లేదు. నేను చెప్పేది భార్య మళ్లీ పెళ్లి చేసుకోవడానికి భర్త ఒప్పుకుంటారా? అలా చేస్తే భర్త హింసించకుండా ఏమైనా శిక్షలు పడేట్లు చట్టంలో సవరణలు తీసుకు వస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్:- గ్రామీణ వ్యవస్థలో చట్టాల గురించి వారికి ఆలోచన ఉండదు. తెలియదు. అక్కడ చాలా కాలంగా విడిపోయిన భార్యాభర్తలు, అన్‌ఎడ్యుకేటెడ్ పీపుల్ చాలా కాలంగా విడిపోయి ఉన్నాము కదా అని ఎవరికి వారు పెళ్లిళ్లు చేసేసుకుంటారు. నన్ను వదిలి పెట్టి మరొకరిని చేసుకుని సుఖపడుతున్నదీ అనుకుంటే మొదటి భర్త హింసించకుండా వదలడు. అందుకని అలాంటి హింసలకు గురి కాకుండా ఇందులో క్లియర్‌గా పెట్టాము. అన్‌ఎడ్యుకేటెడ్ ఉండి గ్రామాలలో ఇలాంటివి జరుగుతున్నాయి కనుక అక్కడ స్త్రీకి రక్షణ కల్పించడం కోసం పెట్టాము.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- నాకు అర్థం కావడం లేదు. క్లారిటీ కోసం అడుగుతున్నాము. మెయిన్‌టెనెన్స్ గురించి తెచ్చిన దానిని మా పార్టీ తరఫున వ్యతిరేకించడం లేదు.
ఉ.11.00

ప్రభుత్వం ఏమయితే అమెండ్‌మెంట్స్ ప్రవేశపెట్టిందో వాటిని మా పార్టీ తరఫు నుండి వ్యతిరేకించడం లేదు. పర్పస్ ఆఫ్ క్లారిటి అడుగుతున్నాము. డైవర్స్‌చేసిన కేసుల్లో వారు చెప్పేది కాంపౌండింగాఅని అడుగుతున్నాము. భర్త, భార్య విడిపోయినప్పుడు భర్త మళ్లీ వివాహం చేసుకుంటే కాంపౌండబుల్ అంటారు. భార్య విడాకులు తీసుకున్న తరువాత భర్తని పెళ్లి చేసుకుంటే కాంపౌండబుల్ అంటారా? వారు చెప్పేది ఏమిటో క్లారిటి రావడం లేదు.

శ్రీ పి. చంద్రశేఖర్ః గ్రామీణ వ్యవస్థలో విడాకుల చట్టం పాపులారిటి కాలేదు. గ్రామీణ వ్యవస్థలో వారంతట వారే విడిపోతారు. విడిపోయి ఎవరికి వారే సంసారం చేసుకుంటూ ఉంటారు. అయితే భర్త వెంటనే ఇంకో వివాహం చేసుకోవడానికి ఆస్కారం ఉంది, చేసుకుంటాడు. అమ్మాయి త్వరగా చేసుకోదు. మళ్లీ పిలుస్తాడని చూస్తుంది. రెండవ భార్యగా అయినా కాంప్రమైజ్ అవుదామని అనుకుంటుంది. కాని విధి లేని పరిస్థితిలో తల్లిదండ్రులు బలవంతంగా వేరే వివాహం చేసుకునేటట్లు చేస్తారు. అయితే మొదటి భర్త హింసించాలని కోర్టులో తప్పు కంప్లయింట్ వేస్తాడు. నేనింకా విడాకులు ఇవ్వలేదు, ఆమె వివాహం చేసుకున్నదని తప్పుడు కంప్లయింట్ ఇస్తాడు. ఇటువంటి సంధర్భంలో స్త్రీకి రక్షణ కలగాలని దానిలో కాంప్రమైజ్‌కి ఆ విధంగా సెక్షన్‌లో ఉన్నది పెట్టుకున్నాము.

డా.యం.వి. మైసూరారెడ్డిః తెచ్చిన అమెండ్‌మెంట్‌లో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మేము సమర్థిస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అమెండ్‌మెంట్‌ని మేము సమర్థిస్తున్నాము. అయితే ఒక క్లారిఫికేషన్ తమ ద్వారా మంత్రిగారిని అడగదలచాము. భార్యాభర్తలిద్దరూ అఫీషియల్‌గా విడిపోయారు. తిరిగి మళ్లీ కోర్టులో పిటీషన్ వేయాలా లేక వారిద్దరూ కలిస్తే సరిపోతుందా, దాని మీద వేరే అవుట్‌సైడర్స్ ఏమయినా కంప్లయింట్ ఇవ్వవచ్చునా.

శ్రీ పి. చంద్రశేఖర్ః దీనిలో భార్యాభర్తలు లీగల్‌గా విడిపోయిన తరువాత ఇద్దరిని ఇండిపెండెంట్ క్రింద లెక్కవేస్తారా. వారిద్దరూ ఇష్టం వచ్చి పెళ్లి చేసుకుంటే చట్టంలో ఎటువంటి అభ్యంతరం లేదు. వారికి ఏ ఇబ్బంది లేదు. ఫ్రెష్ మ్యారేజ్ క్రింద లెక్కకు వస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది ఆహ్వానించదగ్గ అమెండ్‌మెంట్. అయితే ఒక్క విషయం గమనించాలి. రు.3,000లకు సంబంధించి సెక్షన్ 127 సిఆర్‌పిసి ప్రకారంగా మొత్తం మీద రు.500 నెలసరి రేటుకు మించరాదనేది గతంలో ఉండడంవల్ల అఖరికి రు.15,000 డ్రా చేసే అధికారి కూడా ఏదో అమెండ్‌మెంట్ ఉంది, ఇస్తామని ఇబ్బందులకు గురి చేసేవారు రు.3,000 అంటే ఇంకా ఉపయోగకరం. పెరుగుతున్న రేట్ల విషయంలో కొంత హాస్పిటల్ ఎక్స్‌పెండిచర్, మిగతా విషయంలో అదనంగా

ఇవ్వడానికి మనకు అవకాశం దీనిలో ఉంటే బాగా ఉంటుందని అనిపిస్తుంది. భార్య జీవించి ఉండగా భర్త రెండవ పెళ్లి చేసుకుంటే, ఇది ఖచ్చితంగా బయోగమి క్రింద నేరం . హిందూ ధర్మశాస్త్ర ప్రకారంగా ఇబ్బంది రావడానికి ఆస్కారం ఉంది. ప్రత్యేకించి భార్యా,భర్త రెండవ పెళ్లి చేసుకున్న తరువాత వేరుగా ఉన్నప్పటికీ ఏవో కొన్ని ఒత్తిడులు పెట్టి రాజీచేసుకోవడానికి వీలుంది. మూడు నెలలు జెస్టేషన్ పిరియడ్, హెరాస్‌మెంట్ విషయంలో అన్నామో, దానికి సంబంధించి సెక్షన్ 320 సిఆర్‌పిసి క్లాజ్ 2 క్రింద వస్తే, వెంటనే కాంపౌండ్ అవుతుంది. The accused will be aquitted according to the compromise petition. అందుకోసం దీనిలో కొంత జెస్టేషన్ పిరియడ్ ఉండడం మంచిది. ఎలాగూ భార్యాభర్తలుగా ఎంతో కొంత భ్రమలో పెట్టడానికి మోసం చేయడానికి వీలుంది, కాబట్టి ఇది ఆలోచన చేస్తే బాగుంటుంది. 498 ఏకి సంబంధించి ఇది మూడు సంవత్సరాలు ఉండవలసినది జెస్టేషన్ పిరియడ్‌లో ఎంతోకొంత ఆఫ్టర్ తాట్ రావడానికి వీలుంటుంది కాబట్టి ఆ రకంగా ఉంటుంది చివరగా కోరేదేమంటే, మహిళల మీద హింస రోజు రోజుకూ పెరుగుతోంది, దానిని అరికట్టవలసిన అవసరం ఉంది. అనేక రకాలుగా హింస పెరిగిపోతోంది. మంత్రిగారు ఈ దిశగా ఆలోచిస్తే బాగుంటుంది.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, the Hon'ble Minister for Law has introduced an amendment to Section 125 of the Central Act i.e., for the words " the monthly rate of five hundred rupees in the whole shall not be exceeded, " the words " the monthly rate of three thousand rupees in the whole shall not be exceeded, " shall be substituted.

جناب پی چندر شیکھر - Section 125 میں اس سے پہلے بھی ہم نے extend Rs. 3000/- کے تھے - سنٹرل گورنمنٹ والے
seperate amendment لائے - Original Section میں اب وہ unlimited کر دیئے ہیں - اب وہ کتنا بھی دے سکتے ہیں -
اس لئے Section 125 and 127 کو حکومت withdraw کر رہی ہے -

---

We are not asking for any more consideration. We are withdrawing those two sections. Only the point before the august House is amendment to Section 498(A). That's all.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, in Rajasthan the same thing is Rs.1500-00 and in West Bengal it is Rs.2000-00. The Government can examine it.

Secondly, I request the Hon'ble Minister for Law about the amendment to Section 320. This particular section should not be applied to the Muslims because the Muslims are already having Muslim Personal Law. It is an Act. This should not be applied to the Muslims, other wise it will lead to unnecessary problems. You have to be very clear. The exception to the Muslim community should be given here.

Thirdly, in respect of amendment to Section 498(A), the three months period is not going to work. It is going to become more complicated. It should be made unconditional, other wise there will be no scope for compromise. Because of this social fabric the society has been destroyed. Once after sending any member of the family to the jail, you will be closing all the doors for compromise. My request is that it should be made unconditional and the Government has to give exception stating that this will not be applicable to the Muslims. Because the Muslims are already having Muslim Personal Law. The amendment to the Section 320 should be clearer, in the absence of which it will lead to more complications.

SRI P. CHANDRASEKHAR: I want to clear every body about one point. We thought of bringing these amendments at the time of passing the Act itself. But we have not created Cr.P.C., separately for Andhra Pradesh. Sections 125, 127, 498(A) are all part of the original Cr.P.C. Act. We are just proposing extension from Rs.500 to Rs.3000 to Section 125 and Section 127 because the Central Government has removed that limitation. Now, as per the Magistrate's discretion any amount of maintenance can be awarded to the petitioner depending upon the paying capacity of the respondent. Now, we are withdrawing those sections.

Regarding Section 494 i.e., bigamy, if the police receive any complaint then only the section comes into effect. Unless and until any complaint is filed before the police, it is not going to touch Personal Law of any body. Because of amendment of three months period, the Hon'ble President of India wrote a letter to the Government of Andhra Pradesh. For the sake of Members, I will read out the letter received from the President of India.

" I, A.P.J. Abdul Kalam, President of India, having considered the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000, which was reserved for consideration under the provisions of Article 200 of Constitution of India do hereby direct in pursuance of Article 201 of the Constitution of India that the Bill be returned to the Legislature of Andhra Pradesh together with message to reconsider it and suitably amend provided...........

ఉ.11.10

Sections 2 and 3 of the Bill omitted and the monitoring ceiling under Section 125 and 127 of the Code of Criminal Procedure Act of 1973 has been done away through the Code of Criminal Procedure Amendment Act 2001 by Central Government". In Section 4 of the Bill a proviso may be added with the recommendation of the President of India that a minimum period of three months should be allowed from the date of request or application before the court. Moreover, we are creating compounding offence under Section 498. Only on the direction given by President of India, we are making the said amendment. That's all.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, I would like to know from the Hon'ble Minister with regard to "Bigamy". You can not file a case of bigamy against a Muslim. The Muslim Personal Law is very clear on this. Therefore, I would like the Minister to kindly examine the practicability of the rule. Otherwise, it would lead to unnecessary troubles.

SRI P. CHANDRASEKHAR : Madam Speaker, once again I want to make clear to the Hon'be Member that we are not touching Section 494. We are only amending Section 320. Through you, I would request the Member to kindly understand that. This amendment was carried out keeping in view the Hon'ble President of India's direction. Once the President of India makes a direction, we have to accept it. There is no way out.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, the Hon'ble Minister may remember "Sha Bahanu's Case". Muslims got their own personal law. Moreover, it is difficult to file a bigamy case against Muslim. One should see the practicability before making such amendments.

SRI P. CHANDRASEKHAR : Madam Speaker, my friend seems to be emotional on this issue. We are not touching 494, which deals with bigamy. We are only touching Section-320 of the Principal Act, under Sub section-2 of the table. Therefore,we are only amending Section-320 of CrPC and making it compoundable in nature. That is all. Now, I would request the House to kindly pass the Bill.

MADAM SPEAKER : Now, the question is :

" The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (as passed by the Assembly) " be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

**Clause - 2**

MADAM SPEAKER : I will now put the Clauses to vote. For Clause-2 there is one Official Amendment and it is before the House.

SRI P.CHANDRASEKHAR:- Madam, I beg to move "that Clause 2 be omitted from the Bill"

MADM SPEAKER:-Amendment moved. Now the question is :

" that Clause 2 be omitted from the Bill "

(Pause)

The motion was adopted and Clause-2 was omitted from the Bill.

**Clause - 3**

SRI P.CHANDRASEKHAR:- Madam, I beg to move "that Clause 3 be omitted from the Bill"

MADAM SPEAKER : Amendment moved. Now the question is :

" that Clause-3 be omitted from the Bill"

(Pause)

The motion was adopted and Clause-3 was omitted from the Bill.

**Clause - 4 re-numbered as Clause-2**

MADAM SPEAKER : For Clause-4, there are two official amendments.

SRI P. CHANDRASEKHAR: Madam, I beg to move:

" that Re-number Clause-4 as Clause-2"

" In Clause-2 as so re-numbered for the expression 498-A the woman subjected to curelty " substitute the following :

" Provided that a minimum period of three months shall elapse from the date of request or application for compromise before a court and the court can accept a request for compounding an offence under Section-498-A of the Indian Penal Code, 1860, provided none of the parties withdraw the case in the intervening period."

(Paus)

The motion was adopted and the amendments were carried.

MADAM SPEAKER : Amendment moved. Now, the question is :

" that Clause-4 as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause-4 as amended was added to the bill.

**Clause - 1**

MADAM SPEAKER : For Clause-1, there is one amendment.

SRI P.CHANDRASEKHAR:- Madam, I beg to move

" that the Code of Criminal Procedure ( Andhra Pradesh Amendment ) Act, 2000" substitute " the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Act, 2003"

MADAM SPEAKER :Amendment moved. Now, the question is :

" that the Code of Criminal Procedure ( Andhra Pradesh Amendment ) Act, 2000" substitute " the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Act, 2003"

(Pause)

The motion was adopted and the amendment was carried .

MADAM SPEAKER : Now, the question is :

" that the Clause-1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1 as amended was added to the Bill.

MADAM SPEAKER : For Enacting Formula there is one amendment.

SRI P.CHANDRASEKHAR:- Madam, I beg to move:

" That substitute Fifty-first year with Fifty fourth year "

MADAM SPEAKER : Amendment moved . Now, the question is :

" That substitute Fifty-first year with Fifty fourth year "

(Pause)

The motion was adopted and the amendment was carried out.

MADAM SPEAKER : Now, the question is :

" that Enacting Formula as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Enacting Formula as amended was added to the Bill.

MADAM SPEAKER : Now, I will request the Minister for Law and Courts to move the Bill for Passing.

SRI P. CHANDRASEKHAR : Madam Speaker, with your permission, I beg to move :

" That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (as amended by the Assembly) be Passed "

MADAM SPEAKER : Motion moved. Now, the question is :

" That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (as amended by the Assembly) be passed "

(Pause)

The motion was adopted and the Bill was Passed.

ఉ 11 . 20

## సభా కార్యక్రమము

శ్రీ కె విద్యాధర రావు ః అధ్యక్షా, .. ఫ్లోర్ లీడర్స్‌తో ఒక సమావేశం ఏర్పాటుచేసి వాటర్ ఎవైలబిలిటీని బట్టి నిర్ణయం తీసుకుంటాము . As far as industries are concerned, we are ready.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః మీటింగ్ ఎప్పుడు పిలుస్తున్నారు . మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను .

మేడమ్ స్పీకర్ ః మీటింగ్‌కు పిలుస్తామని హామీ ఇచ్చారేమో ఒకసారి రికార్డులు చూడండి .

శ్రీ కడియం శ్రీహరి ః మేడమ్ స్పీకర్, డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ఒక సమావేశం ఏర్పాటుచేయాలని వారు కోరారు . మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరు కూడా చెప్పారు . త్వరలోనే ఏర్పాటుచేస్తాము .

( కాంగ్రెస్, బిజెపి గౌరవసభ్యుల నుండి అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః ఇంతవరకు నోరు విప్పని శాసనసభ్యులు చాలామంది ఉన్నారు . వారి నియోజకవర్గాల గురించి మాట్లాడాలనుకుంటున్నారు . ఇంకా మనకు రెండున్నర గంటలు కూడా లేదు . కూర్చోండి . ఇంద్రసేనా రెడ్డిగారూ, మీరు ఎప్పుడూ మాట్లాడుతుంటారు . ఈ హౌస్‌లో చాలామంది సభ్యులు మాట్లాడాలని అనుకుంటున్నారు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః మేడమ్, ఈరోజు 31, ఇంతవరకు పిలవలేదు .

మేడమ్ స్పీకర్ ః సభ్యులు చాలామంది స్పెషల్ మెన్షన్‌లో వారి కాన్స్టిట్యుయెన్సీలకు సంబంధించి మాట్లాడాలంటే, ఈ రోజు ఫ్రీడే పెట్టుకున్నాము .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః హౌస్‌లో మినిస్టరు వాగ్దానం చేసి ఎందుకు వెనక్కు పోతున్నారు . చెప్పకపోతే ఎట్లా ? సమావేశం ఐపోయే లోపల మీటింగ్ పెడతామని అన్నారు . బీడీ కార్మికుల విషయంలో మీటింగ్ పెడతామని అన్నారు . ఇంతవరకు నోటీసు ఇవ్వలేదు . హైదరాబాద్ మంచినీటి విషయంలో మీటింగ్ పెడతామని అన్నారు .

SRI ASADUDDIN OWAISI : Madam, Wakf Board Chairman told that he will call a meeting.

మేడమ్ స్పీకర్ : దీనితోనే సరిపెట్టకండి కూర్చోండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, చెప్పిస్తున్నారా ?

శ్రీ పి బాబూమోహన్ : మేడమ్, బీడీ కార్మికుల విషయంలో ఫ్లోర్ లీడర్లను పిలిపిస్తాను . ఈ రోజు దీనిపై చీఫ్ మినిస్టరుగారితో పర్సనల్‌గా మాట్లాడాను . ఈ రోజు లేకపోతే రేపు వారి ఇష్టం . అయితే ఈరోజు టిడిఎల్‌పి మీటింగ్ ఉందని చెప్పారు . రేపు తప్పనిసరిగా ఏ టైం అంటే ఆ టైంలో ఏర్పాటుచేస్తాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఈ రోజు అందరం వెళ్లిపోతాము . ఏమి చేయమంటారు మేడమ్, హౌస్ ఐపోయే లోపల మీటింగ్ పెడతామని చెప్పారు . మీరు ఇష్టం వచ్చినట్లు పెడితే ఎట్లా ? రేపు ఏప్రిల్ ఫస్ట్ . మమ్ములను ఫూల్ చేయడానికా ? ఈ రోజు పెట్టమనండి .

శ్రీ పి బాబూ మోహన్ : అధ్యక్షా, ఈ రోజే కాల్‌ఫర్ చేస్తాను .

శ్రీ ఎన్ ఎం డి ఫరూఖ్ : అధ్యక్షా, రేపు మీటింగ్ పెడతాము .

డా ఎం వి మైసూరా రెడ్డి : మేడమ్, ఇది మా అందరి సమస్య . మంత్రులు ఏదయితే వాగ్దానం చేస్తున్నారో అది రావడంలేదు . జీరో అవర్లో సమాధానం 15 రోజులలో పంపాలని మీరు రూలింగ్ ఇచ్చారు . ఇంతవరకు జీరో అవర్లో రైయిజ్ చేసిన వాటికి సమాధానం రావడంలేదు . మంత్రులు మీ రూలింగ్ ప్రకారం పోవడంలేదు . మీరు మా రెస్క్యూకు రావాలి . ఏ మంత్రి సమాధానం చెప్పడంలేదు . మేము అడిగి ప్రయోజనం లేకుండా ఉంది . జీరో అవర్లో మెన్షన్ చేసిన దానికి శాంక్టిటీ ఉండాలి మేడమ్ .

SRI Y. RAMAKRISHNUDU: We will definitely follow the rules.

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి : మీరు మళ్లీ ఒకసారి డైరెక్షన్ ఇవ్వండి అధ్యక్షా .

డా ఎం వి మైసూరా రెడ్డి : మంత్రిగారి ఈ వాగ్దానం కూడా వాగ్దానంగానే మిగులుతుంది . స్పీకర్‌గారి రూలింగ్‌కు శాంక్టిటీ ఇవ్వమని మంత్రిగారిని కోరుతున్నాను . సభ ఐపోయిన తరువాత వాగ్దానం మార్చడం మంచి సంప్రదాయం కాదు . అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను .

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మనం గైడ్‌లైన్స్ పెట్టుకున్నాము . జీరో అవర్లో అప్పటికప్పుడు సమాధానం చెప్పలేము.. కన్సరన్ మెంబర్ రెయిజ్ చేసినవాటికి సమాధానం పంపాలని అనుకున్నాము . తప్పకుండా ఆ గైడ్‌లైన్స్ ఫాలో అవుతాము . ఈ హౌస్ అయిన తరువాత పంపాల్సిన అవసరం ఉంది . తప్పకుండా పంపుతాము .

## స్పెషల్ మెన్షన్స్

డా ఎం వి మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ సమస్య అవినీతి పోలీసు అధికారులది . హోంగార్డ్స్ డి ఐ జి ఆర్ పి మీనా పత్రికలలో ప్రకటన జారీచేశారు . ఐ పి ఎస్ అధికారులను రక్షించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది , నిజాయితీతో ఉన్న అధికారులకు ప్రభుత్వం వేధింపుచర్యలు చేయడం, అవినీతిపరులను అందలం ఎక్కిస్తుంది అని పత్రికలలో ఇచ్చారు . విశాఖ పోర్టు భూములకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐ ఏ ఎస్ అధికారిపై సిబి ఐ విచారణ జరపాలన్నా ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడంలేదు . విచారణ చేసి రిపోర్టు ఇచ్చినా కూడా తనకు ప్రమోషన్ ఇవ్వకుండా పనికిరాని కారణాలు చూపిస్తూ, ఆయనకు ప్రమోషన్ ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారంటూ తీవ్రమైన ఆరోపణలు చేశారు . ఇది ప్రభుత్వం యొక్క పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనం . నిన్న ఐ ఏ ఎస్, ఈ రోజు ఐ పి ఎస్ వీరు చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి . జీరో అవర్లో స్పెషల్ మెన్షన్‌లోనే చెప్పాలని కాదు . అయినా, మంత్రిగారు సూటిగా, ఒక మాట లో ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు . అవినీతి అధికారులను అందలం ఎక్కించడం, నిజాయితీ పరులను పక్కన ఉంచడం, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల మీద హైకోర్టు జడ్జితో విచారణ జరిపిస్తారా ? ఇది ప్రజాస్వామ్యానికి మచ్చుతునక, ప్రజాస్వామ్యం బీటలు పడే పరిస్థితి కాబట్టి ఈ ఐ ఏ ఎస్, ఐ పిఎస్ అధికారుల ఎలిగేషన్స్ మీద హైకోర్టు జడ్జితో విచారణ చేయిస్తారా ?

మేడమ్ స్పీకర్ : నేను ముందే చెప్పాను . స్పెషల్ మెన్షన్ మీరు చేయండి . కన్సర్న్ మినిస్టరు చూసుకుంటారు .

( అంతరాయం )

మీకు రిప్లయి ఎట్లా వస్తుంది ? రిప్లయి రాదండీ . స్పెషల్ మెన్షన్‌లో మీరు ఏది మాట్లాడుతారో వాళ్లకు ఎట్లా తెలుస్తుంది ?
ఉ 11 . 30

మైసూరా రెడ్డిగారూ, మీరు సీనియర్ సభ్యులు, జూనియర్ సభ్యుల మాదిరిగా మీకు చెప్పాల్సిన అవసరం లేదు . ఇంతకుముందే చెప్పడం జరిగింది . అది ఎంత ప్రాధాన్యమయిన అంశం అయినా కూడా ప్రభుత్వం వైపు నుండి వారు నోట్ చేసుకుంటారు . మీకు రిప్లయి వస్తుంది . మంత్రులు పంపుతారు . దయచేసి కోపరేట్ చేయండి . ఈ మాదిరిగా అయితే ఈ స్పెషల్ మెన్షన్ ఎట్లా పెట్టుకుంటాము ? ఎట్లా కవర్ చేసుకుంటాము ? ఒక్క దానితోనే 1 . 30 వరకు కూర్చోవలసి వస్తుంది . మనం స్పెషల్ మెన్షన్లు ఈరోజు ఫ్రీడేగా పెట్టుకుంది ఎందుకంటే, నియోజకవర్గాలకు సంబంధించి అనేక రకాల సమస్యలు వస్తున్నాయి . చెప్పడానికి అవకాశం లేకుండా ఉంది కాబట్టి ఈరోజు ఆ కార్యక్రమం పెట్టుకున్నాము . సభ్యులకు అందరికీ అవకాశం కలిగించాలని చేసుకున్న దాంట్లో మీరు ప్రత్యేక సంప్రదాయం పెడితే ఈ సంప్రదాయమే కంటిన్యూ అయితే కష్టం కదా .

డా ఎం వి మైసూరా రెడ్డి : మంత్రిగారు రియాక్ట్ అయితే కూర్చుంటాము .

మేడమ్ స్పీకర్ : నోట్ చేసుకున్నారు కదా ? దయచేసి కోపరేట్ చేయండి . ఇట్లా అయితే ఎప్పటికి పూర్తిచేస్తాము . అందరూ ఇట్లాగే వస్తారు .

శ్రీ జె సి దివాకర రెడ్డి : మా దృష్టికి వచ్చింది చెప్పాలి కదా ? ఇంతకంటే ఇంపార్టెంట్ ఏమి ఉంటుంది .

( అంతరాయం )

ఏమీ చెప్పకుండా ఉంటే ఎట్లా ? చెవిటి వాడి ముందు శంఖం వూదినట్లుగా ఉంది . డిస్కషన్ అవసరం లేదు . వారిని రియాక్ట్ కమ్మని చెప్పండి మేడమ్ .

మేడమ్ స్పీకర్ : ఈ విధంగా అయితే ఏమవుతుందో అర్థం కావడంలేదు . కూర్చోండి . ఏమిటండీ ఇది ?

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, నా నియోజకవర్గం గురించి కొంత చెప్పాలి .

మేడమ్ స్పీకర్ : తరువాత మీదా ? ఇంకా స్పెషల్ మెన్షన్ ఎందుకు ?

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను కూడా ఇంతకుముందే న్యూస్‌పేపర్లో చూశాను . వీటిపై గవర్నమెంట్ అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకుంటుంది .

శ్రీ ఎర్రా నారాయణ స్వామి (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, మొన్న 22వ తేదీ ప్రపంచ జల దినోత్సవంగా జల చైతన్య దినోత్సవంగా ఈ గౌరవసభలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది . ఈ సందర్భంగా ఏప్రిల్ 5 నుండి 11 వ తేదీ వరకు కూడా మనం ఈ సందర్భంగా నీటిని పొదుపు చేయాలని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ జల చైతన్యం గురించి గ్రామాలలోనూ, అన్ని ప్రాంతాలలోనూ ఈ ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రచారం చేయాల్సిన బాధ్యత మన అందరిమీద ఉంది . మన ఆంధ్రరాష్ట్రంలో ఏర్పడిన నీటి ఎద్దడి దృష్ట్యా , ప్రతి నీటిబిందువు కూడా ఎంతో విలువైనది . ఈ సందర్భంగా గోదావరి నదీ జలాలు వృధాగా సముద్రంలో కలుస్తున్న విషయం, ఇంత కరువు పరిస్థితిలో కూడా గోదావరి నది నుండి సుమారు 800 టిఎంసి బంగాళాఖాతంలో వృధాగా పోతున్న విషయం ఈ సభదృష్టికి తెస్తున్నాను . ఈ నదీ జలాలను సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది . పోలవరం ప్రాజెక్టు మల్టీపర్పస్ ప్రాజెక్టుగా ఆనాడు గౌరవనీయులైన అంజయ్యగారు ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగింది . ఆ నదీ జలాలను సద్వినియోగం చేసుకోడానికి గోదావరి వాటర్ అథారిటీని ఏర్పాటుచేయడం జరిగింది . గోదావరి సమగ్ర ప్రణాళికలను శ్రీరాంసాగర్ వరకు, వరద కాలువ ఎల్లంపల్లి బ్యారేజ్, సింగిరెడ్డి పల్లి , దుమ్ముగూడెం పథకాలను గౌరవ మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రులు ప్రారంభించడం జరిగింది . ఇందులో పోలవరం ప్రాజెక్టు క్రింద దీనిని ఇన్‌క్లూడ్ చేయకపోవడం వలన కోస్తా జిలాల్లో ఉన్న మా పశ్చిమ గోదావరి , తూర్పు గోదావరి , విశాఖపట్టణం, కృష్ణా జిల్లాల రైతాంగం, ప్రజలు ఎంతో తీవ్రమైన నిరసన వెలిబుచ్చుతున్నారు . గౌరవ ముఖ్య మంత్రిగారిని, మేజర్ ఇరిగేషన్ శాఖ మత్రిగారిని , సుమారు 720 ఎంవి విద్యుత్ ఉత్పత్తిచేసి, 7 లక్షల 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చే ఈ మల్టీ పర్పస్ ప్రాజెక్టు వలన నాలుగు కోస్తా జిల్లాలకు ప్రయోజనం ఉంది . ఇందులో 80 టిఎంసి ల వాటర్ గోదావరి నుండి కృష్ణాకు అనుసంధానం చేసేవిధంగా ఈ ప్రాజెక్టు వెంటనే చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రిగారిని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎం ధర్మారావు : అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం రెవిన్యూ శాఖ మంత్రిగారికి సంబంధించింది అనుకుంటున్నాను . ఇది దేశానికి స్వాతంత్ర్యం ఆగస్టు 15, 1947 లో వస్తే, మన రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితి ఆనాడు ఉండడం, నైజాం పరిపాలన నుండి విముక్తి కావడానికి తెలంగాణా ప్రాంతంలో పేద వర్గాలు కర్రలతో, కత్తులతో గొడ్డళ్లతో, రజాకార్‌కు వ్యతిరేకంగా పోరాడి అమాయకులు అనేకమంది సూర్యాపేట, కోదాడ, పరకాల, మరిపెడ, బీరంపల్లి ప్రాంతాలలో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉంది . ప్రధానంగా దేశానికి స్వాతంత్ర్యానంతరం 17 మాసాల తరువాత సెప్టెంబరు 17వ తేదీ , 1948 నుండి తెలంగాణా ప్రాంతానికి స్వాతంత్ర్యం లభించడం , తెలంగాణా మొత్తం, రజాకార్, నిజాం పరిపాలన నుండి విముక్తి వచ్చిన దినం . ప్రాంతానికి పవిత్రమైన దినంగా అనేక సంవత్సరాలు గడిచింది . స్వాతంత్ర్య సమరయోధులు ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి

చేశారు . తెలంగాణా లో వున్న అన్ని జిల్లా కేంద్రాలలో ఆ రోజు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేయడం కోసం, అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో ఏర్పాటుచేయడం కోసం, జిల్లా యంత్రాంగం సహరించడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం కోసం ముందుకు రావాలి . నైజాం పాలనలో వున్న నాందేడ్, పర్భని జిల్లాల్లో అటు మహారాష్ట్ర ప్రభుత్వం గానీ, బళ్లారి, రాయచూరు జిల్లాల్లో ఇటు కర్ణాటక ప్రభుత్వం గానీ ఆ రోజు ఆ జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను జిల్లాకు రు 2 . 5 లక్షల చొప్పున బడ్జెటులో కేటాయించడం జరుగుతున్నది .
ఉ.11.40

మేడమ్ స్పీకర్ ః మీరు ఈ విధంగా ఉపన్యాసాలు ఇస్తే అందరికీ టైమ్ సరిపోదు. ఇవి కేవలం స్పెషల్ మెన్షన్స్.

శ్రీ ఎం.ధర్మారావు ః సెప్టెంబర్ 17వ తారీఖు నాడు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతున్నాను. స్వాతంత్ర్య సమర యోధులు చేసిన సేవలను భావి తరాల వారికి తెలియజేసే విధంగా, జిల్లా కేంద్రంలో అధికారికంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అట్టి స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఇది నక్రేకల్లు నియోజకవర్గానికి, పట్టణానికి సంబంధించిన త్రాగునీటి సమస్య. ఇంతకు ముందు ఇతర ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన సర్పంచ్లు వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారే ప్రత్యేకంగా మంచినీటి సమస్యకు రు.50 లక్షలు ఇస్తామని ప్రకటించారు. అక్కడ ఇంతకు ముందు కనీసం ఫ్లోరిన్ నీరైనా వుండేది కాని ఇప్పుడు ఆ ఫ్లోరిన్ నీరైనా లేదు. అక్కడకు 12 కిలోమీటర్ల దూరంలో ఉదయసముద్రం పానగల్లు వుంది. అక్కడ నీరు వుంది. అక్కడ నుంచి సుమారు 200, 300 గ్రామాలకు మంచినీటిని ఇవ్వడానికి పైప్లైన్ వేయడానికి ప్రయత్నిస్తున్నారు.

డైరక్ట్ పైప్ లైన్ వేయడానికి ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ఆ గ్రామానికి రు.50 లక్షలు ఇస్తామని చెప్పారు, ఆ రకంగా రు.50 లక్షలు ఇవ్వాలని కోరుతున్నాను. మంచినీరు లేక ఫ్లోరిన్ నీరు కూడా లేకుండా చాలా మంది ప్రజలు నక్రేకల్లు ఒదిలేసి ఇతర గ్రామాలకు వెళ్లిపోతున్నారు. కాబట్టి డైరక్ట్ పైప్ లైన్ వేసి నీరు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు)ః అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఎండోమెంట్ మినిస్టర్ గారికి సంబంధించింది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించడానికి వచ్చే భక్తుల పట్ల తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన స్టాఫ్ ప్రవర్తించే తీరు, భక్తులలో దైవ దర్శనం చేసుకుందామనే ఆలోచన కూడా పోతున్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న కూడా ఎక్స్ ఎం.పి. మదన్మోహన్ రెడ్డి గారు నన్ను కలిసినపుడు చెప్పింది ఏమిటంటే, దర్శనానికి వెళ్లినపుడు అక్కడ వున్న స్టాఫ్ చెయ్యి పట్టుకుని ఈడ్చేసి అగౌరవానికి గురి చేస్తున్నారు.

ఎంతో డబ్బు ఖర్చు పెట్టుకుని దూర ప్రాంతాల నుంచి భక్తులు అక్కడకు వచ్చే పరిస్థితులలో దైవ దర్శనానికి వచ్చే వారిని ఈ విధంగా చేయి పట్టుకుని అక్కడి స్టాఫ్ అగౌరవ పరుస్తున్నారు కాబట్టి మంత్రి గారు ఈ విషయం మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని అటువంటి పరిస్థితులు లేకుండా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. కొంత మంది భక్తులు ఒక పిటిషన్ కూడా ఇచ్చారు, ఆ పిటిషన్ను పిటిషన్స్ కమిటీకి రిఫర్ చేయాలని తమకు పంపుతున్నాను.

( పిటిషన్ను పంపారు )

శ్రీ భద్రయ్య, శ్రీరాం(మహబూబాబాద్)ః అధ్యక్షా, రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో చాలా సంవత్సరాలుగా మా నియోజకవర్గ ప్రజలు తీవ్రమైన మంచినీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. 54 గ్రామాలతోపాటు, 189 అట్టడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలకు కనీసం త్రాగునీటి వసతి లేదు. మా నియోజక వర్గ ప్రజలు ఎదుర్కొనే త్రాగునీటి సమస్య గురించి పెద్దలు, గౌరవనీయులు మన ముఖ్యమంత్రిగారికి విషయం తెలియజేయగానే, వారు వెంటనే స్పందించి, ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించి, ఒక సబ్‌మిషన్ ప్రాజక్టును శాంక్షన్ చేసారు. వెను వెంటనే రు.10 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది.

అయితే దేవుడు వరమిచ్చినా, పూజారి వరమివ్వనట్లుగా నాబార్డ్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా కాని, సమస్య ఒక కొలిక్కి రాలేదు. సోర్స్ లేదని, ఫ్లోరైడ్ అని ఏదో ఒక సాకుతో సాగదీస్తున్నారు. దయచేసి సంబంధిత మంత్రిగారు చొరవ తీసుకుని మా మహబూబా బాద్ ప్రాంతంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం, సి.ఎం.గారు మంజూరు చేసిన సబ్‌మిషన్ ప్రాజక్టును వెంటనే మంజూరు చేయించాలని కోరుతున్నాను.

సాగునీటి విషయంలో మా మంత్రిగారు దేవుడిలాగ వచ్చి వ ందలాది కోట్ల రూపాయల నిధులు ఇచ్చి కాలువలను త్రవ్వించారు. ఇటీవల ఎస్.ఆర్.ఎస్.పి. కాలువలకు నీటిని విడుదల చేసి మా ప్రాంతానికి ఎంతో కొంత నీటిని అందించడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి గారికీ, మా మంత్రిగారికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, మరి బాగా తీవ్రమైన నీటి ఎద్దడి వుంది కాబట్టి .........

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే సమస్య సెక్రటేరియట్‌లో జి.ఎ.డి. శాఖకు సంబంధించింది, ఇది రెవిన్యూ మినిస్టర్ గారి పరిధిలోకి వస్తుంది.

బ్రిటిష్ వారి టైమ్‌లో డ్రెస్ కోడ్ ఒకటి వుండేది. మన దగ్గర పనిచేసే ఆఫీసర్స్ ఆ డ్రెస్ కోడ్ ప్రకారం సూట్ వేసే వారు. కాలక్రమేణా వచ్చిన మార్పులలో ఆ డ్రెస్ కోడ్‌ను ఫాలో కాకపోవడమే కాకుండా కనీసం మినిమమ్ డ్రెస్ వేసుకోవాలనైనా ఎవరైనా ఎక్స్‌పెక్ట్ చేసినా, మినిమమ్ డ్రెస్‌ను కూడా వేసుకోని పరిస్థితిని మనం చూస్తున్నాము. నేను ఒక స్పెసిఫిక్ కేసు గురించి చెబుతాను.

కర్ప్టెట్ ఆఫీసర్స్‌గా పేరున్న వారుంటారు. వుమనైజర్ అని పేరుండే వారు కొంతమంది వుంటారు. కొంతమంది శాడిస్ట్ అనే పేరున్న వారు వుంటారు. కొంతమంది అసలు డ్రెస్సే లేకుండా కేవలం కట్ డ్రాయర్ మీదనే తిరిగే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ సెక్రటేరియట్‌లో వున్నారు. మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు మన ఎం.ఎల్.ఎ.లు వెళ్లి చూసి వచ్చి, అక్కడ వున్న ఆఫీసర్ కేవలం కట్ డ్రాయర్‌తో వున్నారని చెప్పారు. ఇది చాలా ఆక్‌వర్డ్ ఇస్యూ. మీరు కావాలంటే ఎంక్వైరీ చేయండి. ఆ విధంగా వున్న వారి మీద ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకోవాలి. మినిమమ్ డ్రెస్‌కోడ్ అనేటటువంటి దానిని విధించాలి. ఈ విధంగా లేకుండా చూడాలి.

అట్లాగే, వారు మానసికంగా వీక్‌గా వున్నారా ఏమిటి అనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇది నిజంగా సెక్రటేరియట్‌లో జరుగుతోంది అంటే, చాలా బాధాకరమైన విషయం, చాలా మంది కన్‌ఫర్మ్ చేసారు, నేను ఎంతో బాధతో తమకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను.

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, ఇది హోమ్ మంత్రిగారికి సంబంధించిన విషయం. ఈ నెల 18వ తేదీన కడప పట్టణానికి ప్రవీణ్ తొగాడియా గారు వచ్చారు. అంతకు ముందర ప్రొద్దుటూరు పట్టణంలో సెక్యులర్ పార్టీస్ అన్నీ కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసాయి. మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా మేము అందరం ఒక సెక్యులర్ ఫోరమ్‌గా ఏర్పడి, అందరు ప్రజలూ సుఖసంతోషాలతో వుండాలని ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాని మీద బి.జె.పి. వారు ఒక కరపత్రం వేసారు. తొగాడియా గారు వచ్చిన తరువాత సెక్యులర్ పార్టీస్ ఒక కరపత్రం వేసారు. దానిని డిస్ట్రిబ్యూట్ చేసే సందర్భంలో మైదుకూరులో డిస్ట్రిబ్యూట్ చేస్తూ వుంటే, కమ్యూనిస్ట్, కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు తీసుకుని పోయి, విచక్షణా రహితంగా కొట్టి, హింసించి, వారి మీద కేసులు పెట్టడం జరిగింది.

సెక్యులర్ ఫోరమ్‌ను ప్రభుత్వం సపోర్ట్ చేయవలసి వుండగా, పోలీసులే ఈ విధంగా దారుణంగా కొట్టి కార్యకర్తలను చిత్రహింసలపాలు చేసి లాకప్‌లో వేసి, ఆసుపత్రులపాలు చేసి కేసులు పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా, పోలీసుల రాజ్యమా అనేది తెలియకుండా హింసకు గురి చేయడం జరిగింది. కాబట్టి నేను హోమ్ మినిస్టర్‌గారికి తెలియజేసేది, ఆ సంఘటనకు పాల్పడిన డి.ఎస్.పి., ఇద్దరు సి.ఐ.ల మీద విచారణ జరిపి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.నర్సింహులు (ఆలేర్)ః అధ్యక్షా, ఈ దేశానికి ఒకే ఒక రాజధానిగా ఢిల్లీ వుంది. కాని రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ గారు, తన రచనలలో ఈ దేశానికి రెండవ రాజధాని కూడా అవసరం, ఈ దేశంలో ఉత్తర భారత దేశం, దక్షిణ భారత దేశం అనే సమతుల్యత పాటించాలంటే, రెండవ రాజధానిగా హైదరాబాదు వుండాలని చెప్పిన మాటను ఈ సందర్భంగా అందరికీ మనవి చేస్తున్నాను.

ఉ. 11.50

అధ్యక్షా, ఇది నేను చెప్పింది కాదు. ఎవరూ చెప్పింది కాదు. భారత దేశానికి రెండవ రాజధాని ఆవశ్యకత గురించి చెబుతూ దీని వల్ల ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉద్రిక్తత లేకుండా ఉండే మార్గంగా వారు చెప్పారు. ఆ విషయం చదివి వినిపిస్తాను. రక్షణ దృష్ట్యా, హైదరాబాదు, సికింద్రాబాదు, బొలారంలు కలిపి భారతదేశంలో రెండవ రాజధాని ఏర్పాటు చెయ్యాలి. అదృష్టవశాత్తు దక్షిణ భారత దేశానికి మహారాష్ట్రకు, ఆంధ్రకు ఆ పని సులభంగా చెయ్యవచ్చు. రక్షణ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వానికి హైదరాబాదు భద్రత కల్పిస్తుంది. భారత దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అది సమానమైన దూరంలో ఉంది. తమ ప్రభుత్వం కొంతకాలం పాటు తమతో ఉందనే సంతృప్తి కూడా దక్షిణాది ప్రజలకు ఇస్తుంది. ఢిల్లీలో గల సదుపాయాలన్నీ హైదరాబాదులో ఉన్నాయి. అది ఢిల్లీ కన్నా మెరుగయిన నగరం. ఢిల్లీలో గల వైభవాలన్నీ హైదరాబాదులో కూడా ఉన్నాయి. భవనాలు అక్కడ చౌక. అది నిజంగా అందమైనది. ఢిల్లీ భవనాల కంటే ఉన్నతమైనవి హైదరాబాదులో ఉన్నాయి. కావలసిందల్లా ఒక్క పార్లమెంట్ మాత్రమే. పార్లమెంటును భారత దేశం సులభంగా నిర్మాణం చేసుకోగలుగుతుంది. సంవత్సరం పొడవునా పార్లమెంటు సమావేశమయి, పని చెయ్యడానికి అనువైన ప్రదేశం. అది ఢిల్లీలోసాధ్యం కాదు. భారతదేశానికి హైదరాబాదును రెండవ రాజధానిగా చెయ్యడానికి నాకు ఎటువంటి అభ్యంతరం కనిపించలేదు. రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరిస్తున్న ఈ సమయంలో ఆ పని చెయ్యాలని అని అంబేద్కర్ చెప్పిన విషయం ఈ సభ దృష్టికి తెస్తున్నాను. గతంలో పరిపాలించిన నేతలకు ఇంత దూరం ఆలోచించే పరిపక్వత లేదు. ఉన్న వారికి కూడా పదవుల కోసం, సి.ఎం పదవుల చుట్టూ తిరిగారు తప్ప ఈ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించిన పరిస్థితులలో ఆ నాడు వారు లేరు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్–2020ని ముందు పెట్టుకుని, ముందుకు సాగుతున్న తరుణంలో ......

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒక మంచి మాట చెబుతున్నప్పుడు కూడా ఈ రకంగా అంతరాయం కలిగించడం మంచి సాంప్రదాయం కాదు. వారు వినే పరిస్థితిలో లేరు అంటే చాలా దురదృష్టకరం. రాజకీయాలకు అతీతంగా ఇక్కడ గల సభ్యులందరూ , ప్రజలందరూ ముఖ్యంగా శాసన సభలో యునానిమస్‌గా రెజల్యూషన్ పాస్ చేసుకునేలా, ముఖ్యమంత్రిగారికి మద్దతునిచ్చి,ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి నడపడానికి భారత దేశ రాజధానిగా ఢిల్లీని కదిలించి, హైదరాబాదులో కొంత కాలం నడిపించుకునేట్లు చెయ్యగలిగిన సత్తా గల ముఖ్యమంత్రిగారు చంద్రబాబు నాయుడుగారని మనవి చేస్తున్నాను. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆలోచించి, రాజధాని ఢిల్లీలో కాదు హైదరాబాదుకు తీసుకురావాలనే ఆలోచన చెయ్యగలిగిన ఆలోచనా పరుడు కనుక స్వర్ణాంధ్రప్రదేశ్‌లో కులరహితమయిన అంబేద్కర్ ఆలోచించిన సమతుల్యతను తీసుకురావాలి. అదే విధంగా భారతదేశ రాజధానిని ఎక్కడో ఉంచడం కాదు, ఈ దక్షిణ భారత దేశంలో కూడా నడిపించగలం అనే ఆలోచనా విధానాన్ని అమలు చెయ్యగలిగే సత్తా గల మన ముఖ్యమంత్రిగారు దయచేసి దీనిని ఆలోచించి, అంబేద్కర్ చేసిన ఆలోచనా విధానాన్ని అమలు చెయ్యాలని, వ్యక్తిగతంగా వారికి మరొక సారి మనవి చేస్తూ, స్వర్ణాంధ్రప్రదేశ్‌లో కులరహిత సమాజమే కాదు, సాంఘిక భద్రతే కాదు, రాజకీయపరంగానే కాదు, ఆర్థికమైన అసమానతలే కాదు అన్నీ తొలగించే సత్తా గల ముఖ్యమంత్రిగారికి ,ఈ రెండవ రాజధానిని తేవడంలో పెద్ద ఇబ్బంది ఉండదని మరొకసారి మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

సమతుల్యతకి ఈ భారతదేశానికి రెండవ రాజధాని తీసుకురావడంలో ముఖ్యమంత్రిగారు తప్పకుండా సఫలీకృతం అవుతారని, యునానిమస్‌గా రెజల్యూషన్ పాస్ చేసి, అందరం కూడా ముఖ్యమంత్రిగారికి మద్దతునిచ్చి, మన యొక్క ఆలోచనా విధానాన్ని తెలియచేసి, అందరూ సహకరించాలని మరొకసారి మనవి చేస్తున్నాను. ఏది ఏమయినా ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం రెండవ రాజధాని అవసరమని చెబుతున్నాను.

శ్రీ వై.జి. శివరామి రెడ్డి(ఉరవకొండ): అధ్యక్షా, అనంతపురం జిల్లాలో పి.ఎ.బి.ఆర్ ద్వారా 10 టి.ఎం.సి ల నికర జలాలను ఇవ్వవలసిన అవసరం ఉంది. అట్లాగే గుత్తి బైపాస్ కెనాల్‌ను వెంటనే చేపడితే, ఇన్‌టైంలో పూర్తి చేస్తే, 16 వేల ఎకరాలకు సాగు నీరు ఇచ్చే పరిస్థితి ఉంది కనుక దానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆర్ అండ్ బికి సంబంధించి నేషనల్ హైవే వారికి మనవి చేస్తున్నాను. రు. 50 లక్షలు కల్వర్ట్స్ కోసం డిపాజిట్ చెయ్యడం జరిగింది. ఇంత వరకూ దీని మీద టెండర్స్ పిలవలేదు. వెంటనే టెండర్స్ పిలిచేలా చర్యలు తీసుకుని, వెంటనే పనులు చేపట్టాలని తెలియచేస్తున్నాను. అట్లాగే కరుకుముక్కల, ఆవలగి, ఆర్ కోటలోని దోనకల్, గడేకల్ నుంచి పాల్తూరు కెనాల్స్‌కు వాటర్ సరిగ్గా సప్లయ్ కావడం లేదు. వెంటనే టేకప్ చేసి, నీరు–మీరు కార్యక్రమం క్రింద తీసుకోవాలి. సుమారు 6 వేల ఎకరాలకు సాగు నీరు అంది, కోట్లాది రూపాయల విలువ గల పంట పండే అవకాశం ఉంది కనుక వెంటనే స్పందించాలని కోరుతున్నాను. గడేకల్లు చెరువును కూడా ఒకటిన్నర మీటర్లు పెంచాలని మంత్రిగారి దృష్టికి తెచ్చాము. కలేకుర్తి–వీరాపురం చెరువుల మీద లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలి. మాల్యం, కడేకల్ బ్రిడ్జిలను వెంటనే చేపట్టాలని ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను. ఇది 40 గ్రామాల ప్రజలకు ఉపయోగించే స్కీము. వెంటనే చేపట్టవలసిన అవసరం ఉంది. అట్లాగే పి.హెచ్.సిలను కట్టవలసిన అవసరం ఉంది. వజ్రకరూర్ పి.హెచ్.సిను అప్‌గ్రేడ్ చెయ్యాల్సిన అవసరం ఉంది.

శ్రీ వి. వేణుగోపాల రెడ్డి(కావలి): అధ్యక్షా, కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారికి సంబంధించినది. ఈ మధ్య వ్యాట్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లులు ఇంట్రడ్యూస్ చేశారు. ప్రభుత్వమయితే ఈ వ్యాట్ బిల్లును సదుద్దేశంతో చేయబడిందని చెప్పడం జరిగింది. అయితే మన రాష్ట్రంలో అనేక వేల మంది వ్యాపారస్తులు దీని మీద ఆందోళనగా ఉన్నారు. ముఖ్యంగా దీని వల్ల, మల్టీ ఎంట్రీ ట్యాక్స్ వల్ల సరిగ్గా ట్రాక్ చెయ్యడంలో ఇబ్బంది ఉంది. చిన్న చిన్న వ్యాపారస్థులు రికార్డ్సును ట్రాక్ చెయ్యడం కష్టమని, వ్యాట్ పద్ధతిని సరళీకృతం చెయ్యాలని అడుగుతున్నారు. తెలిసో, తెలియకో చేసిన చిన్న చిన్న పొరపాట్లకు కూడా చాలా శిక్ష వెయ్యడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. నేను కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడిగేది, వ్యాట్ విధానాన్ని సరళీ కృతం చెయ్యాలనే ఉద్దేశం ఉందా? లేక వ్యాపారస్థులతో అవగాహనా సదస్సులను పెట్టడానికి అవకాశం ఉందా?

శ్రీమతి కొండా సురేఖ(శాయంపేట): అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖకు సంబంధించినది. మంత్రిగారు లేరు. ఎవరు నోట్ చేసుకుంటారో ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఇది గ్రామ సేవకులకు సంబంధించిన సమస్య. రాష్ట్రంలో 55 వేల మంది గ్రామ సేవకులు రెవెన్యూ శాఖలో పని చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి పనిలోను వారు శ్రమ దానం చేస్తూ 24 గంటలు కూడా పని చేస్తున్నారు. ఆ విధంగా వారు డ్యూటీస్ చేస్తున్న సమయంలో, గ్రామ ప్రజల ద్వారా, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఎన్నో సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ఉద్యోగం ఉండడం వల్ల వేరే పనులు చేసుకోకుండా, దీనికే జీవితం అంకితం చేయడం జరుగుతోంది. ఇంతా చేస్తే, పర్మనెంట్ ఉద్యోగం కూడా కాదు. గవర్నమెంట్ కేవలం పార్ట్‌టైం ఉద్యోగస్థులుగానే గుర్తిస్తున్నారు. వీరిలో 98 శాతం ఎస్.సి, ఎస్.టి, బి.సిలు, మైనారిటీలకు చెందిన వారు ఉన్నారు. వారికి కనీస వేతనాలు ఇవ్వకపోగా, పార్ట్‌టైం వర్కర్స్‌గా ట్రీట్ చేస్తూ, 24 గంటలు వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. సర్పంచులకు, సెక్రెటరీలకు భయపడుతూ, వారు బ్లాక్‌మెయిల్ చేస్తున్నా, పని చేస్తున్నా కూడా నెలకు రు. 1000 మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారు. పెరిగిన ధరల దృష్ట్యా, పెరిగిన అవసరాల దృష్ట్యా ఈ శాలరీ సరిపోవడం లేదు.

మ.12.00

వీరు తమ కుటుంబాలను పోషించుకోవడం యిబ్బందిగా వుంది. ప్రభుత్వం గ్రామ సేవకుల రాష్ట్ర నాయకత్వంతో 2002 సంవత్సరంలో జరిపిన చర్చల సందర్భంగా ఏప్రిల్ 2002 నుండి వీరి వేతనాలను పెంచుతామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు , సబ్ కమిటీ మెంబరైన మంత్రిగారు కూడా హామీ యివ్వడం జరిగింది. హామీ యిచ్చి ఒకటిన్నర సంవత్సరం గడచినా యింకా హామీ నెరవేరలేదు. వారు తమ డిమాండ్స్ తెలుపుతూ పిటిషన్స్ పంపడం జరిగింది. వారి డిమాండ్స్‌ను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రామ సేవకులను పార్ట్‌టైమ్ వర్కర్స్‌గా ట్రీట్ చేయకుండా రెగ్యులర్ చేయాలనేది వారి డిమాండ్. రెండు – హామీ తేదీ నుండి గ్రామసేవకులు అందరికీ రు. 2500 చొప్పున కనీస వేతనం పెంచుతూ వెంటనే చెల్లించాలి. మూడు – అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శులుగా , నైట్ వాచ్‌మెన్‌గా నియమించాలి. జీవో ప్రకారం 20 శాతం మందికి ప్రమోషన్స్ యివ్వాలి. గ్రామ సేవకులను వేధింపులకు గురిచేసేటటువంటి 292 జీవోను రద్దు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీలు వున్న గ్రామసేవకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. గ్రామ సేవకులను సర్వే డిపార్ట్‌మెంట్‌లో నైట్ వాచ్‌మెన్‌గా నియమించాలి. ఈ డిమాండ్స్‌కు సంబంధించి స్పందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మామిడిపల్లి: అధ్యక్షా, ఇది మేజర్ యిరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన యిస్యూ. నా నియోజకవర్గం పరిధిలో గోదావరి నది క్రింద మేజర్ యిరిగేషన్ వుంది. గోదావరికి వరద తాకిడి వచ్చినప్పుడు , నదీపరీవాహక ప్రాంతంలోని కొబ్బరి చెట్లు, పేదవారి ఇళ్లు నదీగర్భంలో కలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం గోయర్స్ నిర్మాణం కోసం రు. 1 కోటి 12 లక్షలతో ప్రతిపాదన చేసి టెండర్స్ పిలవడం జరిగింది. గోయర్స్ నిర్మాణం కోసం మంత్రిగారు నిధులు విడుదల చేసి , నా నియోజకవర్గంలోని అప్పనపల్లి, పెదపట్నం మొదలైన ప్రాంతాలలో కావలసిన గోయర్స్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. పి.వి. రత్నయ్య(సూళ్లూరిపేట): అధ్యక్షా, నా నియోజకవర్గంలో 7,8,9 బ్రాంచ్ కెనాల్స్ వున్నాయి. అవి పూర్తి కావడానికి అవసరమైన నిధులను మంత్రిగారు మంజూరు చేసి , పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. పులికాట్ లేక్ భారతదేశంలోనే రెండవ అతి పెద్ద లేక్. ఈ సరస్సులో చేపలు పట్టడం ద్వారా 50 వేలమంది ఫిషర్‌మెన్ జీవిస్తున్నారు. ఎండాకాలంలో వాటర్ తమిళనాడు బార్డర్‌కు పోతుంది. ఇందువల్ల తమిళనాడు, ఆంధ్ర ఫిషర్‌మెన్ మధ్య తగాదాలు జరిగి, ఎంతోమంది చనిపోయే ప్రమాదం వుంది . అందువల్ల దాన్ని ఫ్రీ జోన్ చేయవలసిందిగా కోరుతున్నాను. యానాడు, యిర్కాం దీవుల్లో బాహ్య ప్రపంచం చూడని ప్రజానీకం వున్నారు. ఈరోడ్డు ఆర్ఐడియఫ్ దగ్గర పెండింగ్‌లో వుంది. దీన్ని పూర్తి చేయడం కోసం పంచాయతీరాజ్ మినిష్టర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు సముద్ర తీర ప్రాంతంలో సీకోస్ట్‌కు దగ్గరగా వున్న పేర్నాడు, కుర్ది మొదలైన చోట్ల రోడ్డులేక 22 గ్రామాల ప్రజలు బాధపడుతున్నారు. ఆర్ అండ్ బి మినిష్టర్ గారు చర్య తీసుకొని ప్రజానీకానికి రోడ్డు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి(పీలేరు): అధ్యక్షా, ఇది త్రాగునీటికి సంబంధించిన అంశం . పీలేరు పట్టణంలో రు. 4 కోట్ల 30 లక్షల నాబార్డ్ నిధులతో యింటిగ్రేటెడ్ వాటర్ స్కీమ్ శాంక్షన్ అయింది. టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసే సందర్భంలో క్యాన్సిల్ చేశారు. కారణాలేమిటో తెలియవు. ఈనాడు అక్కడ పరిస్థితి ఏమంటే, ట్యాంకర్స్‌తో నీరు తోలుతూ చాలామంది డబ్బు సంపాదించుకుంటున్నారు. ఆ స్కీమును వెంటనే టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను. మానీరు సొసైటీ రిజిష్టర్ చేసి, ఆ సొసైటీ నుండి రు. 21.5 లక్షలు కేటాయించడం కూడా జరిగింది. జిల్లా మినిష్టర్ కూడా డిఆర్‌డిఎ మీటింగ్‌లో హామీ యిచ్చారు. కారణాలు తెలియవు. డబ్బు కట్టినప్పటికీ నాలుగు నెలలుగా టేకప్ చేయలేదు. అందువల్ల తక్షణమే టేకప్ చేయడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. యన్. సుధాకరరావు(చెన్నూరు): అధ్యక్షా, ఇది లా మినిష్టర్ గారికి సంబంధించిన అంశం . వారు సభలో లేరు. తొర్రూరు మునిసిఫ్ కోర్ట్ గురించి ఆనరబుల్ హైకోర్ట్ రికమండ్ చేసింది. ముఖ్యమంత్రిగారు కూడా హామీ యిచ్చారు. రెండు ఎకరాల ల్యాండ్ కూడా వుంది. తొర్రూరులో మునిసిఫ్ కోర్ట్ శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును తొర్రూరులో రెవిన్యూ మంత్రిగారు త్వరలో శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ మంత్రిగారిని ఆటోనగర్ గురించి కోరుతున్నాను. మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. 311 నుండి 330 వరకు ల్యాండ్ ఆక్విజిషన్ పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. నర్సన్నపేటలో రెసిడెన్షియల్ స్కూల్ శాంక్షన్ చేయవలసిందిగా వెల్ఫేర్ మినిష్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కె.పి. కొండారెడ్డి(మార్కాపూర్): అధ్యక్షా, యిస్యూ మేజర్ యిరిగేషన్ మినిష్టర్ గారికి సంబంధించింది. ప్రకాశం జిల్లాలోని ఇరుగొండ ప్రాజెక్టుకు పెద్దలు, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసి నేటికి 8 సంవత్సరాలయింది. ఈ ప్రాజెక్టు విలువ దాదాపు రు. 1500 కోట్లు. దీని క్రింద ప్రకాశం, నెల్లూరు, కడప, ఈ మూడు జిల్లాలలోని 4 లక్షల 38వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. సాధారణ ఎన్నికల్లో అయితేనేమి, పార్లమెంట్ ఎన్నికల్లో అయితేనేమి ముఖ్యమంత్రిగారు మార్కాపురం టౌన్‌కు నాలుగుసార్లు రావడం జరిగింది. వారు వచ్చిన సందర్భాల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈయొక్క రు. 1500 కోట్లలో యిప్పటివరకు రు. 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మా ప్రకాశం జిల్లాలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. మార్కాపురం పట్టణంలో మాత్రమే కాకుండా 50 అప్‌ల్యాండ్ గ్రామాలలో కూడా నీరు లేదు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.
మ. 12.10

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (బూర్గంపహడ్):- అధ్యక్షా, మా ఖమ్మం జిల్లాలో ఇవ్వాళ అనేక జీవ నదులు ఉన్నాయి. గోదావరి, శబరి, కిన్నెరసాని, ఇంకా అనేక జీవనదులు మా జిల్లాలో ఈఅనేక చిన్న చిన్న నదులు ఉన్నాయి. ముఖ్యంగా కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాణం తర్వాత దాని యొక్క నీరు ఈ రోజు విద్యుత్ కేంద్రానికి ఉపయోగిస్తున్నారు. గతంలో కెటిపి విద్యుత్ కేంద్రం ఉన్నటువంటి స్థానిక కిన్నెరసాని ద్వారా రైతులకు 10 వేల ఎకరాలకు నీరు ఇస్తామన్న ఒక అగ్రిమెంటు ఉందని చెబుతున్నారు. కాబట్టి ముఖ్యంగా బూర్గంపాడు మండలంలో ఉన్నటువంటి సన్నకారు, చిన్నకారు రైతులకు , హరిజన, గిరిజనులకు ఉపయోగపడేట్లుగా ఈ కిన్నెరసాని నది ఉంది. కాబట్టి దీని ద్వారా ప్రజలకు నీరు అందించాలని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే మిగతా నియోజక వర్గాలలో మారు మూల ప్రాంతాలలో ఉన్న వెళ్లేలపాడు, కుక్కునూరు, మిరపాక, అశ్వాపురం, మణుగూరు, ములకలపల్లి అనేక మండలాలలో పూర్తిగా గిరిజనులు ఉంటున్నారు. అక్కడ కొండలు కోనలు, వాగులు ఉంటాయి. ఆ వాగుల మీద చిన్నచిన్న ట్యాంకులు నిర్మించగలిగితే ఈ నాడు వచ్చినటువంటి కరువు పరిస్థితులలో ఒక పంటను అయినా పండించుకునే ఆస్కారం ఉండేది. కాబట్టి దయచేసి బూర్గంపాడు 7 మండలాలలో చిన్నచిన్న చెరువుల నిర్మాణం చేపట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి):- అధ్యక్షా, ఇది డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించింది. ప్రతి సారీ మా రాయలసీమ తరపున ఈ డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి మాట్లాడవలసి వస్తున్నది. 40 సంవత్సరాలుగా ఎప్పుడూ లేనటువంటి విధంగా, ఈ మూడు సంవత్సరాలూ కరువు వచ్చింది. దానిని గురించి ప్రభుత్వమూ, అందరు సభ్యులు కూడా చెబుతున్నారు. కానీ దీని కోసం ఎటువంటి చర్యలూ ఇంతవరకూ స్పష్టం చేయలేదు. మానేరు కింద కొన్ని ప్రోగ్రామ్సు ఇచ్చారు. వాటర్ స్కీంలు ఇచ్చారు. వాటికి 10 శాతం కడుతున్న స్కీమ్‌లు శాంక్షన్ చేసి, ఆర్‌డబ్ల్యుఎస్ వారు చెబుతున్నారు. కానీ నిజంగా చిత్తూరు జిల్లాలో రైతులందరూ కూడా వర్షాలు లేక, నీరు లేక నీటి కోసం బోర్ వెల్సు వేసుకునేందుకు అప్పులు చేయడం జరిగింది. అయినప్పటికీ బోర్ వెల్స్‌లో నీరు రావడం లేదు. పంటలు పండటం లేదు. అందువల్ల అప్పులు తీర్చలేక పోతున్నారు. బలవంతపు రుణ వసూళ్ల చేత రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులలో ఉన్నారు. ఇంతకు ముందు ఇలాంటి పరిస్థితులలో ఎమ్మెల్యేలకు రూ. 50 లక్షల ఫండ్సు రాజీవ్ టెక్నాలజీ ద్వారా, పైలెట్ ప్రాజెక్టు కింద సెంట్రల్ గవర్నమెంటు స్కీమ్స్ శాంక్షన్ చేస్తే మాచింగ్ గ్రాంటు 10 శాతం చెల్లించి చాలా వరకు సులభతరంగా వాటర్ స్కీమ్స్‌ను చేయించుకునే వారు. ఈ నాడు 91 కాంగ్రెసు ఎమ్మెల్యేలు ఉన్నారని, ఈ రూ. 50 లక్షల ఫండును క్యాన్సిల్ చేయడం సబబు కాదు. ఇది ఎలా ఉందంటే, ఎవరో వారికి ఒక కన్ను పోతే, వాళ్లకు రెండు కళ్లూ పోవాలని చెప్పి చూసినట్లుగా, కాంగ్రెసు పార్టీ వారు 91 మాత్రమే ఉన్నారు. అక్కడ వారంతా చాలా మంది ఉన్నారు. వారికి రెట్టింపు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరు సభ్యులూ కూడా నియోజకవర్గాలలోకి వెళ్లడానికి కష్టంగా ఉంది. ఎంపీలకు రూ.2 కోట్ల డబ్బు ఇస్తున్నారు. దానిని మళ్లీ రూ.3 కోట్లుగా చేయబోతున్నారు. ఎమ్మెల్యేలకు కనీసం కోటి రూపాయలిస్తే నియోజకవర్గాలలో తిరగడానికి అవకాశం ఉంటుంది. 5 శాతం, 10 శాతం గానీ మేచింగ్ గ్రాంట్ పే చేస్తే, వాటర్ స్కీములు సులభంగా పూర్తి కావడానికి వీలుంటుంది. ఈ స్కీములు పెట్టినప్పటి నుంచీ ఏ ఒకటి రెండో విజయవంతం అయినాయి కానీ, అన్నీ విజయ వంతం కాలేదు. కాబట్టి ముఖ్యమంత్రి గారు తప్పనిసరిగా డ్రింకింగ్ వాటర్ స్కీము కొరకు ఎమ్మెల్యేలకు కోటి రూపాయలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయమై ఇంతకు ముందు గౌ. శాసన సభ్యులు పురుషోత్తమ రెడ్డి గారు కూడా చెప్పారు. ఈ విషయంలో తెలుగు దేశం, కాంగ్రెసు, ఎంఐఎం, సిపిఐఎం అందరి ఎమ్మెల్యేలకు ఉన్నటు వంటి ప్రాబ్లెం. కాబట్టి అందరూ దీనిని సపోర్టు చేయాలి. ముఖ్యమంత్రి గారు కంపల్సరీగా దీనిని దృష్టిలో పెట్టుకుని, ఎమ్మెల్యేలకు కోటి రూపాయలను ఇచ్చి అభివృద్ధి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి) :- అధ్యక్షా, మహబూబునగరు జిల్లా భారతదేశంలో వెనుకబడిన 7 జిల్లాలలో ఒక జిల్లా. అనంతపురం జిల్లా తర్వాత మహబూబునగరు జిల్లా రెండవది. అభివృద్ధి లోనే కాకుండా అక్షరాస్యతా విషయానికి వస్తే, ఈ జిల్లాలో 50 శాతం మంది చదువుకున్నవాళ్లున్నారు. అదే విధంగా జిల్లా కూడా సగం మాత్రమే అభివృద్ధి చెందింది. గౌ. ముఖ్యమంత్రి

గారి ఆధ్వర్యంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నది. అదే విధంగా మా జిల్లా నుంచి వలస వెళ్లే వారు కూడా చాల ఎక్కువ మంది ఉన్నారు. అనేక ప్రాంతాలకు, రాష్ట్రాలకు రైతు కూలీలు వలసలు పోతున్నారు. అదే విధంగా మా జిల్లాలో ఉన్నటువంటి కృష్ణానదిపై సర్వే చేసిన పెండింగు ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. ఈ రోజు బీమా ప్రాజెక్టు, సంగంబండ ఫేజ్ 1,2, జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నిర్మాణం, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు దీనికి ప్రత్యేకమైన ప్యాకేజీ కింద అనంతపురం జిల్లాలో అనంతపురం జిల్లాలో ఏ విధంగా ప్యాకేజీ ఇచ్చారో ఆ విధంగా మహబూబునగరు జిల్లాకు సుమారు రూ.500 కోట్లు ప్యాకేజీ ఇస్తే , మా జిల్లాలో పేదల వలసల నివారణ కార్యక్రమం, అక్షరాస్యతను సాధించడానికి అవకాశం ఉంటుంది. అలాగే మా జిల్లాలో రోడ్ల పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. దానితో బాటు చిన్న నీటి వనరులు, చెక్ డ్యామ్సు, పెర్కులేషను ట్యాంక్సు కొరకు రూ.100 కోట్లు ప్రత్యేకమైన ప్యాకేజీగా ప్రకటించి, రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా మహబూబు నగరుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ విషయమై అసెంబ్లీలో అన్ని పక్షాలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్సు, శాసనసభ్యులు కూడా మాట్లాడటం జరిగింది. దీనిని గురించి నిర్దిష్టమైన కార్యక్రమాలు సూచించడం లేదు. గౌ. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం హయాములో తప్పకుండా మా జిల్లాకు ప్రత్యే కించి గుర్తింపు ఇస్తారన్న నమ్మకంతో మా జిల్లా ప్రజానీకం ఉంది. ఆ విధంగా గుర్తించి, ప్రత్యేకమైన ప్యాకేజీ ఇచ్చి అన్ని అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా మా జిల్లాకు నిధులు కేటాయించాలని తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెదపల్లి):- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖా మంత్రికి సంబంధించిన ఇష్యూ. ప్రతి మీటింగులోనూ స్పెషల్ మెన్షన్ టైములో గానీ, ఏదో ఒక టైములో నేను ఈ విషయాన్ని సభ దృష్టికి, పంచాయతీరాజ్ మంత్రి గారి దృష్టికి తెస్తూనే ఉన్నాను. మా పెద్ద పల్లి పట్టణంలో 62 వేల జనాభా ఉంది. 35 సంవత్సరాలకు పూర్వం గ్రామ మునిసిపాలిటీ ఉండేది. అప్పుడు అక్కడ వాటర్ సప్లయి స్కీము చేశారు. తర్వాత అది తుప్పు పట్టిపోయింది. మరి దానికి మంచినీళ్లు కావాలి. మంచినీరు లేక ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని సభ దృష్టికి తెస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా మంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. కాని మా అభ్యర్థనలు, విజ్ఞాపనలూ అన్నీ కూడా మంత్రి గారి టేబుల్ మీదనే ఆగిపోతున్నాయి తప్ప, మా పెద్దపల్లి పట్టణానికి నీరు రావడం లేదు. ఈ పట్టణంలో నివసిస్తున్న పేద ప్రజానీకం త్రాగడానికి మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రజల దాహార్తి తీర్చడానికి మంత్రి గారు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ఎఆర్‌డబ్ల్యుఎస్‌లో దీనిని చేయాలని కోరుతున్నాను. చివరగా ఒకటే కోరుతున్నాను, అసలు ఇస్తారా లేదా? లేచి సభలో చెప్పమనండి. ఏఆర్‌డబ్ల్యుఎస్ కనీసం ఏమి చెబుతుందో తెలుసుకోండి. తిండి పెట్టకపోయినా ఫరవా లేదు. ఇళ్లు ఇవ్వకపోతే ఫరవా లేదు. భవనాల అవసరం లేదు. మేము త్రాగడానికి నీరు అడుగుతున్నాము. నీరివ్వండి . నీళ్లు లేకపోతే కష్టం. పెద్దపల్లి డివిజన్ హెడ్ క్వార్టర్.
మ.12.20

డా.పి.శంకర్‌రావ్:అధ్యక్షా, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు ఉద్యోగాలలో పదోన్నతులు కల్పించేందుకు ఉద్దేశించిన 92వ రాజ్యాంగ సవరణ బిల్లును నవంబరు, 2001 పార్లమెంటు ఆమోదించింది. ఈ సవరణ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంలోని ఎస్.సి., ఎస్.టి, ఉద్యోగస్థులకు ప్రమోషన్సులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి , వెల్ఫేర్, అండ్ గ్రీవెన్‌సెస్ శాఖ, జూన్ 10,2002 తన లేఖ ద్వారా కోరినారు. 17.6.1995 నుండి అమలుపర్చేటట్లు చూడాలని కేంద్ర ప్రభుత్వం అన్నీ రాష్ట్రాలకు డి.ఒ. నెం .36028/31/2001/`ఎస్టాబ్లిష్‌మెంటు/ఆర్.ఇ., తేదీ 10.6.2002, జి.ఒ.1, మినిస్ట్రీ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్‌సెస్ అండ్ కంపెనీ ఎఫైర్సు కోరినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘింక సంక్షేమ శాఖ విడుదల చేసిన జి.ఒ.నెం .5, తేదీ 14.2.2003 లోపభూయిష్టంగా వుంది.జీవం లేని జీ.ఒ. ఇచ్చారు. ఎస్.సి., ఎస్.టి.,లకు ఉద్యోగస్థులకు ప్రమోషన్సు కల్పించేదిగా లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్గాల వారికి కంటితుడుపు చర్యగా తీసుకొన్న నిర్ణయం మాత్రమే. ఈ జి.ఒ.లో ఉన్న లోపాలను మీ ద్వారా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగస్థులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ తేది 14.2.2003 నుంచి మాత్రమే అమలు అవుతుందని తెలియచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం 1995 నుంచి అమలు చేయాలని స్పెసిఫిక్‌గా రాసింది. 92 రాజ్యాంగ సవరణ ప్రకారంగా ప్రమోషన్సులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ 17.6.1995 నుంచి అమలుపర్చాలి.

క్యాడర్ స్ట్రెంథ్ 5 లోపుగా ఉన్నట్లయితే ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ వర్తింపచేయరు. ఇది చాలా అన్యాయం , ఉన్న ఉద్యోగాలలో 5గురుకు మించి ప్రమోషన్సు జరిగే అవకాశాలు లేవు. ప్రమోషన్సు అమలు పర్చుటకు తేదీ, 1.9.2002 ప్యానల్ లిస్టు తయారు వుంటే ఎస్.సి.,ఎస్.టి, ఉద్యోగులకు వర్తించదు. ఉదాహరణకు పంచాయితీరాజ్ డిపార్టుమెంటును చూడండి, 1.9.2002నాటికి లిస్టు తయారు చేసినప్పటికి 5 నెలల వ్యవధిలో అక్రమ ప్యానల్ లిస్టులు తయారు చేశారు, దీని ఫలితంగా ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగులకు కనీసం 10 సంవత్సరాల వరకు ఈ జి.ఒ. వల్ల ఏమి లాభం జరగదు, ఇల్లీగల్ జి.ఓలు తీసి ప్రమోషన్సు ఈ 5 నెలలు కాలంలో ఇచ్చారు.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఈ 5 నెలల కాలంలో ఏ ఒక్కరికి ప్రమోషన్సు ఇవ్వలేదు వారికి తప్పుడు సమాచారం వున్నట్లు వుంది.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు సబ్జెక్టును మిస్‌లీడింగ్ చేసి సమాచారం చెబుతున్నారు. 85 రాజ్యాంగ సవరణ అనుసరించి ఒక enabling clause ను పొందుపర్చడం జరిగింది. క్లాజ్‌ను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన జి.ఒ.ను ఇస్యూ చేయడం జరిగింది. It is a most revolutionary and historic G.O.అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 12 లక్షల మంది ఉద్యోగస్థులు వుంటే 2 1/2లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగస్థులు ఈ జి.ఒ.ద్వారా లబ్దిపొందుతున్నారని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.పి.శంకర్‌రావు:అధ్యక్షా, జలచైతన్యం గురించి ఒక మాట చెప్పదల్చాను. కేంద్ర ప్రభుత్వం వారు డిప్యు ఇరిగేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. 10 సంవత్సరాల క్రితం అబ్జర్వేషన్, కన్జర్వేషన్ అట్‌మోస్టు యుటిలైజేషన్ వాటర్ రిసోర్‌సెస్ దాని విషయంలో ఎన్నో చర్యలు తీసుకున్నాము. అప్పుడు లీటర్ బాటిల్ ధర 10 రూపాయలు వుంటే ఇవాళ నీటి సమస్య తీవ్రంగా వుంది. 2025 నాటికి food will be cheaper while the water will be costlier. ప్రకారం నీటికి కటకట రాబోతు ఉన్నది.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు):అధ్యక్షా, మా నియోజకవర్గంలో నీటివనరులు అపారంగా ఉన్నాయి. పాకలేరు, ముర్రేడు, కిన్నరసాని మహానదులు ప్రవహిస్తూ వుంటాయి. జలచైతన్యానికి సంబంధించి చర్చ మన హౌస్‌లో జరిపాము. దానికి సంబంధించి చూసినప్పుడు నీటివనరులను అన్నీటిని అభివృద్ధి చేయాలి. గార్ల మండలంలో ముల్కనూరు ప్రాజెక్టును నిర్మించినట్లయితే డోర్నకల్, పాలేరు, ఇల్లెందు, సుజాతానగర్ నియోజకవర్గాలలో మొత్తం 30 వేల ఎకరాల భూమికి నీరుఅందుతుంది. అట్లాగే ఇల్లెందు మండలంలోని ముర్రేడు వాగుమీద పులిగొండ్ల ప్రాజెక్టును నిర్మాణం చేసినట్లయితే టేకులపల్లి,పాల్వంచ మండలాలలో నీరు పారుతుంది, మొత్తం 20 వేల ఎకరాలకు సాగులోకి వస్తుంది. నీటివనరులను అభివృద్ధి చేయడానికి చర్యలను తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా గిరిజన ప్రాంతాలలో భూమి దున్నుకొనే వానికి పట్టా హక్కు లేదు.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ(పాలకొల్లు):అధ్యక్షా, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజికి నీరు రాకపోవడంవల్ల సాగునీరు, త్రాగునీరు సమస్య ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది. ధవళేశ్వరం నుంచి రాజమండ్రీ బ్రిడ్జి వరకు ఎక్కువగా ఇసుక మేట ఉండడంవల్ల నీరు ఎక్కువగా ఉండడానికి అవకాశం ఉండడం లేదు. అవి అన్నీ క్లియర్ చేయించమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణా ఏరియాల్లో ప్రాజెక్టులకు 8, 10 వేల కోట్ల రూపాయలు కావాలని అన్నారు. ఈ విషయంలో పోలవరాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్రయత్నం చేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. వరద రామారావు(తెర్లాం):అధ్యక్షా, విజయనగరం జిల్లాలో పనికి ఆహారం పథకం క్రింద హర్‌ప్రీత్‌సింగ్ కలెక్టరుగా ఉన్నప్పుడు రెండు లక్షల బియ్యం సరిపడ వర్క్సు శాంక్షన్ చేశారు. ఆ తరువాత కొత్త కలెక్టరు వచ్చిన తరువాత లక్షా,53 వేల వర్క్సు చేశారు. పనికి ఆహార పథకం క్రింద చేయనవి క్యాన్సిల్ చేయడం జరిగింది. ఆర్ అండ్ బి వర్క్సు కూడా టెండరు అయినట్టి 85 లక్షల రూపాయలు మెయిన్‌టెయిన్స్ వస్తుంది. ఒక లేయర్ అయిన తరువాత ఇంతవరకు 8 నెలలు బిల్లు ఇవ్వకపోవడం వల్ల లేబర్ వలస పోతున్నారు. వాళ్లకి ఇవ్వవలసిన బియ్యం ఇవ్వకపోవడంవల్ల 5.65 పైసల బియ్యాన్ని 8 రూపాయలు చేసి ఇస్తున్నారు.

మ.12.30

23వేల టన్నులు బియ్యం వచ్చినా దానిని అమలు చేయనిదే ఇవ్వడం లేదు. బియ్యాన్ని వెంటనే రిలీజ్ చేసి విజయనగరం జిల్లాని ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. జనార్ధన్(చిన్నూరు)ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మన రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో సింగరేణి బొగ్గు బావులున్నాయి. దీని వల్ల లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి లభించింది. వారికి సంబంధించి 7వ వేజ్ బోర్డు అగ్రిమెంట్ చేయకపోవడం వల్ల చాలామంది వేతనాలలో నష్టపోయే అవకాశం ఉంది. దీనికి సంబంధించి మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు చేసి 7వ వేజ్ బోర్డు అగ్రిమెంట్ అయ్యేలా చ ర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో సింగరేణి బొగ్గు బావులలో యంత్రాల కొనుగోలు విషయంలో అవినీతి జరిగిందని హౌస్ కమిటి వేశారు. దాని రిపోర్టు ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయడం జరిగింది. దానిలో దోషుల మీద చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చదలవాడ కృష్ణమూర్తి(తిరుపతి)ః అధ్యక్షా, తిరుపతి నియోజక వర్గంలో రేణిగుంట మండలంలో వెనుకబడిన వర్గాల వారు చాలా ఎక్కువ మంది ఉన్నారు.ఆ మండలంలో బిసి విద్యార్థులకు, బాలికలకు ఒక హాస్టల్, బిసి కోఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ స్కూలును నెలకొల్పాలని బిసి శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్)ః అధ్యక్షా, డోర్నకల్ లో ఆకేరు, పాలేరు, మున్నేరు నదులు ప్రవహిస్తున్నాయి. మున్నేరు నది లిఫ్ట్ ఇరిగేషన్‌కు కొత్తూరు వద్ద చెక్‌డ్యామ్ కట్టాలి. ఆకేరునదికి ములకలపల్లి, బీచ్‌రాజ్‌పల్లి, ఉల్లెపల్లి, ఉగ్గంపల్లి, ఇస్సంపల్లి వద్ద చెక్‌డ్యామ్స్ కట్టాలి. పాలేరు నదికి తాళంచర్ల, తాళం ఉగ్గం వద్ద చెక్‌డ్యామ్స్ కడితే డోర్నకల్ నియోజక వర్గం మ్రిపెడలో భూగర్భ జలం పెరిగి రెండు వైపుల ఉన్న గ్రామాల రైతులకు లాభం జరుగుతుంది. ఒక్కొక్క చెక్‌డ్యామ్‌కు రు.45లక్షలు ఖర్చు అవుతుంది. నీరు మీరు కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కాబట్టి మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు దీనిని నోట్ చేసుకొని చెక్‌డ్యామ్స్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చెక్‌డ్యామ్స్ వేరే నియోజక వర్గాలలో కూడా కట్టినట్లయితే , వర్షాల ద్వారా నీటి నిల్వలు పెరిగి భూగర్భ జలం పెరిగి ఆ మండలాలలో వ్యవసాయం పెరిగే అవకాశం ఉంది. మంత్రిగారు ఈ చెక్‌డ్యామ్స్‌ను మంజూరు చేయాలని నా నియోజక వర్గ ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాను. దీని గురించి డిడిఆర్‌సి మీటింగులో నేను, మా జిల్లాలోని ఎమ్.ఎల్.ఎ.లు కూడా మంత్రిగారి దృష్టికి తెచ్చాము. దీని గురించి ముఖ్యమంత్రిగారికి ఒక లెటరు కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి దీని మీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా.డి.శివరామ్ః అధ్యక్షా, పొగాకు రైతుల దురవస్థ గురించి శాసనసభ సమావేశాలలో ప్రస్తావనకు వచ్చింది. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించి రైతులను పిలిచి ఒక సమావేశం పెట్టడం జరిగింది. టొబాకో బోర్డు ఈ మార్కెట్‌లో ఇంటర్‌వీన్ కావాలని తీర్మానం పాస్ చేసి సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపడం జరిగింది. దీని గురించి ప్రధాన మంత్రిగారిని,

డెలిగేట్సు వెళ్లి కలవడం జరిగింది. ఆనాడు పాజిటివ్‌గా మాట్లాడి, ఇప్పటి వరకు దాని మీద డెసెషన్ తీసుకోలేదు. అది ఆలస్యం అయితే వ్యాపారస్థులు లాభ పడి, రైతులు నష్టపోతారు. అగ్రికల్చర్ మినిస్టరుగారు లేరు కాబట్టి రెవిన్యూ శాఖామంత్రిగారు నోట్ చేసుకొని ఇన్ఫర్మేషన్ ఇస్తే వెంటనే రైతులకు బెనిఫిట్ జరుగుతుందని తెలియ చేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి వెంటనే దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి(చేవెళ్ల): అధ్యక్షా, మొహిదీపట్నానికి పది కి.మీ.ల నుండి చేవెళ్ల నియోజక వర్గం మొదలు అవుతుంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు హైదరాబాదులోనే ఉన్నాయి. ముఖ్యంగా డిగ్రీ చదివే పిల్లలకు అక్కడ డిగ్రీ కాలేజి లేకపోవడం వల్ల హైదరాబాదుకు రావలసి వస్తుంది. ఉద్యోగస్తులు కూడా చాలా మంది రోజూ హైదరాబాదుకు వస్తూనే ఉన్నారు. దాదాపు నలభై కి.మీ.ల దూరంలో పదహారు ఇంజనీరింగు కాలేజీలు, ఆరు బి.ఇడి. కాలేజీలు , రెండు ఎమ్.సి.ఎ. కాలేజీలు ఉన్నాయి. సాయంత్రం నాలుగు గంటల నుండి విద్యార్థులు బస్సుల కోసం వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం మొయినాబాద్ వరకు ఉన్న బస్ సర్వీసును, సబర్బన్ బస్ సర్వీసును చేవెళ్ల వరకు పొడిగించాలని కోరుతున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు ఈ సబర్బన్ బస్ సర్వీసును నడిపిస్తామని చెప్పారు. దీని వల్ల ప్రజలకు ఉపయోగమే కాకుండా, ఆర్‌టిసికి కూడా లాభం కలుగుతుంది. ఆ విధంగా చేసినట్లయితే ముఖ్యమంత్రిగారి హామీ నెరవేర్చినట్లు అవుతుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, నా భద్రాచలం నియోజక వర్గంలో శబరి, గోదావరి, సీలేరునదుల వల్ల అక్కడ అపారమైన నీటి వనరులున్నాయి. వాజేడు మండలంలో కృష్ణాపురం వద్ద మోడిగుంట వాగుకు ప్రాజెక్టు కడితే పదివేల ఎకరాలకు నీరు వస్తుందని అంచనా. పాలెం వాగుకు వెంకటాపురం మండలంలో ప్రాజెక్టు కడితే పది వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. చర్ల మండలంలో వద్దిపేట వద్ద చెక్‌డ్యామ్ కడితే అక్కడున్న గిరిజన గ్రామాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దుమ్ముగూడెం మండలంలో లచ్చిగూడెం దగ్గర బోసివాగుకు చెరువు నిర్మిస్తే 1500 ఎకరాలకు సాగునీరు వస్తుంది. దుమ్ముగూడెంలో గోదావరి నదిపై ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం బడ్జెట్‌లో అలకేషన్ ఇచ్చింది. ఆ నీరు మొత్తం ఇతర జిల్లాలకు, బూర్గంపాడుకు పోతుంది. గోదావరి నదిపై ఎత్తిపోతల పథకానికి సంబంధించి దుమ్ముగూడెంలో డైవర్షన్ ఛానల్ పెట్టినట్లయితే దుమ్ముగూడెంలో ఉన్న అన్ని గిరిజన గ్రామాలకు సాగునీరు అందుతుంది. అందువల్ల అక్కడ డైవర్షన్ పెట్టాలని కోరుతున్నాను. చింతూరు మండలం నేలకోడూరులో సీలేరు నదిపై పెద్ద ప్రాజెక్టు కడితే చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం మండలాలలో ముప్పై వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని తెలియ చేస్తున్నాను. దాని వల్ల అక్కడి రైతాంగానికి చాలా ఉపయోగం కలుగుతుంది.............

శ్రీ మాతంగి నర్సయ్య(మైడారం): అధ్యక్షా, నా నియోజక వర్గంలో కోల్‌మైన్స్, ఎన్‌టిపిసి, బిపిఎల్, ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ పెట్టారు. ఈ ఫ్యాక్టరీలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం కోసం వేలాదిమంది పేద రైతులు బడుగు, బలహీన వర్గాల రైతుల యొక్క భూములను ఈ పారిశ్రామికాభివృద్ధి కోసం త్యాగం చేసి ఇస్తే ప్రభుత్వం వారికి సరైన ధర చెల్లించలేదు. కనీసం వారికి నాలుగవ వంతు ధర కూడా చెల్లించకపోవడం వల్ల ఆ పైసలు తీసుకున్న తరువాత వారు కోర్టుకు వెళ్లారు. పైరవీకార్లు, అడ్వకేట్సు, బ్యాంకర్స్ చేత మోసపోబడి వచ్చిన డబ్బులో 25 శాతం తీసుకుంటున్నారు.

మ.12.40

ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద రైతుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నో మంచి పథకాలు చేపడుతున్న సందర్భంలో దయచేసి ఈ ఈ మిడిల్‌మెన్ వ్యవస్థ లేకుండా మొట్టమొదటే పేద రైతులకు సరైన రేటు ఇచ్చి వాళ్లు కోర్టులకు వెళ్లకుండా చూడాలి. ఈ పేద రైతులకు జీవనాధారం భూములే, అటువంటి భూములను తీసుకున్నపుడు వారికి సరైన ధరను మొదలే ఇప్పించడం, కోర్టులకు వెళ్లకుండా చూడాలి. వాళ్లు కోర్టుకు వెళ్లినా తర్వాతైనా ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలి కాబట్టి అటువంటి వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకోవాలి. లింగాపూర్, రత్నాపూర్, రామగుండం గ్రామాలలో భూములు తీసుకున్న తర్వాత పెద్దపల్లి ఎడిబి బ్యాంకులో రూ. 52 లక్షలు కేవలం దళారీల ఎకౌంటుకు క్రెడిట్ అయింది. ఈవిధంగా ఎన్నో బ్యాంకుల్లో ఈవిధంగా లక్షలాది రూపాయలు దళారీల ఎకౌంటులో పడిపోయాయి. పేద రైతులకు సరిగా అందడం లేదు, కాబట్టి ప్రభుత్వం దయచేసి ఇటువంటి పద్ధతిని నివారించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ): అధ్యక్షా, ఇది ఆంధ్ర రాష్ట్రంలో వుండే లక్షలాది పొగాకు, మిర్చి రైతులకు సంబంధించిన విషయం . ప్రభుత్వం ఇంటర్‌వీన్ అయి పొగాకు బోర్డు తో పొగాకును కొనుగోలు చేయించడానికి చర్యలు తీసుకోవాలని 29 మంది ఎంపిలు, ఎంఎల్ఏ లు ఢిల్లీలో ప్రధాన మంత్రిని కలిసి వచ్చిన కూడా ఈరోజు వరకు పొగాకు బోర్డుతో పొగాకు కొనుగోలు చేయించడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదు. ముఖ్యమంత్రిగారు ఒకటి, రెండు సార్లు చెప్పినా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల పొగాకు రైతాంగం ఈనాడు నష్టపోతున్నారు. దయచేసి పొగాకు బోర్డును రంగంలోకి దింపి రైతులను కాపాడాలని కోరుతున్నాను.

మిర్చి విషయానికి వస్తే, గుంటూరు మార్కెట్ యార్డులో వ్యాపారస్తులందరూ సిండికేట్ అయి లక్షలాది క్వింటాళ్ల మిర్చిని అతి తక్కువ ధరకే తీసుకుని రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ, గుంటూరు మార్కెట్ యార్డులలోని వ్యాపారస్తులతో మార్కెటింగ్ డిపార్టుమెంటు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, రైతాంగానికి సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. పి. జగన్మోహన్ రావు(బొబ్బిలి): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా నియోజకవర్గంలో పంచాయతీరాజ్ నుంచి తీసుకున్న బొబ్బిలి – పెంటా, బొబ్బిలి నుంచి మక్వా వయా గోపాల్‌నాయుడు పేట ఈ రెండు రోడ్లు చాలా అధ్వా న్న పరిస్థితుల్లో వున్నాయి. 30 గిరిజన గ్రామాలకు దారి ఈరోడ్ల గుండా వెళుతుంది. ఈరోడ్ల ద్వారానే వేలాది టన్నుల చెరకు ఫ్యాక్టరీలకు వెళుతుంది. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల పేద రైతుల చెరకు బండ్లకు చాలా ఇబ్బంది ఏర్పడుతోంది. మేము మొన్న ముఖ్యమంత్రిగారిని కలిసి మాకు కూడా పది పనులను ఇవ్వమని అడిగిన దాంట్లో మొట్టమొదట ఈ రెండు పనుల గురించే అడిగాము. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ పనులపై స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

రెండవది ట్రైబల్‌రోడ్స్ . ఒకప్పుడు ప్రాజెక్టు ఆఫీసర్, ఐటిడిఏ శాంక్షన్ చేసిన రోడ్లు ఇవి. ఏవెలగవలస – నిమ్మలపాడు రోడ్డు మూడు కిలోమీటర్లుంది. దీనికి రూ. 5 లక్షలు ఇచ్చి అసంపూర్తిగా వదలేశారు. ఇంతవరకు పూర్తి చేయలేదు. అలాగే రామంద్ర వలస – మోసూరు వలస 8 కిలోమీటర్ల రోడ్డుంది. అది కూడా అసంపూర్తిగా వుంది. వీటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నాను.

వెంగళరాయసాగర్ ఎక్స్‌టెన్షన్ ఛానల్స్ వున్నాయి. రీజనరేటెడ్ వాటర్ వేస్ట్‌గా పోతోంది. మా నియోజకవర్గంలో జమీందారీ ట్యాంక్స్ చాలా వున్నాయి. ఈ ట్యాంక్స్‌ను రీజనరేటెడ్ వాటర్‌ను అనుసంధానం చేస్తే మెట్ట ప్రాంతంలో పంటలు పండడానికి అవకాశం వుంది కాబట్టి మీడియం ఇరిగేషన్ మంత్రిగారు దీనిపై దృష్టిని సారించాలి. End waters and

regenerated waters are going waste. మంత్రిగారు సభలోనే వున్నారు, దాన్ని తప్పకుండా టేకప్ చేస్తే ఉపయోగం జరుగుతుంది. దీన్ని నీరు–మీరు గాని, జల చైతన్యం క్రింద గాని టేకప్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి(తాండూర్)ః అధ్యక్షా, ఇది రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన విషయం . హెల్త్ మినిస్టర్‌గారు సభలో లేరు కాబట్టి పెద్దలు రెవెన్యూ మంత్రిగారు దీన్ని నోట్ చేసుకుని ఆయనకు తెలియజేయాలని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లా తాండూరులో జిల్లా ఆసుపత్రి మొదలై ఒక సంవత్సరం అయింది. ఆ ఆసుపత్రికి మహబూబ్‌నగర్ జిల్లా, మెదక్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం తదితర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. కాని అక్కడ డాక్టర్స్ సరిగా లేరు. వచ్చిన డాక్టర్లు కూడా లీవ్ పెట్టి వెళుతున్నారు. కాబట్టి అక్కడ డాక్టర్లు వుండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. ఎస్ . అరుణ(గుంటూరు–2)ః అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది పంచాయతీరాజ్ మంత్రిగారికి సంబంధించిన అంశం . గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి చాలా ఎక్కువగా వుంది. ఏదైనా గ్రామంలో ఒకటి, రెండు బావులుంటే అందులోని నీటిని, లేకుంటే బోర్లు వేసుకుని ప్రక్కన వుండే పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఆ నీటిని అనధికారికంగా తీసుకెళ్లి వ్యాపారం చేస్తున్నారు. దాని వల్ల గ్రౌండ్ వాటర్ టేబుల్ తగ్గిపోతోంది. అక్కడ వుండే గ్రామ ప్రజలు నీటిని కొనుక్కోవలసిన పరిస్థితి వుంది. ఎటువంటి అదుపు, ఆజ్ఞ లేకుండా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈవిధంగా విచక్షణా రహితంగా నీటిని తోడి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని ఆ గ్రామీణ ప్రజలకు న్యాయం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డి(అనంతపూర్)ః అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ మినిస్టర్‌కు సంబంధించిన విషయం . మాజిల్లాలో వరుసగా నాలుగు సంవత్సరాల నుంచి కరువు వచ్చి పశువులకు మేత లేకుండా ఇబ్బంది పడుతున్న పరిస్థితి అందరికీ తెలిసినప్పటికీ కూడా ఇంతవరకు ప్రభుత్వం పశుగ్రాసం సప్లై చేయలేదు. కాబట్టి అనంతపూర్ ఫార్మర్ సెగ్మెంటులో, హిందూపూర్ ఫార్మర్ సెగ్మెంటులో ఫాడర్ సెంటర్లను పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా వచ్చే సంవత్సరం క్రాప్ కోసం ఇప్పటి వరకు గ్రౌండ్ నట్ సీడ్స్‌ను ప్రొక్యూర్‌మెంటు చేయని పరిస్థితి వుంది. కాబట్టి నెక్స్ట్ ఇయర్‌కు కావలసిన సీడ్‌ను ప్రభుత్వం ద్వారా సప్లై చేయడానికి కృషి చేయాలి .

అలాగే మున్సిపల్ మినిస్టర్‌గార్కి సంబంధించిన విషయాన్ని అడుగుతున్నాను. మా అనంతపురం పట్టణానికి డ్రింకింగ్ వాటర్ పిఏబిఆర్ నుంచి గ్రావిటీ ద్వారా తీసుకరావడానికి ఎస్టిమేట్స్ రెడీ అయి శాంక్షన్ అయ్యాయి. హడ్కో ద్వారా లోను కూడా శాంక్షన్ అయింది. అయితే ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇవ్వలేకపోయినందు వల్ల అది జరిగే అవకాశం లేకుండా పోయింది. దయచేసి ప్రభుత్వం వెంటనే కౌంటర్ గ్యారంటీ ఇచ్చి ఆ కార్యక్రమం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మున్సిపాలిటీకి దాదాపు రూ. 5కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి రావాలి. ఇంతవరకు రిలీజ్ చేయలేదు. ఈ నిధులు వస్తే గాని మున్సిపాలిటీ వ్యవహారాలు జరిగే అవకాశం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 28, 30 సంవత్సరాల పాటు మా జిల్లా వాసులు కరువుతో అలమటిస్తున్నారు. ప్యార్‌లల్ కెనాల్స్ కోసం ప్రభుత్వపరంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మాజిల్లా శాసనసభ్యులు కర్ణాటక ప్రభుత్వంతో ఈ విషయంపై చర్చించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కడియం శ్రీహరిగారు చెప్పారు. మూడు సంవత్సరాలు అయినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్యార్‌లల్ కెనాల్స్ త్రవ్వడానికి, మా జిల్లాను శాశ్వతంగా కరువు నుంచి కాపాడడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ పది టిఎంసిలు డైవర్షన్ చేసి మా జిల్లాను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు(తుంగతుర్తి)ః అధ్యక్షా, ఇది హోం మినిష్టర్‌గార్కి సంబంధించిన అంశం . మా తుంగతుర్తి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగి ఎంతోమంది పేదల గుడిసెలు కాలిపోయి ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి గతంలో హోం మంత్రిగారు హామీ కూడా ఇచ్చారు. ఈ సంవత్సరం బడ్జెటులో దాన్ని పెట్టి త్వరగా అక్కడ ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

తుంగతుర్తి నియోజవర్గంలో తిరుమలగిరి మండలంలో గల ఫణిగిరి గ్రామంలో రెండు వేల సంవత్సరాల పూర్వం నాటి బౌద్ధ అవశేషాలు బయటపడ్డాయి. ఈ మధ్య ఆవిషయం పేపర్లలో కూడా వచ్చింది. అది వాస్తవం . రాష్ట్రంలో వున్న అమరావతి, విజయపురి లలో వున్న బౌద్ధ క్షేత్రాలకు వున్న ప్రాముఖ్యత ఈ ఫణిగిరి లో వున్న వాటికి కూడా వున్న విషయం వాస్తవం . కాబట్టి దీన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని పర్యాటక శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశకు సంబంధించి స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ఆఫీసును నల్గొండ నుంచి తిరుమలగిరికి షిఫ్ట్ చేయడం జరిగింది. అలాగే డివిజన్ కార్యాలయాన్ని కూడా షిఫ్ట్ చేసి త్వరగా 295 నుంచి 346 వ కిలోమీటర్ వరకు పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో వెలుగు ప్రాజెక్టు క్రింద రాష్ట్ర వ్యాప్తంగా వున్న డ్రాపవుట్స్‌ను బ్రిడ్జ్ స్కూల్స్‌లో చేర్పించారు. తర్వాత బ్రిడ్జ్ స్కూల్స్‌లో వున్న వారిని ఎపి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చేర్చడం జరిగింది. ఈవిధంగా చేర్పించబడిన పిల్లలకు వాస్తవంగా తల్లిదండ్రుల సపోర్టు వుండదు. వీరికి సోప్‌లకు, పేస్టులకు, నూనె తదతర వాటికి కేవలం రూ. 25 లు మాత్రమే ఇస్తున్నారు. అది సరిపోయే పరిస్థితి లేదు. దాన్ని పెంచవలసిన అవసరం వుంది. వీళ్లు రెగ్యులర్ స్కూల్స్‌లో చదువుకున్న విద్యార్థినులు కాదు. ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్ వున్న విద్యార్థినులకు సాధారణంగా తల్లిదండ్రుల సపోర్టు వుంటుంది. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ వుంటుంది. కాని ఈ బ్రిడ్జి స్కూల్స్ నుంచి వచ్చిన వాళ్లకు కనీసం చెప్పులు కొనుక్కోవడానికి, బట్టలు కొనుక్కోవడానికి కూడా స్థోమత వుండదు. తల్లిదండ్రుల నుంచి వీరికి ఎటువంటి సహాయం వుండదు. ఈరోజు రెగ్యులర్‌గా ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్‌లో వున్న వారికి రూ. 25 లు ఇస్తున్నారు, ఈరోజు వెలుగు ప్రాజక్టులో చదువుకుంటున్న వారికి కూడా రూ. 25 లే ఇస్తున్నారు. కాబట్టి దాన్ని పెంచాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి(హుజూరాబాద్)ః అధ్యక్షా, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలకు సంబంధించి చిరకాల కోరికగా మిగిలిపోయిన వరద కాలువ తొలి దశ నిర్మాణానికి గత సంవత్సరం లోక్ అదాలత్ ద్వారా సేకరించిన భూభాగంలో మొట్టమొదటిసారిగా టెండర్లు పిలిచి ఆ పనులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రిగార్కి, అదే విధంగా సంబంధిత మంత్రిగార్కి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఈ సంవత్సరం కరీంనగర్ జిల్లాలో భూసేకరణ చేపట్టి పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి కావలసిన నిధులను సమీకరించడానికి ప్రయత్నం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది పంచాయతీరాజ్ మినిష్టర్‌గార్కి సంబంధించినది. నా నియోజకవర్గం మధ్యలోంచి కాకతీయ కెనాల్ పోతోంది. పది కిలోమీటర్ల రేడియస్‌లో 52 గ్రామాల ప్రజలు పూర్తిగా ఫ్లోరైడ్ తో బాధ పడుతున్నారు. వీరభద్రయ్య కాంప్రెహెన్సివ్ వాటర్ సప్లై స్కీము కు సంబంధించి గత సంవత్సరం పూర్తిగా నివేదికలు తయారుచేసి ముఖ్యమంత్రిగార్కి ఇవ్వడం జరిగింది. దానికి నాబార్డు ద్వారా మంజూరు ఇవ్వడానికి హామీ ఇచ్చారు. ఈ స్కీమును పూర్తి చేయడానికి నాబార్డు ద్వారా నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్)ః  అధ్యక్షా,  ఇది హోం మినిస్టర్‌గార్కి సంబంధించిన విషయం .  ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గిరిజనులు  దాదాపు గత నాలుగు మాసాల నుంచి ఇప్పటివరకు ఇల్లీగల్ డెటెన్షన్ చేయబడడం జరిగింది. మామిడి మండలం,   జైరామ్‌తండా పర్మిటల్ గ్రామనివాసులు  గంగారామ్, ఈశ్వర్ అనే ఇద్దరు గిరిజనులు తమ జీవనం కోసం కలప తీసుకుని అమ్ముకోవడానికి పోయినపుడు  నిజాంబాదు జిల్లాలో  అక్కడ వుండే ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు చెందిన రవి మోహన్ అనే అధికారి వారిద్దరిని బంధించి ఇప్పటికి వరకు నాలుగు మాసాలు అయింది.    ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి, హోం మినిస్టర్‌గార్కి డిసెంబర్ ఐదవ తారీఖున ఉత్తరం ద్వారా తెలియజేయడం జరిగింది.   ఆ వ్యక్తుల గురించి ఇప్పటి వరకు ఎటువంటి ఆచూకీ తెలియరాలేదు.   హోం మినిస్టర్‌గారూ, దయచేసి ఆ ఇద్దరిగిరిజనులను కాపాడండి. ఎందుకంటే వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళన చెందుతున్నారు.  అసలు వాళ్లు బ్రతికి వున్నారా, చనిపోయారా అనే విషయం తెలియడం లేదు.   ఎన్నో సార్లు హోం మినిస్టర్‌గార్కి చెప్పడం జరిగింది.   మొత్తం నలుగురు గిరిజనులు కాగా, అందులో ఇద్దరు  అడవి పందుల నివారణ  కోసం పెట్టిన కరెంట్ షాక్‌వల్ల చనిపోయారు.  మిగతా ఈ ఇద్దరిని ఇల్లీగల్‌గా డీటెయిన్ చేయడం జరిగింది.  రవి మోహన్ అనే అధికారి వీరిని బంధించారు కాబట్టి తక్షణమే హోంమంత్రిగారు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.   ఎస్.పి. గార్కి కూడా మెస్సేజ్ పంపడం జరిగింది.    ఆ తండాలకు చెందిన రైతులు, గిరిజనులు కూడా వెళ్లి కలవడం జరిగింది.  కాని ఇంతవరకు ఆ ఇద్దరు రిలీజ్ కాలేదు.   గంగారామ్‌ను, ఈశ్వర్‌ను తక్షణమే విడిపించడానికి చర్యలు తీసుకోవాలని హోంమినిస్టర్ గారిని కోరుతున్నాను.

ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వున్న అనేక పెండింగు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని  మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని కోరడం జరిగింది.  ఇప్పటివరకు కొన్ని నిధులు కేటాయించారు.   మహబూబ్‌నగర్‌లో వున్న ప్రాజెక్టులు, దేవాదుల ఈవిధంగా అనేకమైనవి పెండింగులో వున్నాయి.    వీటన్నింటినీ తక్షణమే  పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రిని కోరుతున్నాను.

మరొక విషయమేమంటే విద్యుచ్ఛక్తి సమస్య .  ఏప్రిల్ పది వరకే వ్యవసాయదారులకు కరెంట్ సప్లై వుంటుందని ట్రాన్స్‌కో సిఎండి గారు ప్రకటించారు.   ఇప్పుడు వ్యవసాయానికి ఇస్తున్న త్రీ ఫేజ్ కరెంటును ఏప్రిల్ చివరి వరకు పగలు నాలుగు గంటలు, రాత్రి ఐదు గంటల పాటు ఇస్తే స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడుకోవడానికి అవకాశం వుంది.   ఆవిధంగా కరెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.సి. వెంకట్రాముడు(హిందూపూర్)ః    అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.   ఇది నలుగురు మంత్రులకు అదే విధంగా ముఖ్యమంత్రిగారికి కూడా సంబంధించిన విషయం . మేజర్ ఇరిగేషన్, ఇండస్ట్రీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్  మంత్రులు సమన్వయంతో ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు చేయవలసిన పని ఇది.   భారతదేశంలో అతి తక్కువ వర్షపాతం రికార్డు అయ్యే జిల్లా అనంతపురం .  హిందూపురం, మడకసిర, గోరంట్ల, పెనుగొండ నియోజకవర్గాలలో  భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయి.   పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు  మంచినీటి సమస్య పరిష్కారం కోసం రూ. 6కోట్లు  ఇచ్చారు.  మున్సిపల్ శాఖా మంత్రిగారు రూ. 5కోట్లు రిలీజ్ చేశారు.    కాని భూగర్భ జలాలు లేకపోవడం వల్ల మంచినీటి సమస్య పరిష్కారం కాలేదు.  ఈ నియోజకవర్గాలలో శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ఈ నాలుగు శాఖలను ముఖ్యమంత్రిగారు సమన్వయం చేసి కార్యక్రమాలను చేపట్టి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.   నాలుగు వందల అడుగుల వరకు బోర్లు వేసినా కూడా నీళ్లు పడడం లేదు.   వేసినబోర్లలో కేవలం యాభై శాతం మాత్రమే  సక్సెస్ అయ్యాయి.   అందుకని  పిఏబిఆర్ నుంచి గాని, చిత్రావతి రిజర్వాయర్ నుంచిగాని, హేమావతి రిజర్వాయర్ నుంచి గాని  వాటర్‌ను తీసుకుని శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎ. చంద్రశేఖర్(వికారాబాద్)ః అధ్యక్షా, రెవెన్యూ మినిష్టర్‌గార్కి, సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. ఈమధ్య కాలంలో దీని ప్రస్తావన పేపర్లలో కూడా వచ్చింది. ముఖ్యంగా ఎలక్షన్ కమిషన్ వాళ్లు చేసిన పార్లమెంటరీ అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్‌వ్యవస్థీకరణ చాలా అస్తవ్యస్తంగా జరిగింది. ప్రజలకు ఇబ్బందిగా వుండే విధంగా చేశారని పత్రికలలో చూడడం జరిగింది. పార్లమెంటు సీటుకు సంబంధించి ఎల్.బి. నగర్‌ను పెట్టి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో వున్న వారిని తీసుకొచ్చి అందులో కలిపారు. హైదరాబాదుకు అతి దగ్గరలో వున్న చేవెళ్లను తీసుకెళ్లి నాగర్‌కర్నూలు పార్లమెంటు సీటులో కలిపారు. ఈ విషయాలన్నీ మనం పేపర్లలో చూశాం . ఇప్పుడు చేసిన విధంగానైతే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి ప్రజలకు కన్వీనియంట్‌గా వుండేలా పునర్‌వ్యవస్థీకరణ చేయాలని ఎలక్షన్ కమిషన్‌కు రెకమెండ్ చేయాలని రెవెన్యూ మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

మ.1.00

డా.జి.చిన్నారెడ్డి(వనపర్తి)ః అధ్యక్షా,ఇది భారీ నీటిపారుదల శాఖకు సంబంధించింది. మహబూబ్ నగర్‌లోని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ క్రింద 64,500 ఎకరాలకు నీరు ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది. జూరాల ఎడమ కాలువ ప్రాజెక్టు నుండి పద్దెనిమిది కి.మీ. పయనించిన తరువాత రామన్‌పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉంది. అక్కడి నుండి భీమా స్టేజ్-2 లిఫ్ట్ ఇరిగేషన్ అని ప్రతిపాదించడం జరిగింది. ఈ సంవత్సరం రబీ పంటకు నీళ్లు ఇవ్వకుండా, జూరాల లెఫ్ట్ కెనాల్‌కు లైనింగ్ పనులు జరుగుతున్నాయి. దానిలో ఘోరమైన తప్పిదం జరగబోతుంది. జూరాల లెఫ్ట్ కెనాల్‌లో డిశ్చార్జ్ 41.35 క్యూసెక్స్ ఇస్తున్నారు. అంతవరకు మాత్రమె డిజైన్ చేయబడిందన్నారు. జూరాల లెఫ్ట్ కెనాల్ క్రింద ఆయకట్టు 64,500 ఎకరాలైతే, భీమా స్టేజ్-2 వల్ల వచ్చే ఆయకట్టు 92 వేల ఎకరాలుంటుంది. ఈ ఆయకట్టు అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ లో 2.18 క్యూసెక్స్ కావాలి. కురుమూర్తి ప్రాజెక్టు నుండి, ఊక చెట్టి ప్రాజెక్టు నుండి లిఫ్ట్ చేస్తున్నారు. దానికి 2.04 క్యూసెక్స్ కావాలి. ఊకచెట్టి వాగు ప్రాజెక్టు క్రింద మొదటి నుండి ఉన్న ఆరు వేల ఎకరాలకు స్థిరీకరణ చేయడానికి 3.39 క్యూసెక్స్ వాటర్ కావాలి. భీమా స్టేజ్-2లో 92 వేల ఎకరాలకు 32.50 క్యూసెక్స్ నీళ్లు కావాలి. ఆ మిగతా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భీమా స్టేజ్-2 క్రింద ఈ ఆయకట్టును స్థిరీకరించడానికి 1.13 క్యూసెక్స్ నీరు అవసరం . ఈ ఊకచెట్టి నుండి మంచినీరుకు మహబూబ్‌నగర్, వనపర్తి, జడ్చర్ల, కొత్తకోట మొదలైన గ్రామాలకు 1.14 క్యూసెక్స్ నీరు వాడుతున్నారు. ఇవన్నీ లెక్కకడితే 70 క్యూసెక్స్ నీరు పోయే అవకాశం గల కాలువ కావలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రస్తుతం ఉన్న కెపాసిటీ ప్రకారం 41.35 క్యూసెక్స్ కంటే ఎక్కువ పోయే అవకాశం లేదు. కాబట్టి ఆర్‌డిఎస్ ప్రాజెక్టులో 16 టిఎమ్‌సిల నీటి కే టాయింపు ఉన్న ప్రాజెక్టు , ఆ కాలువ తీసుకునే పరిస్థితి లో లేదు. ప్రాజెక్టులు ప్రతిపాదిస్తూ పోతున్నాము. వాటిపై చర్చ జరుగుతూ ఉంది. ఈ రోజు మొత్తం అన్నీ కావాలని కోరుతున్నాము. కాలువలను పెంచుకోకపోతే భవిష్యత్తులో ఈ జిల్లాకు చాలా అన్యాయం చేసినట్లు అవుతుంది. తక్షణం లైనింగ్ పనులు ఆపి సైడ్‌కున్న బ్యాంక్స్ పెంచుకొని, లైనింగ్‌ను ఎత్తు పెంచితే మాత్రమే 70 క్యూసెక్స్ నీరు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. జూరాలకు కేటాయించిన 18 టిఎమ్‌సిలు . ప్రాజెక్టు కట్టుకున్నది 12 టిఎమ్‌సిలకే. ఆ మిగిలి పోయిన ఆరు టిఎమ్‌సిలను వనపర్తి నియోజక వర్గంలోని శంకర్ సముద్రం, భీమా స్టేజ్-2 క్రింద ఆఖరి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఇంకొక లిఫ్ట్ పెడితే బుదారం గండిలో కొన్ని నీళ్లను వేయగలిగితే , ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో వనపర్తి మండలం, గోపాల్‌పేట మండలం గణపూర్ మండలం పెద్దమ్మతల్లి మొదలైన చోట్ల 60వేల ఎకరాలకు అదనంగా నీరు వచ్చే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సర్వే చేయించాలని కోరుతున్నాను.

కుమారి అరుణ తార(జుక్కల్)ః అధ్యక్షా, బిచికొండ మండలంలో మదునూరులో బైపిసి చదువుకునే విద్యార్థులు డిగ్రీలో సైన్సు కోర్సు చదవాలంటే వారు నిజామాబాద్‌కు కాని, బాన్సువాడకు కాని, కామారెడ్డికి కాని వెళ్ల వలసిన పరిస్థితి ఉంది. చాలామంది మహిళలు డ్రాపౌట్సుగా మిగిలిపోతున్నారు. ఈ విషయం గురించి మంత్రిగారితో సంప్రదించడం కూడా జరిగింది. ఈ సంవత్సరం నుండి గవర్నమెంట్ సైన్సు కోర్సు ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. పోయిన సంవత్సరం మదునూరులో కొత్తగా ఒక జూనియర్ కాలేజిని మంజూరు చేయడం జరిగింది. ఆ కాలేజి బిల్డింగ్ పరిస్థితి బాగాలేదు. విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా నిజాంసాగర్ మండలంలో కొత్తగా జూనియర్ కాలేజీని ఇవ్వడం జరిగింది. అక్కడ కార్పస్ ఫండ్ కట్టే ఫైనాన్షియల్ స్టేటస్ ఎవరికీ లేదు కాబట్టి దానిని మాఫీ చేయాలని మీద్వారా హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. వీటిపై వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ పి.రమేష్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, కడప జిల్లాలోని వీర పల్లి మండలంలో మాండవ్య నది ఆ మండలాన్ని రెండు భాగాలుగా చేస్తూ ప్రవహిస్తున్నది. దాని వల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. దానికి సంబందించి గవర్నమెంట్‌కు రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. నాబార్డ్‌లో కొన్ని గ్రామాలకు కాజ్‌వేస్ చాలా అవసరం ఉన్నాయి. నాబార్డులో డబ్బులు చాలా వస్తున్నాయి. అవి రోడ్లకు పెట్టకుండా కనీసం నాబార్డులో బ్రిడ్జెస్ టేకప్ చేయాలని కాజ్‌వేస్ కంప్లీట్ చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్(చొప్పదండి)ః అధ్యక్షా, ఇది విద్యావాలంటీర్లకు సంబంధించిన సమస్య. వారు వెయ్యి రూపాయల వేతనంతో చాలా రోజుల నుండి పని చేస్తున్నారు. వారు ఆ డబ్బుతో బ్రతుకు వెళ్లదీయడం చాలా కష్టంగా ఉంది. వారికి ఇప్పటి వరకు పదమూడు నెలల జీతం మాత్రమే ఇచ్చారు. రామడుగు మండలం కేంద్రంలో మీటింగ్‌కు వెళితే ఒక విద్యా వాలంటీర్ ఏడ్చాడు. అతని తండ్రి అతనిని పేరు పడగొట్టాడని, రు.1000ల జీతంతో భార్యను పోషించలేని పరిస్థితిలో ఉన్నానని అన్నాడు. వారికి ఇంకా 12 నెలల జీతం ఇవ్వాల్సి ఉంది. వారికి ఇచ్చే జీతం కనీస వేతనాల కంటే తక్కువగా ఉంది. అంత తక్కువ జీతంతో వారు కుటుంబాన్ని ఎలా పోషిస్తారు. కనీస వేతన చట్టం క్రింద రు.2వేలు ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. రామడుగు కేంద్రంలో గొల్లపల్లి మండలంలో బిసి హాస్టల్, జూలపల్లి మండలంలో మండల్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.దయాకర్ రెడ్డి(అమరచింత)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీకి సంబంధించింది. మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు ఇచ్చారు. కంప్లీట్ కాకముందే స్టార్ట్ చేశాము. క్రాప్ హాలిడే డిక్లేర్ చేశారు. ఈ సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్లు అన్నీ బందున్నాయి. అధికారులు లెటర్ ఇచ్చినప్పటికీ ఐడిబి మీటింగులో సెటిల్ అయినప్పటికీ ఎలక్ట్రిసిటీ బిల్సు కట్టమని ఒత్తిడి తెస్తున్నారు. క్రాప్ హాలిడే ఉన్నప్పుడు ఏ రకంగా బిల్సు కడతారు? దాని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. కురుమూర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఇన్‌కంప్లీట్‌గా ఉన్న పరిస్థితిలో సంబంధిత మంత్రిగారు రెండు సార్లు వచ్చి చూశారు. అది ఇన్ కంప్లీట్‌గా ఉంది. దానిని హాండోవర్ చేయమని గతంలో ఎదురు తిరిగితే , వారందరికీ నచ్చచెప్పి కంప్లీట్ చేస్తామని అన్నారు. క్రాప్ హాలిడే డిక్లేర్ చేసినట్లుగా లెటర్సు ఇచ్చారు. ఈ సమయంలో కరెంట్ బిల్స్ కట్టమని అనడం మంచిది కాదు. కంప్లీట్ కావడానికి రు.34లక్షలు కావలసి ఉంది. ఇది గవర్నమెంట్ దగ్గర చాలా రోజులుగా పెండింగులో ఉంది. కెనాల్‌కు రు.34 లక్షలు ఇవ్వవలసిన అవసరం ఉంది. జూరాల లైనింగ్ పనులు ఆపమంటున్నారు. ఫ్యూచర్‌లో వచ్చే నీటి కోసం లైనింగ్ పనులు జరుగుతున్నాయి. అయితే భీమా స్టేజ్-2 లో 700 క్యూసెక్కు నీరు పోవడానికి 18 కి.మీ కెనాల్ కాదు. ఇటీజ్ ఎ లింకింగ్ చానల్ బిట్‌వీన్ జూరాల అండ్ రామన్‌పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ . దాని మీద ఇంకా లిఫ్ట్స్ వచ్చే అవకాశం ఉంది. అక్కడ రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు సరైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మ 1.10

శ్రీ బి. దుర్గా ప్రసాదరావు (గూడూరు): అధ్యక్షా, ఇది భారీ నీటి పారుదల శాఖామాత్యులకు సంబంధించిన విషయం . గూడూరు పట్టణానికి మంచినీటి ఎద్దడి తీర్చేదాని కోసం సాయిగంగా కెనాల్ ద్వారా మంచినీటిని వారం రోజుల నుంచి సరఫరా చేస్తున్నారు. రోజుకు 150 క్యూసెక్కులు విడుదల చేస్తున్న దృష్ట్యా వారం రోజుల అయినా కూడా నీరు పట్టణానికి చేరలేదు. దానిని 250 క్యూసెక్కులు చేస్తూ, అదనంగా యింకా వారం రోజులు నీటిని ఈ దాహార్తిని తీర్చేదానికోసం అందజేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విషయానికి మినిస్టరుగారు స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన ఆదేశాలు యివ్వాలని కూడా కోరుతున్నాను. ఇకపోతే రోడ్లు,భవనాల శాఖకు సంబంధించిన విషయం . గూడూరు, కంబళ్లదిబ్బ రోడ్డును డబుల్ రోడ్డు చేసే ప్రతిపాదన గతంలో ఒక సంవత్సరం నుంచి పరిశీలనలో వుంది. వాటిని తప్పకుండా వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొడెం వీరయ్య (ములుగు): అధ్యక్షా, ములుగు నియోజకవర్గానికి సంబంధించినటువంటి విషయం . ఇది గౌరవ వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారికి సంబంధించినది. ములుగులో ఒకేఒక 30 పడకల హాస్పిటల్ వుంది. దానిని ఏరియా హాస్పిటల్‌గా మార్చాలని, అదే విధంగా ఏటూరు నాగారంలో కూడా 30 పడకల హాస్పిటల్ వుంది. దానిని కూడాఏరియా హాస్పిటల్‌గా మారిస్తే బాగుంటుంది. ఇది చాలా వైడెన్ కాన్‌స్టిట్యూయెన్సీ. ఇక్కడి ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు లేక, వరంగల్ రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇది ట్రైబల్ ఏరియా కనుక వీటిని తప్పనిసరిగా వేయించాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఇర్రిగేషన్‌కి సంబంధించినటువంటి విషయం . నరసింహసాగర్ అనే ప్రాజెక్టు వుంది. ఇది 1974లో నిర్మాణం చేయబడింది. దానికి గౌరారం అనే జీవనది వుంది. దానిని నరసింహసాగర్‌లోకి కాలువల ద్వారా మళ్లించినట్లయితే దాదాపు ఏడు వేల నుంచి ఎనిమిది వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. దీనిని ఎన్నో పర్యాయములు ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందని కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కోమటిపల్లి గ్రామంలో నిర్మాణం చేసిన ఆనకట్ట కూడా తెగిపోయింది. ఇది జరిగి దాదాపు రెండు సంవత్సరములు కావస్తుంది. ఇప్పటివరకు దీనిని పట్టించుకోవడం లేదు. దయచేసి ప్రభుత్వం తక్షణమే దీనిని పట్టించుకొని, దీని నిర్మాణం చేపట్టాలని చెప్పి నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నా ను.

శ్రీమతి కె. ఉమాదేవి (మెదక్): అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖకు సంబంధించిన విషయం . మెదక్‌లో డిగ్రీ మహిళా కళాశాల, శంకరంపేటలో జూనియర్ మహిళా కళాశాల వున్నాయి. డిగ్రీ కళాశాల కొరకు ఇంతకు ముందు మేము అడిగాము. ఇది ఎప్పటివరకు పూర్తి చేస్తారని మీద్వారా ఉన్నత విద్యాశాఖా మంత్రిగారిని అడుగుతున్నా ను.

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (తంబళ్లపల్లి) : అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో తంబళ్లపల్లి వెనుకబడి వుందని అందరికి తెలుసు. ఆ తాలూకాకు గాని, ఆ చుట్టుపక్కల నీళ్లు రావాలంటే కర్నాటక నుంచి రావాలి. వాళ్లు నీళ్లు రానీయకుండా అక్కడ చెక్‌డ్యాములు వేశారు. దీని వలన నీళ్లన్నీ డైవర్ట్ అయ్యి, ఈ ఏరియా డ్రై అవుతుంది. ఈ విషయమును మీద్వారా మీడియం అండ్ మేజర్ ఇర్రిగేషన్ మినిస్టరుకు గాని, పిటీషన్స్ కమిటీకి గాని అక్కడి మండలంలో వున్నటువంటి ప్రజాప్రతినిధులు యిచ్చిన పిటీషన్‌ను మీకు పంపిస్తున్నాను. దీని మీద తగు చర్య తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.పి. సుభద్ర (ఆసిఫాబాద్): అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గములో భీముని మండలంలో జనతాపూర్ గ్రామం వద్ద లింగాలవాగు పైన బ్రిడ్జి నిర్మాణం గురించి ఆర్ అండ్ బి మినిస్టరుగారికి సంబంధించిన ప్రశ్న. నాలుగు మండలాలను కలుపుతూ ఈ బ్రిడ్జ్ వుంటుంది. 45 గ్రామాలకు దీని ద్వారా రవాణా సౌకర్యం కలిగే అవకాశం వుంటుంది. దీనిని గురించి ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద రూ.40 లక్షలు మంజూరు యివ్వడం జరిగింది. నాబార్డులో రూ.67 లక్షలు మంజూరైనా, ఇక్కడి టెక్నికల్ ప్రాబ్లమ్స్ మూలంగా రూ.142 లక్షలకు రీ-ఎస్టిమేషన్ చేయడం జరిగింది. అయితే నాబార్డువారు అంత డబ్బు

యివ్వలేమని చెప్పారు. ఈ వంతెన నిర్మాణం కొరకు ఏదైనా ప్రత్యేకంగా ఫండ్స్‌ను గ్రాంట్ చేసి, దీనిని పూర్తిచేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నా ను.

శ్రీ బి. సత్యారావు (చోడవరం): అధ్యక్షా, ఇది హౌసింగ్ మినిష్టరుగారికి సంబంధించిన విషయం . నా నియోజక వర్గములో 24వ తారీఖున మైసూరులపాడు అనే చిన్న గ్రామం అగ్ని ప్రమాదానికి గురైంది. సుమారు 98 ఇళ్లు కాలిపోయినవి. కూలిపని చేసే వాళ్లందరూ నిరాశ్రయులైనారు. అందులో ఒక చిన్నపిల్ల కూడా అగ్నికి ఆహుతైపోయి, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. కాబట్టి వారికి ఐ.ఏ.వై.లో పక్కా గృహాలు నిర్మించాలని, ఆ అమ్మాయి తల్లిదండ్రులకు ఎక్స్‌గ్రేషియా యిప్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నా ను. రెండవది, విశాఖపట్టణానికి మంచినీరు సప్లయ్ కోసం ముఖ్యమంత్రిగారు ఏలేరు నుంచి నీళ్లిస్తామనే మాట ప్రామిస్ చేశారు. ఈ సభలో అది హామీలకే పరిమితం కాకుండా, త్వరగా ఆ కార్యక్రమాన్ని తీసుకోవాలని, విశాఖపట్టణానికి మంచినీరు యివ్వాలని కోరుతున్నా ను.

శ్రీమతి జి. మరియ కుమారి (నిడుమోలు): నేను చెప్పే ఇష్యూ ఆర్ అండ్ బి మినిష్టరు గారికి సంబంధించినది. కృష్ణా జిల్లా, నిడుబ్రోలు నియోజకవర్గంలోని చల్లపల్లి , ఘంటసాల అనే రెండు మండలాలకు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు వుంది. మచిలీపట్నం టు చల్లపల్లి వయా ఓషడం, ఎండకుదురు, ఘంటసాల రోడ్లు పూర్తిగా పాడైపోయినవి. ఏ మాత్రం వర్షం వచ్చినా బస్సులు రావడం లేదు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నా ను. రెండవది, మొవ్వ టు ఘంటసాల వయా పెదముత్తేరు రోడ్డు ఏడు కిలోమీటర్లు వుంటుంది. ఇది వరల్డ్ బ్యాంకు సహాయంతో 15 సంవత్సరముల క్రితం వేశారు. ఇది పూర్తిగా పాడైపోయింది. దీనిని కూడా పునర్నిర్మించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నా ను.

శ్రీ ఎ. విఠల్ రెడ్డి (రామాయంపేట్): అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటిది. సుమారు 25 సంవత్సరముల క్రితం నా నియోజకవర్గములో కీర్తిశేషులు డా.మర్రి చెన్నారెడ్డి గారు హల్దీ ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది. 14 గ్రామాలలో, 2,900 ఎకరాలలో సేద్యం అయ్యే విధంగా ఒక కోటి యాభై లక్షల రూపాయల మంజూరుతో యివ్వబడింది. 1984వ సంవత్సరం నాటికి ప్రాజెక్టు నిర్మాణం పుర్తి అయింది. కాని ఇప్పటివరకు కాలువలు తవ్వించనందువలన, 2,900 ఎకరాలలో సేద్యం కావలసి వుండగా 1200 ఎకరాలు మాత్రమే సేద్యం అవుతున్నవి. 1990లో ఎన్నోసార్లు ఇది అసెంబ్లీలో ఎస్యూరెన్స్ యివ్వబడింది. ఇప్పటి వరకు ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా తగినన్ని నిధులు సమకూర్చడం లేదు.

డా.ఎం .ఎస్. పార్థసారథి : అధ్యక్షా, కదిరి మండలంలో ఫ్లోరైడ్ సమస్య గురించి ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించింది, కాని దానిలో సత్యసాయి వాటర్ స్కీముకు రూ.65 లక్షలు వెళ్లింది. రూ.35 లక్షలతో అక్కడ ఒక ట్యాంకును నిర్మించడం ద్వారా నెలకు రూ.4 లక్షల రూపాయలు సేవ్ చేయడమే కాకుండా ఈ సత్యసాయి ఫ్లోరైడ్ నీటిని నేరుగా ప్రజానీకానికి అందించేటటు వంటి అవకాశం వుంది. వెంటనే ఆ ప్రాజెక్టును శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఉన్నత విద్యా శాఖామాత్యులకు సంబంధించినది. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గం, మెళియాపుట్టు మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గాని, ప్రైవేటు జూనియర్ కాలేజీగాని లేదు. ఇది ఎక్కువగా గిరిజన జనాభా కలిగివున్నది. జిల్లాలో శీతంపేట తరువాత రెండవ స్థానంలో వున్నటువంటి ఈ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులను నేను కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి(బోధన్) : అధ్యక్షా, మా బోధన్ నియోజకవర్గానికి సంబంధించి, పవర్ మినిష్టరుగారికి సంబంధించినది. ఈ నియోజకవర్గములో సాగునీటి యిబ్బందితో చాలా రోజుల నుండి రైతులు బోర్లు వేసుకున్నా, లో వోల్టేజి ప్రాబ్లం వుండడంతో గత 12,13 సంవత్సరాల క్రితం సబ్‌స్టేషన్ నిర్మించిన తరువాత 12 సంవత్సరముల నుంచి ఆ సబ్ స్టేషన్ పైన ఓవర్ లోడ్ అయ్యి, ఇప్పుడు ఏవైతే మోటార్లు నడుస్తున్నాయో, అవి వోల్టేజ్‌కి గురై చాలా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి.

మ. 1.20

అధ్యక్షా, రైతులు బోర్లు వెసుకున్నప్పటికీ లో వోల్టేజ్ ప్రాబ్లమ్ ఉండడం వల్ల పన్నెండు సంవత్సరాల నుండి సబ్‌స్టేషన్ పై ఒవర్‌లోడ్ అవుతుంది. ఇబ్బంది పడుతున్న రైతులు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తే వారు నిజాంపూర్ సబ్ స్టేషన్ ఇమ్మీడియేట్‌గా శాంక్షన్ చేస్తామన్నారు. అదే విధంగా ఆచనపల్లిది కూడా ఉంది. ఇది మేజర్ ఇరిగేషన్ శాఖా మాత్యులకు సంబంధించినది, మా అల్లూరి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. అది తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం . వీర వెంకట సత్యనారాయణ (చింతపల్లి) : అధ్యక్షా, ఇది గిరిజన శాఖా మంత్రి గారికి సంబంధించినది. 1999-2000 సంవత్సరంలో చింతపల్లి మండలంలో అంజనీ శనివారంలో పి.జి.టిలో బాలికలకు ఒక గురుకుల పాఠశాల అలాగే జి.కె.వి మండలంలో ఎస్.టి బాలురకు ఒక గురుకుల పాఠశాల శాంక్షన్ చేశారు. కాని ఇంతవరకు, ఆ పాఠశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు లేరు. అలాగే, హాస్టల్ భవనాలు కాని పాఠశాల భవనాలు కాని లేవు. దీని వల్ల అక్కడ గిరిజన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంజనీ శనివారంలో ఒక్క అంగన్‌వాడీ సబ్ సెంటర్‌లోనే బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాల ఉంది. కాబట్టి వెంటనే ఇక్కడ రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియామకం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై. రాజా రామ్‌చందర్(కైకలూరు): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారికి సంబంధించినది. మాకు మంచినీళ్ల సమస్య ఉంది. రెండవది సాల్ట్‌వాటర్ దొరుకుతుంది కాని మంచినీళ్లు లేవు. ఎప్పుడో జనవరిలో వదులుతామని ఫిబ్రవరిలో వదిలారు. పశువులు త్రాగే చెరువులోకి నీళ్లు వదల లేదు. కాబట్టి, వెంటనే మంచినీళ్లు వదలమని కోరుతున్నాను. రెండవది పులిచింతల ప్రాజెక్టు కూడా తొందరలోనే పూర్తి చేయాలని రెండు సార్లు మా జిల్లాలో మీటింగ్ పెట్టడం జరిగింది. కాబట్టి ఆ పులి చింతల ప్రాజెక్టును ముఖ్యమంత్రి గారు చొరవ తేసుకొని కట్టించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, ఇది మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్‌కి సంబంధించినది. మా నియోజక వర్గానికి సంబంధించి జల్లేరు రిజర్వాయర్ అనే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. దానికి దగ్గరలో వెనుక భాగం నుండి వాటర్ లీక్ అవడం వల్లపూర్తి స్థాయిలో వాటర్ నిలబడడం లేదు. దానికి సంబంధించి ప్రభుత్వానికి ఒక నివేదికను కూడా పంపించడం జరిగింది. త్వరలో ఇది చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్): అధ్యక్షా, మా ఆర్మూర్ నియోజక వర్గానికి సంబంధించి గుత్తిపాడు లెఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి దాదాపు 38 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రోగ్రామ్ ఇది. దీనికి కేవలం ఈ బడ్జెట్‌లో 10 శాతం కూడా కేటాయించ లేదు. దయచేసి దీనికి కనీసం ఇరవై కోట్లయినా కేటాయించి, ఈ సంవత్సరానికి సరిపడేటువంటి పనిని చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ శ్రీపతి రాజేశ్వర్ (సనత్‌నగర్): అధ్యక్షా, నా నియోజక వర్గమైన సనత్ నగర్‌లో సుమారు 34 మురికి వాడలున్నాయి. ఈ మురికి వాడలకు నేషనల్ ఫండ్ డెవలప్‌మెంట్ నుండి ఫండ్స్ రిలీజ్ అయ్యాయి. దీని గురించి మున్సిపల్ మినిస్టరు గారికి

ఎన్నో సార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ 34 మురికి వాడలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. కాబట్టి, తక్షణమే ఇప్పటి పరిస్థితిని అర్థం చేసుకొని సుమారు 5 కోట్ల 60 లక్షల నిధులతో అక్కడి అధికారులతో ఎస్టిమేట్ చేయించడం జరిగింది. తక్షణమే మంత్రి గారు ........

శ్రీ శ్రీపతి రాజేశ్వర్ (సనత్‌నగర్): అధ్యక్షా, నా నియోజక వర్గమైన సనత్ నగర్‌లో సుమారు 34 మురికి వాడలున్నాయి. ఈ మురికి వాడలకు నేషనల్ ఫండ్ డెవలప్‌మెంట్ నుండి ఫండ్స్ రిలీజ్ అయ్యాయి. దీని గురించి మున్సిపల్ మినిస్టరు గారికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ 34 మురికి వాడలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. కాబట్టి, తక్షణమే ఇప్పటి పరిస్థితిని అర్థం చేసుకొని సుమారు 5 కోట్ల 60 లక్షల నిధులతో అక్కడి అధికారులతో ఎస్టిమేట్ చేయించడం జరిగింది. తక్షణమే మంత్రి గారు ........

శ్రీ ఎన్. దివాకర్ రావు(లక్సెట్టిపేట్): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఎనర్జీ మినిస్టరు గారికి సంబంధించినది. తెలంగాణా ప్రాంతంలో అతి పెద్ద సంస్థ సింగరేణి సంస్థ. దాదాపు లక్ష మంది ఉన్న సంస్థ ఇది. ఈ సంవత్సరం, కార్మికులు ఎంతో కష్టించి పనిచేసి 500 కోట్లకు పైబడి లాభాల బాటలో నడిపిస్తున్నారు. ఏ రకంగా కార్మికులు కష్టపడి పనిచేస్తున్నారో, ఆ రకంగా వారికి సదుపాయాలు చేయవలసిన బాధ్యత సింగరేణి యాజమాన్యం పైన ఉంది. గౌరవ మంత్రి గారు ఈ మధ్య కాలంలో చాలా శ్రద్ధ చూపిస్తున్నారు. అతి త్వరలో శ్రీరంపూర్ ప్రాంతానికి, కాశిపేట ప్రాంతానికి గోదావరి నీళ్లు కావాలని ఎన్నో సార్లు చెప్పాము. గోదావరిలో ఇన్‌టేక్ వెల్స్ త్రవ్వాలంటే వేసే కాలువలలోనే తోడాలి కాబట్టి అతి త్వరగా మంత్రి గారు దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ చూపించమని కోరుతున్నాను. దాదాపు లక్ష మంది వున్న కార్మికులలో నలభై వేల మందికే గృహవసతి ఉంది. 60 శాతం మందికి గృహ వసతి లేదు. గృహవసతి లేని వారందరికీ హెచ్.ఆర్.ఎ కేవలం 75 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ బిల్ కూడా వారే స్వయంగా కట్టుకుంటున్నారు. గౌరవ మంత్రి గారు శాసనసభలో చాలా పవర్‌ఫుల్‌గా మాట్లాడారు. అంత పవర్‌ఫుల్‌గా ఈ కార్యక్రమాలు పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి.పి అప్పల నరసింహ రాజు(భీమునిపట్నం): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఆర్ అండ్ బి మినిస్టరు గారికి సంబంధించినది. జెడ్.పి రోడ్స్ , ఆర్ అండ్ బి కి బదిలీ చేసిన తరువాత చాలా అధ్వానంగా ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని రోడు ఆల్‌మట్ రైల్వేస్టేషన్ వయా మద్ది బాందీపురం గుండా పోతుంది. ఆ రోడ్డును నాబార్డ్‌లోకి తీసుకురావాలి కోరుతున్నాను. అలాగే పంచాయితీ రాజ్ శాఖామాత్యులకు సంబంధించినది, గోస్తినేపల్లి లో లెవల్ బ్రిడ్జి నాబార్డులో ప్రతిపాదించాము. పద్మనాభ మండలం భీమిలి కాన్స్టిట్యూయెన్సీ ఫిషింగ్ జెట్టీ భీమిలిలో ఏర్పాటు చేయాలని చెప్పి విశాఖపట్టణం ......

శ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారికి సంబంధించినటువంటిది. ఖానాపూర్ నియోజక వర్గంలో కడం జైనాపూర్ పి.యస్.సి సెంటర్లకు అప్‌గ్రేడేషన్ చేయడం కోసం గతంలో ముఖ్యమంత్రి గారు జిల్లాకు వచ్చినప్పుడు అనౌన్స్ చేయడం జరిగింది. ఖడంజైనాపూర్ లోని పి.హెచ్‌యస్.సిని 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునితా లక్ష్మా రెడ్డి(నర్సపూర్): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయం ఆర్ అండ్ బి మినిస్టరు గారికి సంబంధించినది. నర్సాపూర్ వెళ్లాలంటే అటవీ ప్రాంతం నుండి వెళ్లవలసి వస్తుంది. ఇక్కడ రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. ఇక్కడ 13 టర్నింగ్స్ ఉన్నాయి. మూడు టర్నింగ్స్ అయితే భయంకరంగా ఉన్నాయి. ఈ

విషయంలో ఆర్ అండ్ బి వారికి ఎన్నో సార్లు చెప్పాము. సైన్ బోర్డ్స్ కన్నా కాషన్ బోర్డ్స్ పెట్టమన్నా వారు పెట్టకపోవడం వల్ల చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చాలా మంది చనిపోవడం జరుగుతుంది.

శ్రీ సుద్దాల దేవయ్య(నేరెళ్ల): అధ్యక్షా, నా నియోజక వర్గంలో గల ప్రాజెక్టుకు రావలసిన నీరు మెదక్ జిల్లాలో, నిజామాబాద్ జిల్లాలో ఆనకట్టలు కట్టడం వల్ల నీరు రావడం లేదు. దీనికి దేవాదుల నుండి కాని శ్రీరాంసాగర్ నుండి గాని ఆ ప్రాంత ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.పి. భాంజ్ దేవ్(సాలూర్): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి సంబంధించినది. నా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్స్ సాలుర్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బి.ఎ, బి.కాం, బి.ఎస్.సి మూడు గ్రూపులకు సంబంధించిన కోర్సులు ఉన్నాయి. సుమారు 12 వందల హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందని వారు ఆ కాలేజీలో చదువుతున్నారు. ఆ కాలేజీలో కేవలం అయిదు క్లాస్‌రూమ్స్ మాత్రమే ఉన్నాయి. దానికి పన్నెండు క్లాస్‌రూమ్స్ అవసరం అవుతాయి. సరైన క్లాస్‌రూమ్స్ లేకపోవడం వల్ల మూడు షిఫ్ట్‌లుగా జరుగుతుంది. దయచేసి మినిస్టరు గారు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. గురునాథ రెడ్డి(కొడంగల్): అధ్యక్షా, నా నియోజక వర్గంలో చాలా తీవ్రమైన నీటి ఎద్దడి ఉంది. గత అసెంబ్లీలో కూడా ఈ విషయంపై నేను చర్చించాను. ఒక మంచినీటి పథకాన్ని తాండూర్ కాగ్నా రివర్ నుండి మనకు 39 గ్రామాలకు ఆ స్కీమ్ ఇచ్చారు. కాని ఇంతవరకు 11 గ్రామాలకు మాత్రమే నీళ్లు అందిస్తున్నారు. మిగతా 22 గ్రామాలకు ఈరోజు వరకూ కూడా ఒక్క చుక్క కూడా నీరు రాలేదు. అంటే ఆ వర్క్ సబ్ స్టాండర్డ్ చేయడం వల్ల ఇంతవరకు ఆ స్కీమ్ స్టార్ట్ కాలేదు. దయచేసి పంచాయతీ రాజ్ మినిస్టరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్ – కంటోన్మెంట్ ): అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి సంబంధించిన విషయం . సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ హైదరాబాద్ జిల్లా రెవెన్యూ పరధిలో ఉన్నటువంటి పది హై స్కూల్స్ రంగారెడ్డి జిల్లా డి.ఒ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ విద్యార్థులకు అనేక ఇబ్బందులు జరుగుతున్నాయి. బి.సి, మైనారిటీ, పేద, దళిత వర్గాల వారు ఎక్కువ మంది విద్యార్థులు ఆ స్కూల్‌లో చదువుతున్నారు. ఆ స్కూల్ రంగారెడ్డి పరధిలో ఉండడం వల్ల రెసిడెంట్ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడు నాన్ లోకల్ ప్రాబ్లమ్ వస్తుంది. గతంలో గవర్నమెంట్ మెమో కూడా ఇచ్చింది. మెమో నెం . 7373 గవర్నమెంట్ 5.10.01 నాడు ఇచ్చింది. ఇది హైదరాబాద్ జిల్లా పరధిలోకి రావాలని ఇచ్చినా కూడా దానిని అమలుపరచడం లేదు.
మ.1.30

ఆధ్యక్షా, విద్యార్థులకు భవిష్యత్తులో చాలా అంధకారం ఏర్పడుతుంది . కాబట్టి, జీవో నెం . 272 అమలు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను ..

శ్రీ ఎన్ . రాజలింగం (చేర్యాల):– అధ్యక్షా, సిపిడబ్లు పనిచేయడం లేదు . 1999లో దాని ప్రక్కన కట్టితే రు . 80 కోట్లు ఖర్చు అవుతుంది . సాగునీరు, త్రాగునీరుకు పనకి వస్తుంది . దానికి ట్రై చేయాలని కోరుతున్నాను . సత్వరమే పూర్తి చేయాలని కోరుతున్నాను .

ఒక గౌరవ సభ్యుడు :– ఈరోజు డివిజన్ నుంచి గుడ్లవల్లేరుకు కరువు ప్రాంతాలకు తరలించడానికి రెడిగా చేయడం జరిగింది . ఇంకా వెయ్యి పనులు ప్రోక్లెయిన్ ద్వారా చేయడానికి అవకాశం వుంది . .....

శ్రీ పి . కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్)ః- నా నియోజకవర్గంలో బ్రిడ్జి కట్టడానికి ప్రభుత్వం 11 కోట్లు ఇచ్చింది . మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు చర్య తీసుకొని, కర్నాటకతో సంప్రదించి వెంటనే కంప్లీట్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ బి . రాజయ్య(పరకాల)ః- నా నియోజకవర్గంలో పరకాల హెడ్ క్వార్టరు పట్టణంలో 50 వేల జనాభా కలిగినది కాబట్టి, భారీ నీటిపారుదల శాఖ సహాయంతో చెరువులో నీరు నింపడం జరిగింది . వేసవి కాలంలో ఇంకిపోయే పరిస్థితి వుంది . ఒక పర్యాయం నీటిని వదిలితే నీటి ఎద్దడి పోతుంది .

శ్రీ జె . రత్నాకరరావు (బుగ్గారం)ః- ఇది మునిసిపల్ శాఖామంత్రిగారికి సంబంధించింది . ప్రజలు ఓట్లు వేశారు . దయచేసి మునిసిపల్ మంత్రిగారు 30-40 కోట్లు ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను .

శ్రీ డి.వి . బాలవర్దనరావు (గన్నవరం)ః- అధ్యక్షా, గన్నవరం నియోజకవర్గంలో మంచినీటి సమస్య వుంది . అక్కడ తీవ్రమైన కరువు పరిస్థితి వల్ల మంచినీటికి ఇబ్బంధి వుంది . భూగర్భజలాలు పెంచాలి . అలాగే, డెల్టా ప్రాంతంలో చాలా గ్రామాలకు , పట్టణాలకు కూడా కృష్ణానది జలాలను మంచినీరుగా ఉపయోగించడం జరిగింది . అవి కలుషితమవుతున్నాయి . కలుషితమైన నీరు వస్తున్నది . ఏలేరు పట్టణానికి మరియు గ్రామాలలో మంచినీరు కలుషితమై అనారోగ్యానికి, జాండిస్ వ్యాధికి గురి అవుతున్నారు . కాబట్టి, ఈ కలుషితమైన నీటిని అరికట్టాలని కోరుతున్నాను .

శ్రీ కె . అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)ః- ఇది పంచాయతిరాజ్ శాఖకు సంబంధించింది . 104 గ్రామాలకు వంశధార రెండవ స్టేజీలో 6 మంచి నీటి పథకాలు ప్రభుత్వం మంజూరు చేసింది . రు . 8 కోట్లు రిలీజ్ చేసింది . మిగిలిన 25 కోట్లు నాబార్డులో పెడితే, మండలాలలో, 18 గ్రామాలకు మంచినీరు దొరుకుతుంది . కాబట్టి, ప్రయత్నం చేయాలని కోరుతున్నాను .

ఒక గౌరవ సభ్యుడు ః- అధ్యక్షా, సజలధార కింద దాదాపు 60 లక్షలరూపాయలు పబ్లిక్ కంట్రిబ్యూషన్ కట్టాము . నా నియోజకవర్గం నుంచి శాంక్షన్ చేయడం జరిగింది . జిల్లాలో రెండు కాన్‌స్టిట్యూయెన్సిలకు శాంక్షన్ వచ్చింది . ఇది చాలా ధారుణం . మంత్రులు రాష్ట్రానికి వుంటారు . రాష్ట్రానికి కాకుండా జిల్లాకు వ్యవహరిస్తున్నారు . ఇది చాలా శోచనీయం .

శ్రీమతి కె . పుష్పలీల(ఇబ్రహీంపట్నం)ః- నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు . హౌసులో మహిళలు ఎక్కువ సంఖ్యలో వున్నారు . మాకు కొంత సమయం ఇస్తారనే ఆశతో వున్నాము . అవకాశం రాలేదు . అందుకు నేను మాట్లాడుతున్నాను . మాకు సంబంధించినంతవరకు నియోజకవర్గంలో ఫ్లొరెడ్ సమస్య చాలా వుంది . ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది . అక్కడ ఫిల్టర్స్ కట్టాలి . కనీసం వారు సబ్సిడీ రూపంలో కట్టుకునే పరిస్థిత లేదు . కాబట్ట, వారందరికి ప్రత్యేకంగా మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . విద్యాశాఖ మంత్రిగారు గతంలో చెప్పడం జరిగింది . పిటిఇలు ఎన్నో సంవత్సరాలుగ పని చేస్తున్నారు . చాలా తక్కువ వేతనంతో పి చేస్తున్నారు . వారిని తీసుకుంటె చాలా బాగా వుంటుంది .

శ్రీ ఎం . మారెప్ప(ఆలూరు) ః- ఇది కర్నూలు జిల్లాకు సంబంధించిన సమస్య . మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది . కర్నూలు జిల్లాలో నియోజకవర్గంలో 1987లో శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం 40 గ్రామాలు నీటిలో ముంపుకు గురి అయ్యాయి . ఇంతవరకు వారికి కాంపెన్‌సేషన్ రాలేదు . మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి . రామారావుగారు

1986లో జి.వొ . సెం . 98 ఇచ్చారు . 1610 నిరుద్యోగుల నుంచి అప్లికేషన్సువచ్చాయి . నష్టపరిహారం 5 కోట్లు ఇస్తూ, జీవో ఇచ్చారు . 10 సంవత్సరాలు అయింది . ఇంతవరకు కాంపెన్‌సేషన్ రాలేదు . అన్ని విడిచిపెట్టి, కట్టుబట్టలతో వేరే గ్రామానికి వలసపోయారు . 16 సంవత్సరాలు అయింది . 1994లో నీటి ముంపుకు గురయ్యాయి . నష్టపరిహారం రు . 2 కోట్ల 20 లక్షలు చల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది . ఇంతవరకు చీఫ్ ఇంజనీరుగారు మరియు సంబంధిత మంత్రులు స్పంధించడం లేదు . 2 కోట్ల 20 లక్షల ఆస్థులు పోయాయి . దీని మీద వెంటనే స్పందించి తక్షణ మే అక్కడ 1610 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు , నష్టపరిహారం చెల్లించాలని మీద్వారా కోరుతున్నాను .
మ. 1.40

శ్రీ జె. బాబాజీ రావు(గోపాలపురం): అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. నా నియోజక వర్గంలో మెట్ట ప్రాంతాలే కాకుండా, ఇంకా 5 నియోజక వర్గాలలో మెట్ట ప్రాంతం ఉంది. ప్రస్తుత పరిస్థితులలో నీటి సమస్య వల్ల సాగు నీరు, తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. 5 నియోజక వర్గాల ప్రజలు కూడా సాగు నీరు, తాగు నీరు లేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. దయతో గోదావరి నది మీద తాడిపూడి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కట్టాలని కోరుతున్నాము. దీని కోసం అడిగాము. ముఖ్యమంత్రిగారు మా ప్రతిపాదన అంగీకరించారు. దీనికి నిధులు మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ఒక డజను మంత్రులకు సంబంధించిన విషయాలు నా నియోజక వర్గానికి సంబంధించినవి ఉన్నాయి. ముందుగా హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినది. సుమారు మూడున్నర సంవత్సరాలుగా అడుగుతున్నాను ఎన్. ఆర్ పేట మండలం, చిత్తూరు రూరల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ కావాలని నేరుగా కూడా కలసి ముఖ్యమంత్రిగారికి చెప్పాను. ఈ సంవత్సరం అరినా ఇస్తారని నమ్ముతున్నాను.

మేడమ్ స్పీకర్: విశ్వనాథం గారూ ...

డా. జి. కుతూహలమ్మ: మేడమ్ డజను మంత్రులకు సంబం ధించిన సమస్యలున్నాయి. మొదటి ప్రశ్నే అడిగాను. కోటలిపెట్టు జూనియర్ కాలేజీకి నూతన భవనం కావాలని అడుగుతున్నారు. అది చెయ్యాలి. మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించినది.

మేడమ్ స్పీకర్: ఇన్ని సమస్యలు ఒక్కసారి చెబితే ఎట్లా?

డా. జి. కుతూహలమ్మ: మండల స్థాయిలో పి.హెచ్.సిలను 30 బెడెడ్ హాస్పటల్‌గా చెయ్యాలి. గంగాధర నెల్లూరు, కాత్రకోన వయా కల్జివీడు గ్రామానికి నీవా నది మీద కాజ్‌వే నిర్మించాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: విశ్వనాథం గారూ మాట్లాడండి.

శ్రీ కె. విశ్వనాథం(ఉంగుటూరు): అధ్యక్షా, నా నియోజక వర్గంలో వెనుకబడిన ప్రాంతాలలో సర్కారు జిల్లాలకు సంబంధించిన విషయం. భారీ నీటి పారుదల శాఖకు సంబంధించిన విషయం. పోలవరం ప్రాజెక్టు కావాలని అడుగుతున్నాము. అక్కడ నాలుగు జిల్లాలకు సంబంధించి తాగు నీరు, సాగునీరుకు మెట్ట ప్రాంత రైతాంగానికి సంబంధించిన విషయం. తప్పకుండా రాబోయే కాలంలో ఈ పోలవరం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి తప్పకుండా వెనుక బడిన ప్రాంతాలను సస్యశ్యామలం

చెయ్యడానికి, సాగు నీరు, తాగు నీరుకు ఇబ్బంది లేకుండా చెయ్యాలని, మెట్ట ప్రాంత ప్రజల ఆశలకు అనుగుణంగా, పోలవరం ప్రాజెక్టును కట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి(కోవూరు)ః అధ్యక్షా, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన విషయం. మన రాష్ట్రంలో కొత్తగా ఫోర్ లైన్ రోడ్స్‌ను నిర్మిస్తున్నారు. ఆ మార్గాలలో పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టి , ప్రధాన మంత్రిగారి ఫొటోను ఏర్పాటు చేశారు. ఏ ఏ రాష్ట్రాలలో ఫోర్ లైన్ రోడ్స్‌ను నిర్మిస్తున్నారో, అక్కడున్న హోర్డింగ్స్ వద్ద ప్రధాన మంత్రిగారి ఫోటోనే కాకుండా , ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఫొటోలను కూడా పెడితే గౌరవంగా ఉంటుంది. సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. శివున్నాయుడు(పార్వతీపురం)ః అధ్యక్షా, నా నియోజక వర్గానికి సంబంధించి దీర్ఘకాలిక సమస్యలు మూడు ఉన్నాయి. 1963లో మునిసిపాలిటీ ఏర్పడితే, అప్పటి జనాభాకు సరిపడా పైప్‌లైన్స్, స్టోరేజి సిస్టం కట్టారు. 40 సంవత్సరాలయినా అదే సిస్టం ఉంది. రోజుకు 20 నిమిషాలు మాత్రమే నీరు ఇస్తున్నారు. ఇదే ప్రభుత్వం 1999తో హడ్కో ద్వారా రు. 3 కోట్ల 80 లక్షలతో వాటర్ వర్క్స్ శాంక్షన్ అయితే, శంఖుస్థాపన చేశారు గౌరవ మంత్రిగారు. మూడున్నర సంవత్సరాలయింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు చెయ్యలేదు. ఆ మునిసిపాలిటీకి సంబంధించి తాగునీటి సమస్య చాలా ఉంది. ఆ శంఖుస్థాపన చేసిన కార్యక్రమాన్ని అమలు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయమ్మ(బద్వేల్)ఃఅధ్యక్షా, ఇది హెల్త్ మినిస్టర్ గారికి సంబంధించినది. నా నియోజక వర్గం బద్వేలు మండలంలో ఉన్న 18 పడకల హాస్పటల్ బ్రిటిష్ కాలం నాటిది. వర్షం వస్తే, పేషెంట్స్, డాక్టర్స్ ఉండలేరు. హాస్పటల్ కూడా ఊరికి దూరంగా ఉంది. మూడు మేజర్ పంచాయతీలకు సంబంధించి ఉంది. అధిక జనాభా ఉంది. ఏదయినా ఎమర్జెన్సీ వస్తే ఇటు 70 కి.మి కడపకో, అటు 150 కి.మి నెల్లూరుకో పోవాలి. 18 పడకల హాస్పటల్‌ను 30 పడకల హాస్పటల్‌గా అప్‌గ్రేడ్ చెయ్యాలని, హాస్పటల్‌ను కన్వీనియెంట్ ప్లేస్‌లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి డి. భారతీ రాగ్యానాయక్(దేవరకొండ)ః అధ్యక్షా, నా నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ ఉపాధి దొరకక పోతే హైదరాబాదుకు వస్తారు. ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. కూలీలకు ఉపాధి కల్పించాలి. తాగు నీరు సమస్య ఉంది. నీరు దొరకడం లేదు. నీటి వసతి కల్పించాలని కోరుతున్నాను. పశువులకు మేత లేదు. ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జి. గడ్డెన్న(ముథోల్)ః మేడమ్, ఇది ఆఖరి రోజు. మీరు నవ్వుతూ నవ్వుతూ సభ నడిపిస్తున్నారు. మీకు మొదట నా అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ రోజు అందరం నవ్వుతూ వెళ్లాలి. మొదట నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ప్రార్థన చేసేదేమిటంటే, బాసరలో ఐ.ఐ.టి గురించి ఆయనకు దేవుడిచ్చిన శక్తి మొత్తం కూడా ఖర్చు చేసి ఐ.ఐ.టి తేవాలని మరీ మరీ మరీ ప్రార్థిస్తున్నాను. అట్లాగే చిన సుద్దవాగు ప్రాజెక్టును త్వరగా నిర్మించాలని ప్రార్థిస్తున్నాను. బిజ్వెల్లి, బాసర, ముథోల్‌లలో వాటర్ సప్లయ్ స్కీములను శాంక్షన్ చేస్తామని జనార్ధన రెడ్డిగారు అన్నారు. నాకు విశ్వాసం ఉంది. వారికి కూడా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రు. 2 కోట్లతో బ్రిడ్జికి ఒక 10 కోట్లో, 20 కోట్లో ఖర్చు చేస్తే, పూర్తవుతుంది. లేకపోతే రు. 2 కోట్లు అవుతుంది. లోకేశ్వర్ మండల్ వరకూ పోతుంది.

(బెల్)

అమ్మా, ఈ లాస్ట్ డేన మీకు కొంత ఓపిక ఉండాలి. అమ్మా మీరు నవ్వుతూ ఉండండి. నవ్వుతూ ఉంటే చాలా సంతోషం. మా పార్టీ తరఫున అందరికీ ఉగాది శుభాకాంక్షలు. తమరికి కూడా శుభాకాంక్షలు. మళ్లీ బడ్జెట్‌ను నడిపించండి మీరు. ఇట్లాగే నవ్వుతూ ఉండాలి. మంత్రి అవుతారో లేదో తెలియదు కానీ మళ్లీ ఇట్లాగే నవ్వుతూ సభ జరపాలి.

మేడమ్ స్పీకర్ః అనుమానం అక్కర లేదు.

శ్రీ జి. గడ్డెన్నః రాష్ట్రంలోకరవు కాలంలో రైతులు అప్పులతో బాధపడుతున్నారు కనుక ముఖ్యమంత్రిగారు అప్పులు మాఫీ చెయ్యకపోయినా, వడ్డీ మాఫీ చేసి, అప్పులకు కిస్తీలు ఇస్తే బాగుంటుంది. వారి వెంట పడకపోతే బాగుంటుంది. కరెంటు వసూళ్ల వల్ల చాలా మంది జైలుకు పోతున్నారు. కరెంటు బాకీలు కూడా ఆపితే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః పది డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన విషయాలు చెబితే ఎట్లా? స్పెషల్ మెన్షన్ ఇది.

శ్రీ జి. గడ్డెన్నః మా ప్రాంతం శ్రీరాంసాగర్ కింద మునిగిపోయిన ప్రాంతం. శ్రీహరి గారు కూడా బాగానే చేస్తున్నారు. మాకు కూడా చనిపోయిన స్కీములను లేపారు. ఇప్పుడు గోదావరిలో నీరు లేక మట్టి తేలింది. నిజామాబాద్, అదిలాబాద్‌లకు కావలసిన నీరు లేదు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఆదేశాలివ్వాలి. గోదావరిలో గోడ కడితే బాగుంటుంది. వినండి.

మేడమ్ స్పీకర్ః బ్రహ్మయ్యగారూ మాట్లాడండి.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట్)ః ఇది సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించినది. కడప జిల్లాలో చిట్వేలు మండలం, తిమ్మయ్యగారిపల్లెలో రగులుతున్న సమస్య మీద ఎన్నో సార్లు చర్చ జరిగింది.. ఆ గ్రామంలో వందలాది కుటుంబాలకు భూమిని పంపిణీ చేస్తామన్నారు. దళితులు....

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి. గడ్డెన్న శ్రీ పి. బ్రహ్మయ్య గారి స్థానానికి వచ్చి, మైక్ అందుకుని మాట్లాడేందుకు ఉపక్రమించారు.)

మేడమ్ స్పీకర్ః నేను ఎలవ్ చెయ్యను. I will not give you mike. గడ్డెన్న గారూ మీ స్థానానికి వెళ్లండి. సీనియర్ సభ్యుడయి ఉండి మీరు ఈ రకంగా చెయ్యడం బాగా లేదు. మీ సీటుకు వెళ్లండి.

( శ్రీ జి. గడ్డెన్న వారి స్థానానికి వెళ్లడం జరిగింది.)

మ.1.50

శ్రీ జి. గడ్డన్నః- మేడమ్. తుమ్మల నాగేశ్వర రావు గారు మాకు చాలా సహాయం చేస్తున్నారు. కానీ ఈ సహాయం సరిపోదు. ఇంకా కొంత ఎక్కువ చేస్తే బాగుంటుంది. డ్రౌట్‌లో భైంసా మునిసిపాలిటిలో నీళ్లు సరిపోవడం లేదు. భైంసాకు నీళ్లు మంజూరు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. 6 మండలాల్లో నీళ్లు లేవు. పశువులకు, చాకలి వారికి, తాగడానికి కూడా మంచినీళ్లు లేవు. చాలా గట్టిగా చేస్తే బాగుంటుంది. హెల్త్ మినిస్టర్ గారిని పి.హెచ్.సి సెంటర్ గురించి అడిగాము. దానిని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకా చాలా ఉన్నాయి. సమయం ఇవ్వడానికి మీరు బాధపడుతున్నారు.

శ్రీ పి. బ్రహ్మయ్య:- ఈ విషయంలో జస్టిస్ పున్నయ్య గారి కమిషన్ వచ్చి ఎంక్వయిరీ చేసి ఎవరైతే బాధతో ఉన్నారో వారికి సహాయం చేయాలని వారు కూడా గవర్నమెంట్‌కి సిఫారసు చేశారు. ప్రతి రోజు కలక్టర్ గారి ఆఫీసు దగ్గర ధర్నా చేసి ఇబ్బంది పడుతున్నారు. వారి విషయంలో ప్రభుత్వం నిజంగా పట్టాలు ఇచ్చిందా, లేదా తెలియజేయాలి. నందలూరు మండలంలో ఉన్న 160 ఎస్.సి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరాను. అది గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. పుట్టస్వామి కమిషన్ వేశారు. ఈ కమిషన్ ఏమైందో తెలియదు. బడుగు వర్గాలకు సంబంధించి ఉంది. దానిని తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్:- అధ్యక్షా, I want to clarify one thing. ఇదే శాసన సభలో ఫిబ్రవరి 20 న కడప జిల్లా తిమ్మయ్యగారిపల్లె దళిత వర్గాలకు భూసమస్య గురించి సుదీర్ఘమైన చర్చ జరిగింది. దానిని అనుసరించి ఫిబ్రవరి 21 వ తేదీన 193.39 ఎకరాలను 125 మంది ఎస్.సి లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. హామీ ఇచ్చిన 24 గంటలలో దానిని అమలు చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**Ms. DELLA GODFRAY**(Nominated Member)**:** Madam Speaker, through you, I would like to draw the attention of the Minister for Minorities Welfare to recommend to constitute a Board for protection of the Christian properties because there are many instances where the Christian properties are being occupied, misused and sold etc. In respect of budgetary allocations, I request the Government to please ensure that the Christians are given equal proportion as per their population. I also request that the budget allocations to be made from the Minorities Finance Corporation be improved.

Further, we have to strongly condemn the aggression and the war, which is taking place on Iraq. Today, being the last session, I pray that peace will be restored and that these two countries which are going through war will declare cease-fire. Today, being the last day of our session, I request you to kindly recommend to the Central Government and the Central Government in turn impress upon the two countries to withdraw from the war. Daily we are watching that so many people are being killed in the war and the little children are put to harm. I strongly request our Government to recommend to the Government of India to ensure that cease-fire is declared and the war must come to an end.

Today, being the last day of the session, we should pray that cease-fire is declared and the peace will be restored. I thank you very much for giving me this opportunity.

## ప్రకటనలు

### 1. 10 వ సమావేశపు గణాంక వివరముల గురించి

**MADAM SPEAKER:** The statistics for the tenth session from 17-02-2003 to 31-03-2003.

| | | |
|---|---|---|
| 1. No. of days for which the Assembly sat | : | 31 |
| 2. No. of hours for which the Assembly worked | : | 222 hours 17 minutes |
| 3. No. of Starred Questions answered orally | : | 244 |
| 4. No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | : | 60 |
| 5. No. of Short Notice Questions answered | : | 57 |
| 6. No. of supplementaries answered | : | 951 |
| 7. No. of Notices under Rule 304 admitted and Statements made | | |

| | | |
|---|---|---|
| by the Ministers | : | 18 |
| 8. No. of answers to Un-starred Questions placed on the Table of the House on 31-03-2003 | : | 9 |
| 9. No. of answers to Starred Questions placed on the Table of the House on 31-03-2003 | : | 244 |
| 10. No. of Speeches made by the Members | : | 210 |
| 11. No. of Statements made by the Ministers | : | 57 |
| 12. No. of Bills introduced | : | 9 |
| 13. No. of Bills passed | : | 14 |
| 14. No. of Short Discussions discussed | : | 3 |
| 15. Statements made by the Ministers to the Calling Attention Notices | : | 6 |
| 16. No. of Reports presented including House Committee | : | 14 |

## 2. 31.3.2003 నాటికి శాసనసభలో పార్టీల సంఖ్యా వివరాల గురించి

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | -- | 179 |
| 2. | Indian National Congress | -- | 91 |
| 3. | Bharatiya Janata Party | -- | 12 |
| 4. | A.I.M.I.M. | -- | 4 |
| 5. | Communist Party of India (Marxists) | -- | 2 |
| 6. | Telangana Rashtra Samithi | -- | 1 |
| 7. | Independents | -- | 5 |
| 8. | Nominated | -- | 1 |
| | T O T A L | | 295 |

**MADAM SPEAKER:** Now, with the consent of the House I adjourn the House sine die.

(Then the House was adjourned sine die at 1.55 p.m.)